శ్రీ

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౨౨ | శ్రీముఖ నామ సంవత్సరము. జ్యేష్ఠాషాఢమాసములు. | సంచిక ౨.



కాకినాడ:

కొత్తపల్లి సూర్యరావుచేఁ బరిషత్కార్యాలయమునఁ
బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-0-0.

విడిసంచిక రు ౦-౮-౦.

1933.

విషయసూచిక.

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౨.	శ్రీముఖనామసంవత్సరము జ్యేష్ఠాషాఢమాసములు	సంచిక ౨.

కవిత్వమునఁ గ్రొత్తపూవ్వులు.

—॥ జనమంచి శేషాద్రిశర్మగారు, కడప. ॥—

ఎవ్వరికీర్తి లోకమున నల్లెడ జ్యోత్స్నవలెన్ మనోజ్ఞమై
నివ్వటిలంగ నీర్ష్యగొని నిందలపాలుగ దానిఁ జేయఁగా
నెవ్విధి నెన్నియత్నము లవెంద అదెట్టు లొనర్పఁబూనినం
గవ్వకుఁ గా కడంగు రసికప్రవరుల్ తమయీ నవ్వఁగన్.

భాషాభిమానులారా! సత్యాన్వేషణతత్పరులారా!

ప్రపంచపరిణామ మతివిచిత్రము. దానిపోకడ లెవ్వారికిఁ దెలియవు. తెలిసినయట్లు కొందఱు నటింతురు గాని కొంతకాలమునకు వారిచిత్తమునకే సిగ్గుదోఁచును. బుద్ధిమంతు లాయభినయమును గాంచి పరిహసింతురు. కాని వారుమాత్రము లోకుల నెల్ల వంచించితిమని తత్కాలజనితప్రమోదమున నించుకసుఖింతురు. కాని యాసుఖము పరిణామమున దుఃఖహేతువు గాక మానదు. పరమేశ్వరుఁ డెల్లరఁ గాంచి యానందించుచుఁ గర్మగతుల నరయుచు సర్వసాక్షియై యుండును.

ప్రపంచపరిణామ మనఁగా మానవుల చిత్తవృత్తుల గతివిశేష మని యీఘట్టమున నర్థము చేసికొనవలయును. మానవచిత్తములు మార్పునొందుటకుఁ గర్మమే కారణము. ప్రపంచమందలివా రెల్లరుఁ గర్మాధీనులు. స్వతంత్రులు

కారు. కాని స్వతంత్రులం బోలి నటింతురు. స్వాతంత్ర్య మన నెట్టిదో వారెఱుంగ రనియే సారము. అల్పప్రయత్నమున మహాకార్యములు ఫలించుట, మహాప్రయత్నమున నత్యల్పకార్యములు ఫలింపకయుండుట యనునవియే కర్మము బలవత్తర మని తేటపఱచెడు. కాని యజ్ఞానము కప్పియుండుటం జేసి సామాన్యు లద్దానిఁ బరికింపరు. ప్రయత్నలోపముననో యితరులమూలముననో ఆకార్యము ఫలింపదయ్యె నని భావింతురు. ఫలించుచోఁ దనశక్త్యతిశయము వనే యని సంభావింతురు. ఈవిషయమున నభిప్రాయభేదములు లేవనియే నావిశ్వాసము. ఈపై సిద్ధాంతమును బ్రకృతవిషయమున సమన్వయింతము.

ఒకొక్క సమయమున మానవులయూహలు దెసల కెగఁబ్రాఁకుచుండును. ఆయూహలు సముచితములా కావా యనుమీమాంస చేయునవకాశమే వారలకు నుండదు. లోకము నుద్ధరింపఁ దమకాయూహలు భగవదనుగ్రహమునఁ గలిగెననియే వారలవిశ్వాస మని మన మూహింపవలయును. ఆకాలము తత్పూర్వపుటాచారములనో ధర్మములనో మఱెద్దానినో నిర్మూలింపఁజేయఁ గడంగె ననుట స్పష్టము. ఒకప్పు డా యూహలు మంచికే కలుగు ననవచ్చును. ఒకప్పుడు చెడుగునకే కలుగు ననవచ్చును. కాని శాస్త్రసమ్మతములై సర్వసమ్మతములై యున్నవా లేవా యని యూహించుకొనుట బుద్ధిమంతుల లక్షణము.

ప్రాచీనుల ప్రతిభావిశేషము సంస్తుత్యము. అద్భుతావహము. తఱచుగా వారెల్లరు భగవదనుగ్రహపాత్రులే యనవలయు. ఏదో యొకమంత్రమూలమున నొక్క భగవద్రూపము నుపాసించి దానినే నమ్మి తదనుగ్రహమున విశేషజ్ఞాన మలవడఁగా విఖ్యాతిఁ గాంచిరి. అందుఁ గొందఱు వాగ్దేవి నుపాసించి యామెస్వరూప మగుభాషను వృద్ధిచేయ బూని యాకార్యమే సకలపురుషార్థస్వరూప మనుకొని యామరణము తత్కార్యమునే యొనరించి యశఃకాయము భూలోకమున నిలిపి పరమపదము నధిగమించిరి. కొందఱు వేఱొకవిధమున నావాగ్దేవి నారాధించి దివంగతులైరి. మొత్తముమీఁదఁ బూర్వులెల్లరు వాగ్దేవత నారాధించి కృతకృత్యు లైనవారే యనవచ్చును.

నిరంకుశముగా నేకార్యము సాగింపఁబూనిన నది ఫలింపదు. ఒక్క పరమేశ్వరుఁడు నిరంకుశాధికారము గలవాఁడై యగును గాని యితరు లట్టిదానిం బూనిన నది యెంతో కాలము నిలువఁజాలదు. కొన్ని నియమములకు లోఁబ

డక తప్పదు. అనియమము లొకప్పుడు కష్టములఁ గల్గించునవి కావచ్చును. ఆకష్టములు పరిణామసుఖావహములే యగును. నియమవిహీనకార్యములు పరిణామదుఃఖజనకములే యగు ననవలయును. తాత్కాలికసుఖ ముత్తమ మని సజ్జను లంగీకరింపరు. దీని కుపమానము సంసారమే కావునఁ బరిణామసుఖావహము లగునియమములే పెద్దలచే నిర్ణయింపఁబడినవి. ఒక్క భాషావిషయము నాలోచింతము.

స్వాభిప్రాయ మితరులకుఁ దెలుపుటకే భాష యేర్పడినది. కొన్నిసంజ్ఞలు కూడ నేర్పడినవి. ఆసంజ్ఞ లించుక మార్పు నొందిన విరుద్ధార్థమును గల్పింపఁజాలు. భాషయు జనరంజనముగా నభిప్రాయము తెలుపునదిగా నుండవలయునే కాని యెట్లో తనభావముల నితరులకుఁ దెలుపునదిగా నుండరాదు. స్త్రీపురుషు లెంద అందున్న నేవగించుకొనక యాలించునట్లు భాష యుండందగు. అట్లుండుటకే నియమము లేర్పఱుపఁబడినవి. వ్యాకరణమే కాక గుణదోషవిచారణము కూడ నందు ముఖ్యము లనఁదగు. చంటిబిడ్డయున్న నెవ్వరికిని విరుద్ధాభిప్రాయము స్ఫురింపదు. స్తన్యమను మాటయు నట్టిదే. అశబ్దమునర్థమునే సూచించు మఱొక్క పదము నుపయోగించిన దంతభంగమునకుఁ గారణం బగు. ఉచితజ్ఞత ప్రధాన మనియే యిటఁ గలసారము. నియమములు దేశాభివృద్ధికి భాషాభివృద్ధికి నడ్డుపడుచున్న వనియు వాని నిర్మూలించినఁగాని మేలు లేదనియుఁ గొంద అందురు. ఆమాటలు పాటింపఁదగినవి కా వనవలయును. నియమబద్ధము కాని దేదియు వృద్ధికి రాదనుట సిద్ధాంతము. కళాశాలలుకూడ నియమములకు లోఁబఱుచునవియే కాని సర్వతోముఖస్వాతంత్ర్యమును బాలుర కిచ్చునవిగ నున్నవియా. అట్లున్న నొక్కఁడుంగూడ విద్యాధికుఁడు కాఁజాలఁడు. ఆనియమబలమే వృద్ధికిం దెచ్చుచున్నయది.

కాళిదాసాదిమహాకవులు కూడ ఛందశ్శాస్త్రమును వ్యాకరణము ననుసరించియే కవిత్వము చెప్పిరి. స్వాభిప్రాయప్రకటనమునకు ఛందశ్శాస్త్ర మడ్డుపడుచున్న దన్న నేమనవలయును. అట్టియూహలు గలవారు వచనమే వ్రాయవచ్చును. ఒక్కొక్క భాషకుఁ గొన్నినియమములు వేఱుగా నుండును. అవియే యాభాషకు వన్నెఁ దెచ్చునవి. సామాన్యనియమము లెల్ల భాషలకు సమములుగా నుండును. ఒక్కవిధము లగునియమములే యన్నిభాషలకు నుండవలయు ననుట పొరపాటు. సంస్కృతభాషయందుఁ గవిత్వము సులభ మనియు నాం

ధ్రమున నయ్యది యతిప్రాసనియమములచేఁ గష్ట మనియుఁ గొందఱభావము. వారు భాషాభివృద్ధికిఁ బాటుపడువారే యనవలయును. కాని ప్రతిష్ఠం గోరి యేవో మార్పులఁ గావింతమని వారూహించి రని మన మెంచవచ్చును. సంస్కృతకవిత్వమున యతిప్రాసనియమము లేదు. తెలుఁగున నదికలదు. దానిం దొలఁగించినచోఁ దక్కిన నియమము లీరెండుభాషలకు సమానము లగునా. వ్యాకరణమే త్రోసివేయవలయును. యతిప్రాసములు వలదనువారు గణనియమమును మాత్ర మేలయంగీకరింతురో తెలియకున్నది. యక్షగానము లున్నవి. వాని నల్లుకొనుచు నందే రసమున్న దని భావించుకొనుచు మహానందమున నోలలాడవచ్చుఁగదా.

ఆంధ్రభాషకు నన్నయభట్టారకుఁడు తిక్కనసోమయాజి శంభుదాసుఁడు లోనగువారు జనకులవంటివా రని ప్రతీతి యెక్కుఁడుకలదు. దాని నాక్షేపించినవారు గాని నన్నయాదులకుఁ గవిత్వము చెప్ప నేర్పు లేదనువారు గాని యీవఱకున్నయట్లు కానరాదు. వారు త్రిమూర్తు లనియు వారికవిత్వమే యితరుల కెల్ల నుదాహరణ మనియుఁ బెద్ద లనుచుందురు. ఒక్క రిద్దఱు తిక్కనయే నన్నయభట్టుకంటె మిన్న యని యెన్నువారుండిరి. కాని నన్నయ్య కేమియుఁ దెలియదనసాహసించువారుకనఁబడకుండిరి. నన్నయ్యభట్టారకునిగతి యే యట్లు కాఁగాఁ దక్కినశ్రీనాథాదులగతి యేమగును? వాగనుశాసనుఁడని కవిబ్రహ్మ యని ప్రబంధపరమేశ్వరుఁడని కవిసార్వభౌముఁ డని బిరుదములం దాల్చి నలువురిలోఁ దలయెత్తుకొని తిరుగుచు నేదో కీర్తిఁగాంచిరి. ఆబిరుదము లిపుడు మెల్లగా వారినుండి వదలింపఁబడుచున్నవి. పాపము! ఇపుడు వారుండిన నెంతబాగుగ నుండును? వారుండిన వీరుండరేమో!

మానవస్వభావము తఱచుగా నీర్ష్యఁ బూనునదియేమో యను సందియ ముదయించెను. వారి నాక్షేపించినఁ గాని గొప్పవిఖ్యాతి రా దని యు దాని యలవా టేమో! ఏదియైననేమి? నన్నయాదులకు మాత్రము చీవాట్లు తప్పినవి కావు. వారి యశఃకాయ మక్షతమని యెల్ల రంగీకరింతురు. కొంతకాలము క్రింద వారాదికవు లన్నకారణమున నీయఁదగిన తాంబూలమున కించుక యాక్షేపము వచ్చియుండెను. ఆతాంబూలచర్చ యింకను గూడ నూఁగులాడుచునేయున్నది. అది యట్లుండఁగా దానిని మించిన దెబ్బ వారికిం దగులు నట్లున్నది.

నన్నయాదులు భాషాద్రోహులు, కవిత్వము చెప్పనర్హులు కారన్నవా రెంతవారో వచింప విరించియేని శక్తుఁడగునా. కాఁడనియే సారము.

ఏమేమిా జగతిం గఠోరములు శైలేంద్రంబు లౌఁగా తదీ
యామేయస్థయభేది యంతకుఁ గఠోరాకారుఁ డౌనేకదా
యామేటిన్ ధృతివాపి చూపులనె యాటాడించువా రెంతవా
రో మిానేక్షణ తానెఱుంగదె తదారూఢ ప్రభావోన్నతుల్.

అన్న రామరాజభూషణుని హృద్యమగు పద్యము స్మృతిగోచర మగుచున్నది. ఇప్పట్టున రామరాజభూషణుని హృద్యమగుపద్య మనుట పొరపాటేమో. ఏమహాత్ముని వాగ్ధోరణి నుదాహరణముగాఁ గైకొని తరువాతిమహాకవులెల్లఁ దమకవిత్వమునకు మెఱుఁగుపెట్టికొనిరో, ఏభాషోద్ధారకుని పాండిత్యము సర్వతోముఖమై యెసంగుచుండెడునో, అట్టిమహాత్ముని నన్నయార్యుని నీసడించుట యెంతసాహసము ! ఎంతదుష్పాండిత్యము !

యతిప్రాసముల వదలిన మేలనువారిభావ మని రెండును గవిత్వధోరణి కడ్డుపడుచుండు ననియే యుండవచ్చును. సంగీతమునకుఁ దాళ మెందులకు ? శ్రుతి యెందులకు? గాలిపాటగాఁ బాడుచుండవచ్చును గదా. తాళశ్రుతు లద్దాని కడ్డుగా నున్న వని యెవ్వరైన వానిని ద్రోసివేయ నూహించినారా? వ్యాకరణము చదువుట కష్టమని దానిం ద్రోసివేయఁ దగునని యొకఁడనును? ఇట్లే యెన్నియో విధులకు స్వస్తిచెప్పిన మేలని తోఁపవచ్చును, అంతమాత్రమున వాని నెల్లఁ దొలఁగింపవలయునా ! గణయతిప్రాసము లుండిననే యది కవిత్వ మనిపించుకొనును. అది మానిన యక్షగాన మనవచ్చును. తెలుఁగు బాస కిదియే మంచిమార్గ మని యెంచి పెద్దలు నిర్ణయించిరి. వాని మాన మేలుకాదు.

వ్యర్థపదము లుండరా దనియు నది కవిత్వమే కా దనియుఁ గొందఱి మతము. ఆపక్షమున వాల్మీకికవిత్వముకూడ నిలువదు. నిరర్థకముగా విశేషించి యట్టిపదములు ప్రయోగింపఁ గవులు సమ్మతింపరు. కొన్నితావుల నట్టివి కూడ నుండవచ్చును. ఈవిషయము నాక్షేపించుట వ్యాసమహర్షిని ‘‘చకారకుక్షిగాఁ’’ డనుట యెట్టిదో యట్టిది. ప్రాయికముగా మాటలాడునపు డెన్నియో వ్యర్థపదములు దొరలుచుండును. ‘‘తు హి చ స్మ హ వై రామ స్తు హి చ స్మ హి జానకీ’’ అని యెవ్వరు కవిత్వము చెప్పరు- నన్నయాదు లట్టివ్యర్థపద

ములఁ బ్రయోగించిన జాడ కానరాదు. సార్థకపదప్రయోగము చేయువా రనియే వారికిఁ బ్రఖ్యాతికలదు.

దళితనవీనకందళకదంబకదంబక కేతకీరజో
మిళిత సుగంధబంధురసమీరణుఁడర్క సఖుఁ డూఁచుచుండఁగా
నులియుచు మొల్లగుత్తు లనునొయ్యల లొప్పఁగ నెక్కియూఁగె ను
ల్లలదళిసీకులంబు మృదులధ్వనిగీతము విస్తరించుచున్.

ఇందు "ఒప్పఁగ" ఏటి కనువా రుందురు కాఁబోలు. దానియందలి యర్థవిశేషము నెఱుంగఁజాల రనియే సమాధానము.

తఱచుగాఁ బ్రాచీనమహాకవు లర్థమును జక్కగాఁ బోషించి రనియే యంద ఱంగీకరింతురు. అట్టిమహాకవులఁ దూలనాడుట మంచిదిగా దని మనమెల్ల వారిని బ్రార్థింపవలయును. కవిత్వ మిష్టము లేకున్నఁ జక్కనివచనగ్రంథముల వ్రాయవచ్చును. కాని మహాత్ముల దూఱుట పాడిగాదు. భావకవిత్వ మని క్రొత్తపే రేదో పెట్టఁ దలఁచిరి గాని యది వారికే వెగటుగఁదోఁచిన దన వచ్చును. భావవిహీనకవిత్వము గూడ నుండునా? అపూర్వవిఖ్యాతిం గాంచ నెంచి ప్రాచీనమతములఁ బాడుచేయఁబూనక యవ్వానిని శిథిలములుం గాక యుండఁ గాపాడఁ బ్రయత్నింతు రేని వారిపరిశ్రమము మాబోంట్లకు మార్గదర్శకమై శిరోధార్యమగును. నాలుగు ప్రక్కలనుండి పాషాణప్రయోగములఁ జేసి యాంధ్రభాషాయోషామణిని జంపఁ బ్రయత్నింపరా దని వారిని బ్రార్థింపవలయును. ఇప్పటివారియాశయ మప్పనికిఁ గాకున్నను దుద కది యక్కార్యమునకే చాలియుండును. అట్టికార్యమునకుఁ బూనక యింక నెన్నియో భంగులఁ బూర్వమార్గముల వృద్ధిచేయఁ బూనుఁడని వారిని నిరంతరము ప్రార్థించుచుండవలయును. వారును శ్రీపరమేశ్వరానుగ్రహపాత్రులు కాన నట్టికార్యములనుండి విరమించి ప్రాచీనపథముల నెన్నియో భంగుల వృద్ధిచేయఁ బూనుదు రని యాశించుచున్నాఁడను. ఈనావాంఛితము ఫలించుఁగాక.

తెలుఁగుబాస.

— బులుసు వెంకటరమణయ్యగారు, రామతీర్థము —

కం. జిలిబిలిపలుకులఁ బలు ముద్దులు గులికెడి తెలుఁగుబానతో సరి యగునే!
తెలిసియుఁ దెలియక పీనుల, నలయించెడి విత్తిమొత్తియరమరబానల్.

ఏదేని దేశముయొక్క యభివృద్ధికిఁ గాని గౌరవమునకుఁ గాని విషయాంతరములకంటె భాషాభివృద్ధియే ముఖ్యసాధన మని చెప్పుట నిర్వివాదాంశము. కావునఁ బ్రస్తుతకాలమున నాంధ్రదేశాభివృద్ధికిని, ఆంధ్రజాతీయతను వ్యక్తిత్వమును, బ్రత్యేకతను నెలకొల్పుటకు సహస్రముఖములఁ బనిచేయుచున్న మన యాంధ్రసోదరులుకూడ భాషాభివృద్ధికిఁ దోడుపడుట ముఖ్యకర్తవ్యము- కావున నే నిపుడు "తెలుఁగుబానం" గూర్చి యించుక ముచ్చటించుట యప్రస్తుతము కాఁజాలదు. తెలుఁగుబాస పుట్టినదాది నేఁటివఱకును దానింగూర్చిన ముచ్చటింపులు జరుగుచునేయున్నవి. ఆంధ్రభాషాభివృద్ధికరము లగుప్రోత్సాహములును జరుగుచునేయున్నవి. కానఁ జర్వితచర్వణముగ నే నావిషయమునుగూర్చియే ముచ్చటించుట యనవసరము కావచ్చును. కాని నాయీముచ్చటింపు వెనుకటివిద్వన్మహాజనులయుపన్యాసములకు దార్ఢ్యాపాదక మైనఁ గాఁగల దని తలంచుటయు నాతప్పు కాఁజాలదు.

పాశ్చాత్యవాఙ్మయవ్యామోహమున మునిఁగియున్న యాంధ్రసోదరుల కర్ణములయందు "దేశభాషోద్ధరణమునకై కంకణముకట్టుఁడు దేశాభిమానమును జూపుటకిదియే తరుణము" అనుసీకీతి శంఖధ్వానములు ప్రతిధ్వనించి కార్యరూపమునఁ బరిణమించుట కవకాశము లేకపోయినది. తెలుఁగుబాసయొక్క వైలక్షణ్యము, భాషాంతరములకంటె నందుఁగల మాధుర్యము, నొకకొంత ముచ్చటించినఁ గొంతవఱకేని యుపయోగము కలుగకపోదనునమ్మక మొకటి నాయీవ్యాసరచనమున ముఖ్యకారణ మగుచున్నది. దేశాభిమానపుసంగతి యటుంచినను, భాషయందలి యుత్కృష్టత యైనను దనపుత్రునకుఁ దనయెడగౌరవము కలుగునట్లొనరించుటలోఁ గారణ మగుటలో సందేహము లేదుకదా!

ఆంధ్రి ప్రాకృతభాషావిశేష మనియు, సంస్కృతప్రాకృతములు దీనికి మూలము లనియుఁ బ్రాచీనులసిద్ధాంతము. సంస్కృతము ఇండో-యూరపియన్ లేక జర్మానిక్ భాషాకుటుంబమునకుఁ జెందిన యార్యన్ శాఖలోని దనియు, మన తెలుఁగు ద్రావిడభాషాకుటుంబమునకుఁ జెందిన నవీనభాష యనియుఁ,

దమిళకర్ణాటభాషలు దీనికి మూలములనియును నవీనవిమర్శకులసిద్ధాంతము. ఏది యెట్లున్నను మన తెలుఁగొక ప్రత్యేకభాషయై "దేశభాషలందుఁ దెలుఁగు లెస్స" యనుమేటికీర్తి గడించినదనియు, గణింపనర్హమైన దనియుఁ జెప్పవలసియున్నది.

పాశ్చాత్యభాషలలో నాంగ్లభాష చాల నవీనమైన దైనను సర్వదేశములందును దానే మిన్నయై యందఱికిని ప్రధానభాషగా మాఱిపోయినట్లే ద్రావిడభాషలలో నవీన మని చెప్పఁబడు మన తెలుఁగు తక్కినద్రావిడభాషలకంటె మిన్నయై, ద్రావిడభాషలలోఁ బ్రధానమై రమారమి రెండుకోట్లనాల్గులక్షల ప్రజల జిహ్వాగ్రములఁ దాండవమాడుచుండి భారతదేశమందలి భాషలలోఁ ద్వితీయస్థానము నలంకరించుచున్న దనుట కాంధ్రులు గర్వింపవలసియున్నది.

కాని యాంధ్రదేశవిస్తీర్ణతను బట్టి చూచినను మనయాంధ్రులసంఖ్యను బట్టి చూచినను మనవారు భాషకుఁ దగినగౌరవము నిచ్చుచున్నట్లు కనఁబడకున్నది. తెలుఁగుతల్లి యిందఱిపోషణమున నున్నందులకు వాసియు వన్నెయుఁ గల్గి యితోఽధికముగ మేటికీర్తిని గడించి యుత్తరదేశీయులచేఁ గూడ గౌరవము నందవలసియున్నది.

ఆంధ్రభాష యొకమాదిరిగ మంచిప్రచారమున నున్నను వాఙ్మయమునకు మాత్రము తగినయభివృద్ధి కలుగుచుండుటలేదు. అందులకుఁ గలకారణములు పాశ్చాత్యవ్యామోహము, నంతఃకలహములు నని యనవచ్చును. పాశ్చాత్యభాషాభిజ్ఞులగు మనవారు కొందఱు గృహమునందలి వ్యవహారముల కొఱకే యాంధ్రమును వినియోగించి తక్కినవిషయము లన్నియు నాంగ్లముననే పరిష్కరింతురు. చదువుకొనువార్తాపత్త్రిక యేహిందూపత్త్రికయో యేస్వరాజ్యమో, లిబర్టీయో! మాసపత్త్రిక, యేమాడరన్ రివ్యూయో యైయుండును. ఆంధ్రపత్త్రికను జదువుట యగౌరవము. పరిషత్పత్త్రిక ముట్టినచోఁ బరువు పోవును. భారతిని గొందఱు తెప్పించుచున్నను, నది యాఁడువారిప్రార్థనల పైనే. పుటలఁ దిరుగవైచినను బొమ్మలకొఱకే వాఙ్మయము నెడఁ గలయిట్టి యభిమానము తదభివృద్ధి కెట్లుకారణము కాఁగలదో సహృదయైక వేద్యము.

ఏవాఙ్మయమునను లేని వ్యావహారికగ్రాంథికవిభేదము లాంధ్రముననే యుద్భవించినవి. వీరిని వారు, వారిని వీరు విమర్శించుకొనుటకే సమయము చాలకున్నపుడు వాఙ్మయము నభివృద్ధిపఱుచుటలో నాలోచించుటకుఁ గూడ సమయము చిక్కుటెట్లు?

వాఙ్మయాభివృద్ధిభంజకము లగు కారణాంతరములు కొన్ని లేకపోలేదు, కాని, యవి సర్వభాషాసామాన్యము లగుట వానిని వివరింపనక్కఱలేదు. తక్కిన భారతీయు లన్ననో తమభాషావాఙ్మయముల యభివృద్ధిం గూర్చి యేమఱి యుండరు. అవకాశము చిక్కినపుడెల్ల వారు దేశభాషలందుఁ బాండిత్యము సంపాదింప విశేషపరిశ్రమ లొనర్చుచుందురు.

మనవారు తల్లిబాసను దగినంతరీతిని గౌరవింప కుండుటలో నింకొక ముఖ్యకారణము భాషాప్రాశస్త్యము నెఱుఁగకపోవుటయే యని చెప్పవలెను. ఎఱిఁగియే యున్నచో మనమధురభాష మాఱుటతల్లియై పోయి మాఱుటతల్లి యైన యాంగ్లము మాతృసమానయై యుండఁజాలదు.

ఆంధ్రమునకుఁ గలదేశభాషాంతరవైలక్షణ్య మేమో కొంచెము విచారింతము. సంస్కృతమునందు వలెనే యిందును వర్ణము లన్నియుఁ బలుకుబడిలోఁ గలవు. హిందీ, బెంగాలీ, ఒరియా మొదలగుభాషలు సంస్కృతముతోడి దగ్గఱిసంబంధము కల్గి యార్యన్‌శాఖకే చెంది యున్నను, బలుకుబడిలోమాత్రము సంస్కృతముకంటెఁ జాల విలక్షణములై యున్నవి.

హిందీభాష మాటలాడువారు సంస్కృతోచ్చారణమునఁగూడ షకారమునకు బదులు ఖకారమును, యకారమునకు బదులు జకారమును, వకారస్థానమున బకారమును నుచ్చరింతురు. ఉదా- సహస్రశీర్షాపురుషః. జమునా, బిశ్వనాథ్. మొ॥ ఇందుఁ దుదియుదాహరణమున థయనుటకు మాఱుగ నచ్చును విడిచి హల్లును మాత్రమే గ్రహించు టలవాటైపోయినది. పదము తుద ద్విత్వవర్ణముగాని సంయుక్తవర్ణముగాని యున్నను, నది హ్రస్వాంతమైనచోఁ బొల్లుగనే యుచ్చరింతురు. వారు సంస్కృతము నుచ్చరించునపు డీవిషయములఁ గనిపెట్టవచ్చును. ఉదా-అతఏవ=అతఏవ్. (౨) సర్వత్ర=సర్వత్ర్. మొ॥ ఇయ్యది హిందీసాంప్రదాయమై యుండనోపును. పదంబు తుదిస్వరము (హ్రస్వమైనచో) విడుచుట నియతమగుటచేతనే గాఁబోలు వారు పదాంతముల యక్షరములందుఁ బొల్లుల చిహ్నముల నుపయోగింప నవసరము లేకున్నది. ఉదా- గడ్‌బడ్ అనుటకు బదులు గడబడ యనియు, నరమ్ అనుటకు నరమ అనియు నీరీతులనే లిఖింతురు. వారు వర్ణముల నన్నింటిని నుచ్చరింపఁ దలంచినఁ గొంతప్రయత్నము మాత్ర మవసర మగుచున్నది.

వంగీయులు వకారమునకు బకారమును, క్షకారమునకు ఖకారమును, యకారమునకు జకారమును నుచ్చరింతురు. ఉదా- వెంకటేశ్ =బెంకటేశ్. సాక్షిగోపాల్ =సాఖిగోపాల్. సరయూ=సరజూ. మొ॥

హిందీమాటలాడువారు ప్రయత్నపూర్వకముగ నైనను వర్ణములనన్నింటి నుచ్చరింపఁ గలుగుదురు. కాని వంగీయులు మూఁడువంతుల మువ్పాతిక పాళ్లు ప్రయత్నపూర్వకముగ నైన నన్నివర్ణముల నుచ్చరింపఁజాల రని తోఁచుచున్నది. ఒరియావారు సర్వవిధముల వంగదేశీయులకు సోదరులే. భాషా విషయమున వీరి కామాత్రపు టుచ్చారణమును లే దనవచ్చును. సామాన్యముగ నోత్వము సర్వవర్ణసాధారణము తక్కినయుచ్చారణము, వంగదేశీయులనే యనుసరించును. ఉదా-బోధ=బోధో. శాసన=శాసానో. మొదలగునవి.

పై విషయములఁబట్టి పై వారు వర్ణముల నన్నింటి నుచ్చరింపఁజాల రని చెప్పినట్లు తోఁచవచ్చును. కాని సర్వసామాన్య మగునాంగ్లభాష నుచ్చరించుటలో భేద మంతగా బోధపడదు. ఆంగ్లమున 'వెరీ' అనుటకుఁ బైవారిలో నెవ్వరును 'బెరీ' అనియనఁజాలరు. కావునఁ బై భాష లన్నియు సామాన్యముగఁ బ్రాకృతభాషాసంబద్ధము లగుటచేఁ దత్సాంప్రదాయములే వీనియందు సంక్రమించిన వనియు, నందుచే భాషలోనే సర్వవర్ణముల నుచ్చరింప నవకాశము నవసరము లేకపోయిన దనియును మనము చెప్పవలసియున్నది.

ప్రాకృతములో యకారము జకారముగను, వకారము బకారముగను, క్షకారము ఖకారముగను నీరీతిగ మాఱుట మన మెఱుంగుదుముకదా!

ఇఁక దక్షిణభారతభాషలలో ముఖ్య మగు తమిళమును గనుఁగొందము. అందచ్చులం దనుస్వారము, విసర్గము, ఋ, ౠ, ఌ, ౡ లును లేవు. హల్లులలో వర్గద్వితీయతృతీయచతుర్థాక్షరములు లేవు. శ ష స హ లు లేవు. కాని కొన్నిరింతయక్షరములు కలవు. ఇక్కాలమున సంస్కృతశబ్దములు వచ్చుచోట జ-శ-ష-స-హ-క్ష అనువర్ణములకు మాత్రము క్రొత్తలిపులను గల్పించుకొనవలసివచ్చినది. ఋకారమును రి గానే తమిళు లుచ్చరింతురు. అట్టిభాషలో వర్ణముల సంపూర్ణోచ్చారణమున కవకాశము కలుగదుకదా!

ఆంధ్రభాషయందుఁ దత్సమపదము లెక్కువగ నుండుటచేతను, దదుచ్చారణము ననుసరించి యాంధ్రమున నన్నివర్ణముల నుచ్చరింప నవకాశ ముండుటచేతను, నట్లాంధ్రు లుచ్చరించుచుండుటచేతను, దక్షిణభాషలకంటె

నాంధ్రియే స్పష్టోచ్చారణము కల దనుట నిర్వివాదము. తక్కిన భాషలలో లేని దంత్యతాలవ్యభేదమును స్వల్పభాషలలోఁ గల శకటరేఫళకారభేదము నాంధ్రమున నుండుటయు నేతద్భాషయందుఁ గల యుచ్చారణస్పష్టతను విశదము చేయఁజాలి యున్నవి. శ, స కారములభేదము, ఢ, ధ కారములభేదము నాంధ్రోచ్చారణమునఁ దెలిసికొనుట కష్టమని కొందఱాక్షేపింపవచ్చును. ఎట్టిచోట సకార ముచ్చరింపవలెనో, యెట్టిచోట శవర్ణము నుచ్చరింపవలెనో, యెచ్చట ఢకార ముచ్చరింపవలెనో, యేకడ ధకారము నుచ్చరింపవలెనో తెలిసికొనుట దుర్ఘటము. అయ్యది సంస్కృతవ్యాకరణసాధ్యము. పండితులకుఁ గూడనిట్టిచోట్ల భ్రాంతి కల్గుట కలదు. కాన జనసామాన్య మాభేదమును బాటింప దనుటలో వింత లేదు. ఈవిషయము సంస్కృతసంబద్ధ మగుటచే భారతీయభాష లన్నింటివిషయమున నీయాపత్తి యుండనే యున్నది. కావున మన వారాయావర్ణముల నుచ్చరింపలేక యాభేదములను బాటింప మాని రనుట మాత్ర మనుచితము.

బాసతెనుఁగునఁ గలమార్దవ మనన్యము. కఠినాక్షరములు లేక స్పష్టోచ్చారణము కలిగియుండుట నది ముద్దులుగులుకుచుండును. జిలిబిలిపలుకు లాంధ్రమునకే చెందినవి. కావుననే కర్ణాటభాగమునే చాలవఱకును బరిపాలించిన కృష్ణరాయఁడు "దేశభాషలందుఁ దెలుఁగు లెస్స" యని పల్కి దానినే యాదరించి కర్ణాటిం గొంతవఱ కుపేక్షించెను. తంజాపురపరిపాలకు లగునాంధ్రులు, మహారాష్ట్రులు కూడ దేశభాషయగు నఱవము నుపేక్షించి యాంధ్రినే యాదరించి ముద్దుగొల్పు నాంధ్రప్రబంధములను లెక్కలేనివానాంధ్రప్రబంధములను స్త్రీలచేతం గూడ రచియింపఁజేసి తెలుఁగుతల్లికి విలువలేని యలంకారములఁ గానుక లొసంగిరి. తెలుఁగు మధురభాష గావుననే మాధుర్యమున వన్నెకెక్కిన యిటలీభాషతో సామ్యముంది పాశ్చాత్యులచే నిండియన్ ఇటాలి యను మేటిబిరుదు గడియించెను. అట్టి మనమధురభాషను బాశ్చాత్యవాఙ్మయవ్యామోహమునఁ బడి మనమే యుపేక్షించుట తప్పుపని. కావున సహృదయు లగు నాంధ్రపుత్రు లెల్లరును వాఙ్మయాంతరములం దాసక్తియున్నను స్వభాషయందుఁ గొంచె మెక్కువగ నాదరము చూపి వాఙ్మయాభివృద్ధి కను వగురీతిని భాషాపోషణకై కడంగుదురుగాక!

గీ. తెలుఁగువారమంచుఁ దెలుఁగు మాది యటంచుఁ
దెలుఁగు పలుకు తేనె లొలుకునంచుఁ
బలుకుమనము తెలుఁగు కలికిఁ బోనాడినఁ
దెలుఁగువంత లెల్లఁ దొలఁగఁగలవు ?

గీ. కోరఁగా లేదు గొంతెమకోరికలను
మధురభావమై పరఁగెడి మన తెలుంగు
హిందికున్న ప్రచారము నొందెనేని
చాలు; మనకింక సంతియ చాలుఁజాలు.

అహింసా.

కీ. శే. శ్రీమన్మహోపాధ్యాయ కల్లూరి వేంకటరామశాస్త్రిగారు.

శ్లో. ఇచ్ఛామాత్రవశా చ్చరాచరమయం దేవేన సృష్టం జగ
ద్యుక్తాయుక్తవిచారణా భగవతా దత్తానరాణాంపునః ।
ఆత్మానందనిదానధర్మసరణౌ సంస్థాప్యవృత్తింధియః
కారుణ్యం కరణీయముత్తమజనై స్సర్వేషు జంతుష్వపి॥

శ్లో. అహింసైవద్వారం సుకృతభవనంప్రాప్తుమనసాం
మహర్షీణాం వాచామపిసమరసో భూతకరుణా ।
గరిష్ఠోఽంతస్సార స్సకలతపసాం ప్రాణిషుకృపా
తతోఽయంధర్మాణాంధురి పరమధర్మోవిజయతే॥

శ్లో. బహుబ్రహ్మాండాధప్రబలభరగోణీప్రణమితాన్
యుగవ్యామర్దే నప్రకటితశిరోధిస్థ పిశితాన్ ।
శిలాతుల్యస్వాంతైః కఠినకశయాచూర్ణితతనూన్
పశూన్ దీనాన్ సంతస్సమవత, న తేషాంహిశరణమ్॥

ఆర్తరక్షామణి.

— వడ్డాది సుబ్బారాయఁడుగారు, రాజమహేంద్రవరము —

---

*మ. అరి శేషం బగునం ద్రపాయకర; మస్త్రాతాటకాపుత్త్రు లి
ద్వరలోఁ జంపి సుబాహువున్; మిగిలెచో క్రూరాత్ము మారీచు నీ
మరుదస్త్రుం; బెకఁబాటు చానికతనం బాటిల్లె నీ కింతికిన్;
హరిణంబై కనుఁబ్రామె వాఁడె గద; రామా! యార్తరక్షామణీ. ౪౭

శా. కాకం బక్షిని బోలె నీ దిలుకునం గాంతార వాసంబునం,
బైకం బెల్గుచు బాసి నీవలుకున్ భార్యావియోగంబునన్;
గాఁకం దూలిచి లోకులన్ మనుచు తొల్లార్తుల్, లట్టిద్ది, నీ,
కా కాలంబున దుస్సహంబగుట; రామా! యార్తరక్షామణీ. ౫౪

శా. కాకిం గోకిల మించు మించుగ నొకాకారంబునం దోఁచుఁ; గా
నీ, కంఠస్వర ముప్పుఁ గబ్బురము, వర్ణింపంగ నవ్వాని; కిం
తే కాకాసురుడి గర్భశత్రు; లోకఁ దాఁటెం గేక కుంకంగ, నీ
వా కన్నల్గులు రెంటి కూర్చితివి; రామా! యార్తరక్షామణీ. ౫౫

మ. కడగండ్లం దొలఁగింపు మం, చెపుడు నీకాంతార వాసంబునం,
బడుచుం దైన్యము, వేల్పు నేని నయినం బ్రార్థించుటల్ గాన రా;
వుడుకం గోడులు నీకు; నీవయి నొకం డున్నం గదా వేఁడుకో;
లడ లన్నట్టిది నీకు వేడబడు; రామా! యార్తరక్షామణీ. ౫౬

శా. వాలిన్ వృక్షము మాటునన్ నిలిచి చాపం గొట్టుటం దక్క, యే
మాలిన్యం బరి యేని వ్రేల్మడఁచి యుష్మచ్చర్యలం జూపఁ గాఁ
జాలం; డందుల ధర్మసూక్ష్మత గనన్ శక్తుండు వాల్మీకి యే;
యాలిం దమ్ముని దాని వాఁడు గొనె రామా! యార్తరక్షామణీ. ౫౭

మ. తొలుతన్ నీ నుపరాక్రమం బరసి, నీతో సల్పు సఖ్యంబు చే
నలుతుం బాసి, స్వభార్యతోఁ బకసి రాజ్యం బన్న దారన్, బయిన్
జెలిమిన్ నిన్ దలపెట్ట కర్గ జాఁ డతిస్త్రీలోలుఁడై యుండ నీ
యలుఁగుం దెల్పి తొలంచి తత్తగులు; రామా! యార్తరక్షామణీ. ౫౮

మ. సరసీజాంతరకర్ణికాకృతిని హస్తంబందు నీముద్దుటుం
గరమొప్పన్, హనుమానుఁ డర్ణవముఁ జుల్కం దాఁటి, గాలించి మా

ఈ *౪౭ పద్యమును ౪౬ పద్యముకడఁ జదువుకొనవలయును.

పు రహస్యంబుగ లంక, సీతఁ గని, త్వన్ముద్రఁ సమర్పించి, క్ర
మ్మఱి తచ్ఛిరోమణిఁ దెచ్చి నీ కందఱిసె; రామా! యార్తరక్షామణీ! ౫౯

మ ధరియించెన్ దనహస్తమందు నిజచిత్తంబందు నీముద్ర; య
బ్బురమా మారుతి యొక్కగంతున మహాంభోరాశి లంఘించు? టా
హారి సీతం గనుమాత్రతో మరలెనే? యాలంక నీలెంకలా
వరయం జల్పెను భస్త్రసాత్కృతము; రామా! యార్తరక్షామణీ. ౬౦

మ. పరదారాపహృతిం బ్రతిష్ఠ చెడు; సంప్రాప్తించు నాపత్పరం
పర; సీతన్ విడు మన్న, నన్న, సభఁ గోపంబెత్తి తన్ దన్న నీ
దరిఁ జేర్కొన్న విభీషణుం దనుజు, నీతన్నుం బలెం గన్నపు
ణ్యరఘూత్తంస! దయాపయోనిధివి; రామా! యార్తరక్షామణీ. ౬౧

మ. ఎడఁబాటుందనకీలి, క్రోధశిఖయున్, హృద్వీథి మండించు నిన్
జడిపింపంగ మహాజి నింద్రజి మహీంజన్ నిల్పి, ఖండింపఁగన్
మెఱ, నబ్బంగరు లేడివంటి దశదానిం దల్పలేకొందు నీ
యనలుం దెల్పి, విభీషణుం డుడిపె; రామా! యార్తరక్షామణీ. ౬౨

మ. కఱకుంగొడ్డట నెన్ని, యెన్నితడవల్ ఖండించె మన్నీల వౌ
పుఱియల్ ముందటిరాముఁ; డన్నితల లీవున్ రావణబ్రహ్మ వే
తలుగంగాంచితి, హృత్సుధాకలశవృత్తాంతం బెఱింగింప కే
మఱెఁ గానన్ దొలుతన్ విభీషణుఁడు; రామా! యార్తరక్షామణీ. ౬౩

మ. వనవహ్నిప్రతిమానశోకదహన జ్వాలావలీఢంబునం
దనపాయస్థితిఁ దావకీనహృదయంబు దొవ్వనై దేహి, లం
కను దానోర్కముహూర్త మగ్నినిలువంగాఁ జాలుటబ్రంబె? య
య్యనలుంచున్ పతినంట లేఁడు సుమి; రామా! యార్తరక్షామణీ. ౬౪

మ. అరియాకుల్ బలెనెంతవారలకునే నాపత్తులున్ సంపదల్,
దిరుగంగాలము, వచ్చువంతుమెయి; నేదింగాదయా రెండిటం
దిర; మిక్కట్టలఁ గాచు ధైర్యము యనన్ దృష్టాంతమాదీవ; శ్రీ
హారికిన్ సీకెనుటిల్లెఁ గష్టములు; రామా! యార్తరక్షామణీ. ౬౫

మ. భవదంఘ్ర్యభ్యటనంబు గౌతమికి సంపాదించె భాగీరథీ
ప్రవరత్వంబు, బదర్యరణ్యముఖతీర్థశ్రేష్ఠతన్ దండకా
టవికిన్, హైమనగాదు లొందిన ప్రతిష్ఠన్ రామనామాద్రికిన్,
భవనాశంబు భవత్పదాంకనము; రామా! యార్తరక్షామణీ. ౬౬

మ. తనకున్ విశ్రవసుండు దండ్రి, పులస్త్యబ్రహ్మతాతైన, దు
ష్టనిశాటుండయి రావణుం డఖిలవిశ్వక్షోభము న్జేయుచుం
టను, వానిం దునుమాడి, బ్రహ్మవధ గానన్, రామలింగేశ్వరుం
డన సేతుస్థలి నిల్పి తీశ్వరుని; రామా! యార్తరక్షామణీ. ౧౭

మ. శివలింగంబుఁ బ్రతిష్ఠ సల్పితివి తత్సేతుస్థలిన్ భక్తి, వి
ష్ణ్వవతారప్రథితుండ; వీశ్వరుఁడు నిన్నాయాంజనేయాకృతిం
బవలున్ రేయి భజించు భక్తుఁ డగుచున్; భావింపఁ దత్త్వంబునం
దపభేదం బగు మీకు నిర్వురకు; రామా! యార్తరక్షామణీ. ౧౮

శా. వేదోద్ధారక! మంథభూధరధరా! పృథ్వీసముద్ధర్త! ప్ర
హ్లాదోపాసిత! యాచనాపహృతబల్యైశ్వర్య! దుష్టేడ్వన
చ్ఛేదీ! శైవధనుర్విభంగచణ! దుశ్చేష్టత్రిశీర్షాదిమ
ర్త్యాదప్రాణమరుత్ఫణిప్రదర! రామా! యార్తరక్షామణీ. ౧౯

శా. భల్లూకంబులచేత వానరులచే వారాశిఁ గట్టింపఁగాఁ
జెల్లున్ వారధి యేనరాధిపతికిన్? సీతాపహారిం బరన్
ముల్లోకంబులు గెల్చి విక్రమదనుజున్ బోకార్చి రాఁ గంటి సం
భల్లీలం బురి; కంబుజాక్షుఁడవు; రామా! యార్తరక్షామణీ. ౨౦

మ. సరిచూడం బాగ శేఖపైఁ దనరు భాస్వజ్జ్వాలతో, నల్గు ని
ల్పిరో నాఁ, జిచ్చున నేక వేణి యగుచున్ వెల్గొంద, సౌశీల్యమె
ల్లరకుం దెల్పినసీతఁ గూడి విజయోల్లాసంబునన్ వచ్చి తం
బరయానంబున నీ వయోధ్యకును; రామా! యార్తరక్షామణీ. ౨౧

శా. శ్యామంబై నవనీరదంబు నయనాహ్లాదంబు గావించు న
ట్లామోదంబు ఘటించు నుల్లమునకున్ ధ్యానింప నీమూర్తి; నీ
నామం, బాకృతిఁ గాంచి నీకుఁ బిత యన్వర్థంబుగాఁ బెట్టెనా
హా! మోహించిరి నిన్ మహామునులె; రామా! యార్తరక్షామణీ. ౨౨

మ. వనభూమిన్ సరిగాఁ జతుర్దశసమల్ వర్తించి, వైదేహితో
ననుఁగుందమ్మునితో నయోధ్యకు మహాహ్లాదంబునన్ వచ్చి, నిన్
హనుమన్ముఖ్యవిభీషణప్రముఖులున్, నైకప్రభుల్ చుట్టి, జే
యనఁ బట్టంబును గట్టుకొంటిగద; రామా! యార్తరక్షామణీ. ౨౩

మ. భరతుం జేర్కొని పేరుకోనొరుని పావత్మానుజుం గాంతుమే?
ధరణీరాజ్యము తల్లి చేత నిడ, నాతం డద్ది గైకోక, తన్

ద్వరపాదద్వయసేవఁ జేసి, తుదకుం బద్మాలుగేంద్రైన, సం
బరమార్గ ద్విదధీనముం జలిపె; రామా! యార్తరక్షామణీ. ౭౪

మ. హనుమన్ బోలెడు భక్తుఁ డెవ్వఁడు? మణీహారంబుఁ, బట్టాభిషే
కనిమిత్తోత్సవ వేళ, సీతవయివం గంఠంబునన్ బ్రీతిమైఁ,
దన కిం పైనవి రామవర్ణములు తద్రత్నంబులం గాన రా
వని, యాభూషను గాసిచేసె నఁట; రామా! యార్తరక్షామణీ. ౭౫

మ. ప్రమదోత్కర్షమునం బ్రజల్ బ్రదుకి, ధర్మంబుల్ నడన్ నాల్గు పా
దములన్, వ్యాధులు క్షామడామరము లుత్పాతంబు లేగోడు లే
క మనన్ లోకులు నూఱు హాయనములున్, త్వన్నేలవే రామరా
జ్యమనంగాఁ బదొకండు వేల్ సమలు; రామా! యార్తరక్షామణీ. ౭౬

మ. అవనీశుండు ప్రజాతతిం బలెనె వర్ణాచారధర్మంబులుం
దవుఁ బాలింపను; విద్వరంబు లోదవుం దద్రీతిఁగాకున్న; శై
శవసంప్రాప్తను విప్రపుత్రకుమృతిన్, శంబూకునిం బొందఁ జే
యవె, నీ వారసి దండకాటవిని? రామా! యార్తరక్షామణీ. ౭౭

మ. మనుజాధీశులు లోకరంజనము సామాన్యంబుగాఁ జూడ కి
చ్ఛను వర్తింత్రు; ప్రజానుకూలతయె యుష్మన్ముఖ్యకృత్యంబు, వ
త్తనముం దైవజనప్రవాద మునునన్, దద్బాధయఁ జాలాలి న
త్యనఘం జానకిఁ గాన కంపితివి; రామా! యార్తరక్షామణీ. ౭౮

మ. పలు పూఁబోండ్లను బెండ్లియాడు టవనీపాలస్వభావంబు; నీ
వలె ముల్లోకములన్ వినంబడెడు నెవ్వం డేకపత్నీవ్రతుం?
డిలు వెల్వించుట సీతఁ, దత్ప్రతిమతో నీ వశ్వమేధంబు ని
ర్మలతం జేసితి వార్యసమ్మతిని; రామా! యార్తరక్షామణీ. ౭౯

మ. బ్రతు కంతఃపురమధ్యమందు, నిజకార్యస్థానముం, దేశ్యా యా
పిలముం జేసెడుజేని కెట్లగుఁ బ్రజాపీడల్ గ్రహింపన్ సమ
ర్థత? సౌఖ్యానకు సామెతయ్యెఁగద త్వద్రాజ్యంబు; వేయేల? నీ
యతికష్టంబున కద్దియే ఫలము; రామా! యార్తరక్షామణీ. ౮౦

మ. అభియాత్యాశరభీతిఁ గాంచ వెపుడావంతైన; లోకాపవా
దభయం బెక్కుడు దోఁచు నీకడ; నయోధ్యం దత్ప్రజాసన్నిధిన్
శుభచారిత్రను సీతఁ గోరితి పునశ్శుద్ధిప్రమాణంబు; రా
మ భుపిం జొచ్చెఁ దుదిం దదర్థమయి; రామా! యార్తరక్షామణీ. ౮౧

(గతసంచిక శేషము.)

నాయ హంతేః పాఠార్థే వర్తమాన స్యానేకార్థత్వా ద్ధాతూనాం వర్ణవ్యాపత్త్యా ఆఘుశబ్దవత్ హాకారస్థానే ఘుకారః. అథ కోఽర్థ ఏతస్మిన్ పంచాధ్యాయీ సంగ్రహే మర్యాదయా పఠితా హ్యేతే భవంతి తస్మా త్సమాహతా స్సమాహ్నాన ఏతే సంత ఉపసర్గవ్యత్యయాదుపసర్గాధ్యాహారవర్ణ వ్యాపత్తిభిర్నిఘంటవ ఇత్యుచ్యంతే. ప్రసిద్ధస్య పాఠార్థే హంతేః ప్రయోగః। ఏవం హి వక్తారో భవంతి బ్రాహ్మణే ఇహ మాహతమ్। సూత్రే ఇద మాహత మితి అర్థప్రాధాన్యా దనిర్వచనవశేన శబ్దవిపరిణామో యం ప్రదర్శితః

యద్వా సమాహృతా భవంతి పూర్వపదే వోపసర్గవ్యత్యయ ఉపసర్గాధ్యాహారోఽత్రాపి. ధాతుస్తు హరతి రత్ర యత్ యస్మా దిత్యర్థః. యస్మాద్వా ఏతే సమాహృతా భవంతి ఛందోభ్యః తస్మా త్సమాహరణక్రియాయోగా సమాహర్త్రవ ఏతే సమాహృతా స్సంతః పూర్వపదే వోపసర్గవ్యత్యయాదిక్రమేణ నిఘంటవ ఇత్యుచ్యంతే। ఏతస్మిన్నపి నిగమనసమాహనక్రియే నిఘంటుషు విద్యమానే అర్థవివక్షితేకృత్వాసమాహరణక్రియాయోగ హేతుకో నామధేయప్రతిలంభ ఉక్తః। ఏవమేవ నిఘంటుశబ్దో గమే ర్వైకోపసర్గాత్ హంతి హరతిభ్యాం వా న్యుపసర్గాభ్యాం నిరుక్తః'' (నిరుక్తము. ప్ర. అ. 1 ఖం).

— వేదనిఘంటువ్యాఖ్యాతలు. —

యాస్కుని వ్యాఖ్యాన మతిసంగ్రహముగా నున్న దని తలంచి 12-13 శతాబ్దములమధ్యను జీవించినవాఁడు దక్షిణదేశమందున్న శ్రీరంగముయొక్క శాఖానగరమందు నివసించువాఁడు నగు యజ్ఞేశ్వరుని కుమారుఁడు దేవరాజయజ్వ యీ వేదనిఘంటువునకు ఋజ్వర్థ యను నొక వ్యాఖ్యను విపులముగా వ్రాసెను. వ్యాఖ్యానారంభమందు తనతండ్రి నిట్లు ప్రశంసించుచున్నాఁడు. "ఆచార్యం శాబ్దికానా మృచి యజుషి చ యద్దృష్టతుల్యప్రభావం। వందే నైరుక్తవృత్తిక్రమ ముకనివద్వల్లరీణా ముపఘ్నం। అభిక్తారం క్రతూనా మవని సుఖకరప్రక్రియానుక్రియాణాం। తాతం యజ్ఞేశ్వరాఖ్యం ప్రతిహతతమసం జ్ఞాన భాస్వన్మయూఖైః." యజ్వా రంగేశపురీపర్యన్తగ్రామవాస్తవ్యః విరచయతి దేవరాజో నైఘంటుకకాండనిర్వచనమ్.

ఈ దేవరాజయజ్వ 1018-1060 సంవత్సరములలో నున్నభోజరాజు గ్రంథములనుండి 12 వ శతాబ్దప్రారంభమందున్న క్షీరస్వామి వ్రాసిన అమరవ్యాఖ్యానమునుండి శ్లోకముల నెత్తి తన గ్రంథమం దుదాహరించెను. ఇతఁడు సాయణ

మాధవుఁడు వ్రాసిన వేదవ్యాఖ్యానమును గాని దుర్గాచార్యుఁడు నిరుక్తమునకు వ్రాసినవ్యాఖ్యానమును గాని చూచియున్నట్లు కానరాదు. ఈనిరుక్తములో ననేకగ్రంథకర్తలను బేర్కొనియున్నాఁడు. "స్కందస్వామి కృతాం నిరుక్తిటీకాం స్కందస్వామిభవత్స్వామి రామదేవ శ్రీనివాసమాధవదేవ ఉవ్వటభట్ట భాస్కరమిశ్ర భరతస్వామ్యాది విరచితాని వేదభాష్యాణి పాణినీయం వ్యాకరణం విశేషత స్తద్వృత్తిం క్షీరస్వామ్యనంతాచార్యకృతాం నిఘంటువ్యాఖ్యాం భోజరాజీయం వ్యాకరణం కమలనయనీయనిఖిలపదసంస్కారాం శ్చ పరీక్ష్య క్రియతే. (నిరు. 3-1-14)

దుర్గాచార్యుఁడు నిరుక్తమున కెపుడు వ్యాఖ్యానము వ్రాసెనో తెలియదు. గ్రంథాంతగద్యమందు "ఇతి శ్రీజంబూమార్గాశ్రమవాసిన ఆచార్య భగవద్దుర్గస్య కృతౌ ఏకాదశోధ్యాయ స్సమాప్తః" అని యున్నది. ప్రాయికముగా నితఁడు దేవరాజునకు సాయణాచార్యునకు మధ్యకాలమం దున్నవాఁడు కావచ్చును. ఈనిరుక్తమునకు స్కందస్వామి యొకవ్యాఖ్యానమును, ఉగ్రుఁడనువాఁ డొకవ్యాఖ్యానమును వ్రాసి రని దేవరాజు చెప్పుచున్నాఁడు.

అమరునికంటె ముందున్న నిఘంటుకర్తలు:-సర్వానందుఁడు అమరము ప్రథమకాండ ప్రథమవర్గమును వ్యాఖ్యానముచేయుచు నిట్లు వ్రాసెను. "అమరుఁడు వ్యాడివరరుచులు రచించిన కోశములఁ జూచి తననామలింగానుశాసనమును వ్రాసెను. త్రికాండశేషము ఉత్పలినీనిఘంటువు, పర్యాయపదములనే ప్రతిపాదించుచున్నది. వ్యాడివరరుచికోశములు మఱికొన్నినిఘంటువులు శబ్దములలింగములనుగూడఁ దెలుపుచున్నవి. (అన్యతంత్రాణి వ్యాడివరరుచిప్రభృతీనాం తంత్రాణి సమాహృత్య ఏకీకృత్య అతఏవ సమ్పూర్ణ మిదమ్. యత త్రికాండోత్పలిన్యాదీని నామమాత్రతంత్రాణి- వ్యాడివరరుచ్యాదిప్రణీతాని తు లింగమాత్రతంత్రాణి (సర్వానంద పే-2-1-15)" రత్నకోశము మొదలగు నిఘంటువులవలె నమరసింహుఁడు కూడ లింగములనుబట్టి యేల రచింప లేదని సర్వానందుఁ డమరసింహుని 1-1-4 శ్లోకమునకు వ్రాసినవ్యాఖ్యానములో నిట్లడుగుచున్నాఁడు. (నను రత్నకోశాదివత్ స్త్రీపుంనపుంసకకాండవిధానేనైవ వచనముచితమ్) క్షీరస్వామి అమరద్వితీయకాండములో 95 వ శ్లోకమునకు వ్యాఖ్యానము వ్రాయుచు "బృహతీ తు నిదిగ్ధికా" అను భాగురిపాఠమును జూచి గ్రంథకర్త భ్రాంతినొందె ననియు, "ఏతచ్ఛద్రకస్నం శర మితి" భాగురి

అభిధానచింతామణికి హేమచంద్రుఁడు వ్రాసినవ్యాఖ్యానము విపులముగా నుండుటయేగాక యితరవృత్తాంతములుకూడ నున్నవి. ఋతువులనుబట్టి సూర్యకిరణజాలము హెచ్చుట తగ్గుట, చంద్రునిరథాశ్వములనామములు, గణములు, అక్షరసలజన్మము, బౌద్ధమతపరిభాషలు మొదలగునవి ప్రతిపాదింపఁబడినవి. వ్యాఢి తాను బౌద్ధమతస్థుఁడు కాకపోయినను బౌద్ధమతసిద్ధాంతమును బాగుగా నెఱింగినవానివలె నగుపడుచున్నాఁడు. అతఁడు వ్యుత్పత్తిప్రదర్శనపూర్వకముగా శబ్దార్థములను దెలుపును "చండమాలం (చండాలః) మృపాయస్యేత్యర్థ శ్శబ్దవిదాంమతః। అర్థా న్నిఘంటయ త్యస్మా న్నిఘంటుః పరికీర్తితః"

పురుషోత్తమదేవుఁడు తాను వ్రాసినత్రికాండశేషములో "కాత్య కాత్యాయనవరరుచులు" అనుపేర్లొక్కనికే యని చెప్పినాఁడు. కాని పూర్ణకోశమును వ్రాసిన కాత్యుఁడు 'లింగవిశేషవిధి" అనులింగానుశాసనమును వ్రాసినవరరుచి కంటె వేఱైనవాఁడు. ఏలయనఁగా, హర్షవర్ధనుఁడు, సర్వానందుఁడు, వామనుఁడు మొదలగు ప్రాచీననిఘంటుకర్తలు లింగవిశేషవిధి యనుగ్రంథము వరరుచివ్రాసినదని తమగ్రంథములయందు వక్కాణించిరి. క్షీరస్వామి హేమచంద్రులు కాత్యునికోశమునుండి "ప్రచ్ఛన్నమన్తర్ద్వారం స్యాత్ పక్షద్వారం తదుచ్యతే" అపి స్త్రీధర్మిణీ స్యాత్" ఇత్యాదిశ్లోకముల నుదాహరించిరి.

కాత్యునికోశమందుఁ గూడఁ బర్యాయపదములు నానార్థపదములును గలవు. అతఁ డమరునివలె నూరక పర్యాయపదముల నొకచోటఁ బెట్టఁడు. ప్రతిశబ్దముయొక్క యర్థమును స్వశబ్దములచే వివరించును. ఎట్లనఁగా:—"క్షుద్రచ్ఛిద్రసమోపేతం చాలనం తితఉః పుమాన్। ప్రధానా వ్యసహాయేషు సంఖ్యాయాం చైక ఇష్యతే" కాత్యునికోశముపేరు నామమాల. వామనుని కావ్యాలంకారసూత్రవృత్తిలో (1-3-6) నొకభాగమైన నామమాలాప్రతీకముదాహరింపఁబడినది. అమరవ్యాఖ్యాతయగుక్షీరస్వామి 3 వ కాండ 3 వ వర్గ 213 శ్లోకమునకు వ్యాఖ్యానమును వ్రాయుచు "స్త్రీకటీవస్త్రబంధేపి నీవీ(విః) పరిపణేపి చ। శివాగౌరీఫేరవయో ర్ద్వంద్వం కలహయుగ్మయోః। స్త్రియాః కటీవస్త్రస్యబన్ధనం। యత్కాత్యః-నీవిరాగ్రంథనం నార్యా జఘనస్థస్య వాససః। పరిపణో రాజపుత్రాది బంధకః। అపిశబ్దా దాయవ్యయశుద్ధం ధనం। కారాచ.

భాగురి వ్రాసిన కోశము త్రికాండము. దీనిని సర్వానందుఁడు, రాయముకుటుఁడు మొదలగువారు తమగ్రంథములయం దుదాహరించియున్నారు. అప్పై

క్టుపండితుఁ (Aufrecht) డేయభిప్రాయముతో నట్లుచెప్పెనో మనకుఁదెలియదు గాని భాగురిశ్లోకములను త్రికాండశ్లోకములను తైపారు వేసినయెడల నది కేవల మసంభావ్యముగాఁ గానరాదు. త్రికాండములో లింగములు తెలుపఁబడలే దని సర్వానందుఁడు చెప్పుచున్నాఁడు. భాగురిగ్రంథమునుండి యుదాహరింపఁబడిన శ్లోకములలోఁ గూడ లింగములు తెలుపఁబడలేదు. క్షీరస్వామి, అమరములో నుదాహరించిన శ్లోకములలోఁగూడ లింగమును దెలుపుగుఱుతు లెవ్వియును లేవు. ఈ రెండు ననుష్టుప్‌శ్లోకములలో వ్రాయఁబడె ననియుఁ బర్యాయపదములతోఁ గూడిన వనియు నుదాహృతశ్లోకములనుబట్టి మనము తెలిసికొనవచ్చును. భాగురిః-బ్రహ్మసూః ఋష్యకేతుశ్చ విష్వక్సేనాత్మజాత్మజః। నాసత్యదస్రౌ యమజౌ అగ్రజా వశ్వినీసుతౌ" ఈ త్రికాండ మమరముకంటె వేరైన దని చెప్ప నవసరము లేదు.

—। రత్నకోశము ।—

సర్వానందుఁడు చెప్పినట్లు రత్నకోశము లింగములనుబట్టి పరిచ్ఛేదములుగా విభజింపఁబడియున్నది. ఇందు, పర్యాయపదములు కూర్పఁబడినవి. భిన్నలింగములగల యేదైన నొకపదము ప్రత్యేకపదముచేఁ గాని విభక్తిచేఁ గాని గుచ్ఛమునుండి వేఱుచేయఁబడుచున్నది. ఎట్లనఁగా;—హ్రీ ర్లజ్జాపత్రపా వ్రీడా మందాక్షం షండకే త్రపా। వీర్యం వీర్యాతిశక్తితా॥

—। మాల, దాని గ్రంథకర్త ।—

క్షీరస్వామి హేమచంద్రుఁడు మాలానిఘంటువును దాని గ్రంథకర్తను దమనిఘంటువ్యాఖ్యానములయందుఁ బేర్కొనిరి. తఱచుగా సర్వానందరాయముకుటులచేత నొకటిరెండుసారులు క్షీరస్వామిహేమచంద్రులచేత నుదాహరింపఁబడిన అమరమాలానిఘంటువే మాల యని వ్యవహరింపఁబడు చున్నట్లు కానుపించుచున్నయది. ఎట్లనఁగా; "శ్యేనా పత్రిశశాదనా।" ఇత్యమరమాలా. అని రాయముకుటుఁడు. "శ్యేనః పత్రిశశాదనా" అని క్షీరస్వామి. రాయముకుటుఁడు అమరము 2-5-15 అమరశ్లోకమునకు వ్యాఖ్యానము వ్రాయుచు "శ్యేనా పత్రిశశాదనా" అని యుదాహరించెను. "తోయోత్థితం తత్పులినం సైకతం సికతామయం। నిషద్వరస్తుజంబాలః పంకోఽస్త్రీ శాదకర్దమా" అనుశ్లోకమునకు వ్యాఖ్యానము చేయుచు, తదేవ ద్వీప ఇతి మాలా। అని వ్రాసియున్నాఁడు.

"వా నా ద్వీపం చ పులినం" ఇత్యమరమాలాయామ్. త్రికాండచింతామణి, అమరమాల యను నీరెండును లింగములనుబట్టి పరిచ్ఛేదములుగా విభజింపఁబడియున్నవి. ఈయమరమాలను రచించినవాఁ డమరదత్తుఁడు. ఇతఁ డమరసింహునికంటె ప్రాచీననిఘంటుకర్త. హాలాయుధుఁ డమరదత్తునిముఖ్యమైన ప్రమాణముగా గ్రహించెను. కొన్నిచోట్ల మాలలోని శ్లోకములనే హాలాయుధుఁడు తననిఘంటువునందు వ్రాసికొనెను. మాల తప్పుచేతనో మఱియేకారణముచేతనో గాని యితరప్రాచీననిఘంటువులనుండి భేదించుచున్నది "ద్రప్సం దధ్యఘనం స్యాదితి" మాలా। ద్రప్సం దధ్యఘనం తథా। పతచ్చ ద్రప్సం శరమితి భాగురిపాఠే సరమితి బుద్ధ్వా మాలాకృద్భ్రాన్తః

— । వాచస్పతికోశము ।—

ఇది శబ్దార్ణవమై యుండవచ్చును దీనిలో ననేకపర్యాయపదములు నొకశబ్దమునకనేకరూపములుఁ బ్రతిపాదితములగుటచే దీనికి శబ్దార్ణవ మనుట సార్థకము. "పలిక్నీ బాలగర్భిణీ। ప్రష్ఠౌహీ గర్భిణీతి సర్వే। అసిక్నీ బాలగర్భిణీతి భాగురిః। కృష్ణపాకఫలః కృష్ణఫలపాకో వనాలకః। కృష్ణపాకః పాకకృష్ణః ఫలకృష్ణో వనాలయః। పాకకృష్ణఫలః పాకఫలకృష్ణకరామ్లకః। ఫలపాకః పాకఫలో భోలః కృష్ణఫలో రసః। ఇతి వాచస్పతిః। ఇట్లనుష్టుప్ఛందస్సులోనే వ్రాయఁబడినది హేమచంద్రుఁ డభిధానచింతామణికి వ్రాసినవ్యాఖ్యానములో "దీనిలోనివిశేషములకు వాచస్పతి మొదలగువారు ప్రమాణ" మని వ్రాసెను. "మల్లికా శతభీరుశ్చ గవాక్షీ భద్రమల్లికా। శతభీరు ర్మదయంతీ భూపదీ తృణశూన్యకం। దశపూరం దశపురం పవనః జీవితాహ్వయం। ప్రామాణ్యం వాసుకే ర్వ్యాడే రుద్రస్య త్రిదశపాలతః। ప్రపంచశ్చ వాచస్పతి ప్రభృతే రిహ లక్ష్యతాం। దీనియందు నానార్థవర్గముకూడఁ గలదు. యథా "కోశో దివ్యధనేపి స్యా త్కుట్మలాసిపిధానయోః। పనసాదిఫల స్యాంతః కోశ శ్శబ్దవ్యసంగ్రహః। ఇతి మూర్ధన్యాంతే శబ్దార్ణవః।

— । ధన్వంతరి ।—

ఇతఁ డమరసింహునికి ముందువాఁడు, వైద్యనిఘంటుప్రణేత

— । అమరసింహుఁడు, నామలింగానుశాసనము ।—

అమరసింహుని నామలింగానుశాసనము మూఁడుకాండములుగా విభజింపఁబడినది. ప్రతికాండము వర్గములుగా విభక్తమైనది. ప్రథమకాండములో

స్వర్గవ్యోమ దిక్కాల ధీశబ్దాదినాట్యపాతాళ భోగినరకవర్గులు తొమ్మిది, రెండవ కాండములో పృథ్వీపురశైలవనౌషధిసింహాదిమనుష్య బ్రహ్మక్షత్రవైశ్య శూద్రాదివర్గులు పది, మూఁడవదానిలో విశేష్యనిఘ్నసంకీర్ణ నానార్థావ్యయలింగాది సంగ్రహవర్గులును గలవు ఇందలి విషయమునుబట్టి చూడఁగా నామమాత్రలింగమాత్రతంత్రములను ధన్వంతరి మొదలగువారు వ్రాసిన వనౌషధిపదములతోఁ గలిపి యీయమరకోశము వ్రాయఁబడినట్లు కానవచ్చుచున్నది. ఇందులో శబ్దముల లింగములు విభక్తులచేతను స్త్రీ పుమాన్ ఇత్యాది శబ్దములచేతను దెలియఁజేయఁబడుచున్నవి. సాంకర్యమును నివారించుట కైశబ్దమునకు "అథ" శబ్దము ముందునో "తు" అనుపది వెనుకనుండునో ఆశబ్దము ముందు వచ్చుశబ్దములనుండి వేఱుచేయఁబడుచున్నది. పర్యాయపదసమూహమందు జంతువులకుఁ గాని వస్తువులకుఁ గాని సంబంధించినపదము లన్నియు వరుసగాఁ జెప్పబడియున్నవి. నానార్థవర్గములోని పదములు వానియంతములనుబట్టి యేర్పఱుపఁబడినవి. అవ్యయము లన్నియు నొకవర్గముగాఁ జెప్పఁబడినవి. కొనవర్గము లింగనిర్ణయమును జెప్పుచున్నది.

—। అమరసింహుఁడు-బౌద్ధుఁడు ।—

"గ్రంథారంభేఽభీప్సితసిద్ధిహేతుం జిన మనుస్మృత్య" అని క్షీరస్వామి. "అత్రా నుక్తోపి శాక్యలక్షణోఽర్థో జ్ఞానదయాదిభి స్స్పష్టం ప్రతీయతే" అని సర్వానందుఁడు చెప్పుచున్నాఁడు. ఈయమరసింహుఁడు విక్రమాదిత్యునిసభలో నున్న తొమ్మండ్రుగురిలో నొకఁ డని చెప్పఁబడుచున్నాఁడు. ఆఱవశతాబ్దమునకు ముందే యతఁడు జీవించియుండవలెను. ఈనిఘంటువు చైనాభాషలో ననువదింపఁబడెను. జినేంద్రబుద్ధి వ్రాసినకాశికావివరణపంజికలో "తంత్రం ప్రధానే సిద్ధాంతే" అను నమరవచన ముదాహరింపఁబడిన దని డాక్టరు బండారుకారు కనిపెట్టె నని అమరకోశోపోద్ఘాతమునందు (K. G. Oka) కృష్ణజీ గోవింద ఓకా పండితుఁడు వ్రాసెను. ఆజినేంద్రబుద్ధి యెనిమిదవశతాబ్దప్రారంభమం దుండె నని పాఠక్పండితుఁడు (Prof. Pathaka) కనఁబఱిచెను. విక్రమార్కశకము 789 లో వ్రాయఁబడిన అమోఘవృత్తిలోఁ గూడ నమరకోశ ముదాహరింపఁబడెను. కావ్యములకు వ్యాఖ్యానములు వ్రాసిన యిటీవలివారైనవ్యాఖ్యాత లందఱును దానినిఁ బ్రమాణముగా గ్రహించి యందలి శ్లోకములను బలుమాఱు ఉదాహరించుటవలన దీని యుపయోగము, లోకప్రసిద్ధి,

బాగుగాఁ దెలియఁబడుచున్నది. పాణిని అష్టాధ్యాయివలె నిదియును దరువాత వచ్చిన గ్రంథకర్తల గ్రంథముల నన్నిటి వెనుకకుఁ ద్రోసిపుచ్చినది.

అమరకోశ వ్యాఖ్యాతలు—వ్యాఖ్యానములు.

1. పదునొకండవశతాబ్దముయొక్క కడపటిభాగమం దున్నభట్టక్షీరస్వామి వ్రాసిన అమరకోశోద్ఘాటన మమరవ్యాఖ్యానములలో మిక్కిలి ప్రాచీనమైనది. అది యిప్పటికి వాడుకలో నున్నది. ఇతఁడు తన యమరవ్యాఖ్యానములో భోజరాజును రాజశేఖరునిఁ బేర్కొనియున్నాఁడు. క్షీరస్వామిని వర్ధమానుఁడు తనగణరత్నమహోదధిలో "క్షీరస్వామినాపి" "మార్గోమారిమ ఇత్యపి" అని యుదాహరించెను. గౌడోపాధ్యాయ శ్రీభోజు లనుమువ్వురు ప్రాచీనామరవ్యాఖ్యాతలను వర్ధమానుఁడు చెప్పుచున్నాఁడు. వారి గ్రంథములను మన మెఱుఁగము. ఈక్షీరస్వామి వ్రాసిన వ్యాఖ్యానము మిక్కిలి సులభముగా నున్నది. ఇతఁడు నూఱుగురు గ్రంథకర్తల ప్రమాణములఁ జూపించుచుఁ గొన్నిచోట్ల మూలమును ఖండించుచు మఱికొన్నిచోట్ల సమర్థించుచు వ్యాఖ్యానమును వ్రాసెను.

2. తరువాత వ్యాఖ్యాత, ఆర్తిహరుఁ డనువానికుమారుఁడైన సర్వానందవంద్యఘటీయుఁ డనువాఁడు. ఇతఁడు 1159 లోఁ బదిప్రాచీనవ్యాఖ్యానములను జూచి నూతనముగా, టీకాసర్వస్వ మనునొకవ్యాఖ్యానమును రచించెను. ఇతనివ్యాఖ్యానము మిక్కిలి వ్యుత్పాదకము. ఇది క్షీరస్వామివ్యాఖ్యానమునకుఁ దక్కువకాదు. రాయమకుటునివ్యాఖ్యానమును గూడఁ గలుపుకొని బంగాళాదేశములోఁ బుట్టిన యమరవ్యాఖ్యానముల కన్నింటికిని యిదిమూలగ్రంథము.

3. వంగదేశపువ్యాఖ్యాతలచేఁ దఱచుగా నుదాహరింపఁబడు ప్రాచీనవ్యాఖ్యానము బౌద్ధుఁడైన సుభూతి లేక సుభూతిచంద్రుఁ డనువాఁడు రచించిన కామధేనువు ఇది టిబెట్భాషలో నున్నది.

1173 సం॥ లోనున్న శరణదేవుఁడు వ్రాసిన దుర్ఘటవృత్తిలో నీసుభూతిపేరు వక్కాణింపఁబడినది.

4 రాయమకుటమణి లేక తఱచుగా రాయమకుటుఁ డని, ఉపాధి నామముగల బృహస్పతి యనుగ్రంథకర్త 1431 వ సం॥లో రచించిన పదచంద్రిక యనునది మఱియొకవ్యాఖ్యానము. దీనికిఁ బ్రాచీనవ్యాఖ్యానము లాధారములు. ఈగ్రంథకర్తకు నివాసస్థానము వంగదేశములో నున్న రాఢాపురము.

సారస్వతము—ముక్తిసాధనము.

—జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు, ఎం.ఏ, బి.యల్., చెన్నపురి—

తొలినుండియు భారతీయునకు జపమాల యైనది ముక్తి! పుట్టువునందే స్వేచ్ఛాభిజ్ఞాన శిశుమధురాక్రందనమై, గభీర భావపూరమై హృదయమునుండి యుబుకును! భవబంధమునుండి విడివడి, చరమాదర్శ మగుపరమాత్మను జేరుటకున్న మానవుని ప్రతిఘటించు నిరయమును, అగ్రపరుఁజేయు నాకమును ముఖ్యఘట్టము లగుచున్నవి. ఆదర్శమునందుటకు వలయుశక్తిసామర్థ్యముల నలవఱచికొనుట కవకాశములై, స్వయంయత్న, ఆత్మప్రజ్ఞావికాసముల కవశ్యమగు తరుణములై, జన్మపరంపరలు జీవాత్మ కైహికయానములై యుండు నని 'కర్మవాదము' వాకొనుచున్నది. కర్మాంతమున మనుజుఁడు కాలిడు బ్రహ్మలోక మెందో వ్రేలాడియుండలే దనియు, స్వర్గనరకము లను ప్రత్యేకమానసికావస్థల నతిక్రమించినంత నది యుండే యులవడు ననియు, నేడు తత్త్వశాస్త్రము ఘోషించుచున్నది. కర్మాంతజన్మాంతములందు మానవుఁడు సర్వోత్కృష్టమోక్షమునందును.

"ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధి ర్యోగే త్విమాం శృణు,
బుద్ధ్యాయుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి"-(శ్రీభగవ-అ. 2-39)
"ప్రయత్నా ద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః,
అనేకజన్మసంసిద్ధం స్తతో యాతి పరాంగతిమ్." (శ్రీభగవ-అ. 6; శ్లో 45)

ఈమోక్షము నందుట పరమాత్మ నందుట,—బ్రహ్మలోకముఁ జేరుట. ఎందో ముక్తిని మూటఁగట్టుకొని, జీవునకై యుండలిఫలములను జగదీశుఁడు దాఁచియుంచఁడు. మనముక్తి మనచేతిలోనిపని. భగవంతుఁడు మనహృదయమందే కలఁడు.

"Were not the eye itself a Sun
No Sun for it could ever shine
By nothing Godlike could the heart be won
Were not the heart itself divine"—Goethe.

"He is my soul within my heart smaller than a grain of rice or barley, smaller than a mustard-seed or a Canary-seed, or a husked canary-seed. He is my soul within my heart, greater than the Heavens, greater than these worlds." (Chhand Upanishad, Verse 3).

"He and I are two souls dwelling in one body" Al Hallaj, the Sufi martyr. "Thou wouldst not be seeking me if thou didst not possess me."—Bible.

కావున జగదీశునిసామ్రాజ్యము (The kingdom of God) మనుజుని యంతరంగమందే కలదు. దీనియందలి బ్రహ్మానందమునకు దారిసూపుస్వర్గద్వారము సద్భావము. ఈసద్భావమే, ఆధ్యాత్మికాంతరంగోద్ధారణము!(Vide: Tolstoy's Teachings and Sir Radhakrishnan's Indian philosophy) సద్భావముగాని, దుర్భావముగాని, ఉన్నతిగాని, పతనముగాని, స్వర్గముగాని, నరకముగాని మానవమానసముచే నిర్మాణ మగును.

"The mind is its own place, and in itself
Can make a Heav'n of Hell, a Hell of Heav'n"

సద్భావనిర్మాణమున నాతిశేతిన మానసము సచ్చిదానందము నందును. ఈసచ్చిదానందము బ్రహ్మానందమునకు భిన్నము కాదు. బ్రహ్మానందము మోక్షము! ముక్తి బ్రహ్మానందము! దీనినందుటకు సూచింపఁబడిన పంథలలో సేవ నేఁడు మిన్నయై యున్నది. సేవలన్నిటిలో సాహిత్యసేవ తలమానికమని సహస్రాబ్దములకు మున్ను భారతీయులు గుర్తించిరి! ముక్తిగర్భితమైన సారస్వతమునకు వలయు ప్రశాంత వాతావరణము నొసఁగునది ప్రకృతి. కావుననే ముక్తికాంక్షులగుమునులు గిరికందరములందును, గహనసీమలందును సారస్వతవధూటి నారాధించిరి. పాశ్చాత్యసీమయందలి రచయితలు కూడఁ గైతనెలంతను శాంతియుతశైలములందును, శైవలినీకూలములందును, గాసారతీరములందును గాంచిరి. పశ్చిమఖండసాహిత్యమందలి Parnassus కనులపండు వొనరించు మనఋషుల్యాశ్రమములకు వేఱుగాదు. పాశ్చాత్యకవుల Olympic heights మనహిమాద్రి శిఖరములకు భిన్నములు కావు. వారువాకొను Mount Sion or Zion ను, Aonian Mount (i.e Hilicon in Boetia sacred to the Muses) ను మన తుషారశిఖరములకు వేఱుకావు పాశ్చాత్యసారస్వతమున గోచరించు Siloa's సరోవరము మనమానససరోవరమునకు వ్యతిరేకము కాదు.

"Or if Sion Hill
Delight thee more, and Siloa's Brook (it was really a pool) that flow'd
Fast by the Oracle of God." Paradise Lost.

"Soar
Above the Aonian Mount" Milton.

"The waters of Siloah, that go softly" Isaiah VII. 6.
"Sisters of the sacred well, that from beneath the seat of Jove doth spring." Lycidas.

పాశ్చాత్యకవుల Muse తానమాడుకల్హారములు భారతకవుల కవితాకాంత గ్రుంకులిడు నిందిందిరావాసములు.

ప్రస్తుత ప్రపంచమునఁ బ్రాచీనభావములు విశేషపరివర్తన మందినవి. ముక్తిసాధనమునకై నట్టడవులందు నడయాడుట యనుచిత మనియు, జనసంకుల ప్రదేశములందును, సంఘరంగమందును సాధింపఁబడుముక్తియే మహత్తరమైనదనియు 'గెటే' నాఁటనుండియుఁ గర్మయోగులును, కవులును విశేషముగ గుర్తించిరి. కావున సారస్వతము వనమునుండి ప్రజాకార్యరంగమునకుఁ దరలెను. వనవిరాజితమై, సంఘసేవ్యంబైన సాహిత్యలక్ష్మి జీవనయాత్ర, జీవాత్మయాత్రకు ముఖ్యమగుముక్తిసాధన మాయెను. దైవసామ్రాజ్యమైనహృదయము పరంజ్యోతిచే వెలుఁగొందుచున్నది. పరమాద్భుత మగునీపరంజ్యోతిని గుర్తింపఁజేయు దివ్యజ్యోతి సాహిత్యజ్యోతి.

సాహిత్యజ్యోతి మిణుకుమిణుకు మని, వాతూలరహితవనమందు, దుఃఖోద్రేకము గానిమానసమందుఁ, దొలుత వెలుఁగ దొరఁకొనెను. పవిత్ర ప్రశాంతవాతావరణమున సారస్వతము ప్రస్ఫుటించినది. దానిసౌరభము జగజ్జీవనమున వెల్లివిరియుటకు సమయము పట్టినను, అందలి యానందవీచికలు తొలుత వనభూములందుఁ దోలుకాడెను. అక్కఱయము లెఱుఁగని యనాగరకుఁడు సహస్రాబ్దములకుమున్ను బాలభాస్కర తేజమును గాంచి మహోల్లాసమున గంతులిడువాఁడు. కౌముదీవర్షమున నొడలుమఱచి యానందగీతముల నాలాపించువాఁడు. వీనుదోసిళ్ళ వికిరగానమును నింపి, పచ్చికపాన్పులఁజేరి, కడునాతురమున హాయికరళ్లు జుఱ్ఱువాఁడు. నభఃకాంతులను గాంచి పరమహంసవలె పరుగులిడువాఁడు. నటరాజలీల సృష్టిమోహననృత్య మొనరించువాఁడు. ఈతనికిఁ దన్మయత్వము నొసఁగి, యాతని నాత్మవిస్మృతుఁ జేసి, స్వర్గరమ్యత్వమునీతనిచేతులందలి పసినిమ్మనుజేసినది యంత్రపుటఱపు గాదు, అచ్చునేరుపును గాదు. వీనినృత్యమందలి విచిత్రవలయము. అక్షరరూపము దాల్పని భావగర్భితమైన పంక్తి. ఈతనికన్నుల యెదుట లేనవ్వు లొలికించినది ప్రకృతిజవ్వని. ఇంద్రియకవాటములను ఛేదించుకొని, ప్రకృతిమహిళ వీనిహృదయ సామ్రాజ్యమునఁ బట్టమహిషియై వెలసెను. తెరలుతెరలై యుబుకు పరితోష

మును బట్టఁజాలక, రక్తాభఁ జల్లు తూరుపుదిక్కున కీతఁడు సాగిలపడువాఁడు. సౌరభసౌందర్యముల నిధానమైన పసరము వీనియిలవేలుపు. వీనిజీవితమును చేబంతిచేసికొనినది సృష్టిచిత్రము. అనంతమైన సృష్టిచిత్రమును తనచిన్నిగుండియయందిముడ్చుకొని పూలరంగఁడై పొంగువాఁడీతఁడు. ఈతఁడు లేకున్న సృష్టివైభవమునకు గతిలేదు. సృష్టివైభవము లేనిది, వీనికి దిక్కు లేదు. వీఁడు లేనిసృష్టి సున్న. సృష్టి లేనివీఁడు హుళక్కి. ఇరువురను జిత్రసంబంధసూత్రమునఁ గలుపుశక్తి సారస్వతము భక్తియనుఁడు—అనురాగమనుఁడు—వివిధమతము లేమనిన 'భలీ!' యనుఁడు—'భళాభళీ!' యనుఁడు—నామభావవిభేదములు సారస్వతాంగములు కావని తెలుపు టేరితరము ?

మనుష్యజీవనము భావబంధుర మగుసాహిత్యము ! భావము లేనిబ్రదుకు కట్టెమోపు ! భావము వాతూలమువంటిది ! అదృశ్యమయ్యు సృష్టిబాహ్యాంతరంగికచలనముల కిది హేతుకము ! ఇది లేకుండుట యాయువు మూఁడుట ! ప్రకృతిచిత్రములందు వెడలిన భావమారుతమునందే మహత్తర మగు సారస్వతము జనించినది! వేదోపనిషత్తులును, స్మృతి శ్రుత్యాదిశాస్త్రములును బురాణేతిహాస ద్యర్థగ్రంథములును వనలక్ష్మియింటఁ బుట్టిన డింభకులు ! భారతము కురుక్షేత్రమునఁ బుట్టిన దనుట కల్ల ! రామాయణ మయోధ్యయందు జనించిన దని వాకొనుట బూటకము ! పోయి కురుక్షేత్రమును బెల్లగించి చూడుఁడు. అందు భారతము సున్న ! అయోధ్యను దలక్రిందులు చేయుఁడు. రామాయణ మందు గగనకుసుమము ! భారతాంబ కనిన రాముని, భీముని, సీతను, గుంతిని, మన కప్పన మొనరించినవి వాల్మీకివ్యాసులకలములు వేదయుగమందును, బురాణయుగమందును, నీకవికంఠీరవములకలములచే వనపద్మినియే మనకు సారస్వతమును బ్రసాదించినది ! భావవైభవము వసరమయందు విరాజిల్లుటచే విశేషించి ప్రాచీనకాలమున మనుష్యజీవనమందలి జీవకళ ప్రకృతి రమ్యాంగణమందే ప్రకాశమగుటచే దిక్కాంతలకు మిఱుమిట్లు గొలిపిన సారస్వతపంక్తులు భాస్వంతమరీచికలట్లు మహితమనోహరమహీధ్రచూడముల నుండి ప్రసరించినవి ! మనుష్యప్రకృతియందును, సాహిత్యప్రకృతియందును బ్రకృతి సీమంతిని మొనలేని భావమౌక్తికములను వెదఁజల్లినవి కేవలము భారతచరిత్రయే గాక, పశ్చిమప్రపంచేతిహాసముకూడ నుగ్గడించుచున్నది ! షేక్స్పియరుమహాకవి తనయద్భుతవిజ్ఞానమును ఏవన్ (Avon) నదీవీచికలందును స్ట్రేఫర్డ్ (Strafford)

వల్లెప్రాంతమందలి ప్రకృతిరామామణి క్రోడతలమునందును బసనెను! వర్డ్స్‌వర్త్ మహాకవి కొండసింగారమందు మునింగియుండువాఁడు ! మిల్టన్, షెల్లీ, గోల్డుస్మిత్, కీట్సు లిటలీమాధుర్యసౌందర్యములందుఁ గ్రుంకులిడిరి ! నేపిల్సునోని యానందలహరియం దీఁదులాడని కవి పాశ్చాత్యసీమయందు లేఁడు ! మేఘసందేశమందలి మహోన్నత ప్రకృతిసౌందర్యమును, గెటేకవిచంద్రుని తాండవనృత్యమునఁ దేల్చిన కురంగకులాయనచిత్రవర్ణనమును, లంకనుండి పుష్పకమున నయోధ్యకు మరలుతఱి వైదేహికి రాముఁడు చూపిన ప్రమోదబంధురదృశ్యములను మనపాలు కావించిన కవిసార్వభౌముఁడు కాళిదాసును, సంతతధారగా జ్ఞాన, విజ్ఞానములను వర్షించిన హోమరు, ఎయిష్కిలీస్, సోఫోకిల్సు, డాంటే, వర్జిల్, షేక్సిపియరు, గెటే, షిల్లరు లాదిపాశ్చాత్యసాహిత్యాచార్యులును, ఉత్తరరామచరిత్ర, కిరాతార్జునీయ, రత్నావళి ప్రభృత్యుత్కృష్టగ్రంథములకు తండ్రులైన భవభూతి, భారవి, హర్షుఁడు మున్నగు కవికుంజరములును, రజతతరంగిణి, మనుచరిత్రాది గ్రంథరాజములందు శీతనగశోభను కలువడించిన కవితల్లజులును గనులకుండు వౌసరించు 'శాంతినికేతనమున' సంచలరాయఁడై మన కన్నులయెదుటఁ బృథుకవీంద్రుఁడైన రవీంద్రుఁడును గోదాపులినతలమందలి కవిపుంగవులును, వీరును వారును ననేల ? కాలవిహాయసమున భాస్వరజ్యోతులట్లు వెలుఁగు సారస్వతపట్టభద్రులు ప్రకృతిజనయిత్రిమధురదుగ్ధము లానినవారేకదా! వనమునుండి వెడలి సాహిత్యము సంఘసేవకు నడుముఁగట్టెను. షేక్సిపియరు మహాకవి యుపదేశము లెవ్వియుఁ గావింపలేదు. నీతులు కఱపుట వానియలవాటుగాదు. తనచిత్తము వచ్చిన తెఱఁగున నతఁడు తనపాత్రలను సృష్టించుకొనలేదు. వివిధ మానసికశక్తిసంపన్నుఁడైన యాకవిచక్రవర్తి యున్నదున్నట్లు వ్రాసెను. గెటేకవీంద్రుని మెఫిస్టుఫలీస్ పృథ్వియందు లేఁడు. షిల్లరు కవిచంద్రుని రాబర్ ఊహాప్రపంచమందు మాత్రము గోచరించును! కాని షేక్సిపియరుకవిసామ్రాట్టుయొక్క ఎడ్మండు అయాగోలును, మూఁడవరిచార్డ్ మేక్‌బత్ సతులును, ప్రపంచమందు ప్రత్యక్షవిభీషికలై యున్నారు ! షేక్సిపియరుపాత్రలు కల్పితములు కావు ! (Vide: Bradley's masterly criticism, on the four Great Tragedies) సహజగురుగంభీరరచనలం దాతఁడు సత్యము వ్రాసెను ! షేక్సిపియరుచేతి కంకణమైన సత్య మాతనికలమందలి దివ్యసారస్వత మాయెను. ప్రపంచమును, దౌరాత్మ్యమును, అతనినాటకములను గొన్నిం

టిని రుధిర స్రవంతియందు ముంచివైచినవి! నిరుపేదలను విచ్చుకత్తుల కర్పించినవి! నిరీహుల నగ్నికుండమున మాడ్చివైచినవి! నిర్భాగ్యులను లోఁతుగోతులందుఁ బూడ్చిపెట్టినవి! హేంలెట్ ఒఫీలియాలను, లియరు కార్డీలియాలను, ఒథెల్లోడెస్డిమోనాలను కండకండలందును, కటికినెత్తురునందును, ముంచిముంచి విడిచిన షేక్సిపియరుకల మెంతకన్నీరైన నోడ్చియుండును! తొలుతఁ దనయెడఁదను గాల్చుకొనియే షేక్సిపియరు తనవిషాదాంతనాటకములచేఁ బ్రపంచహృదయమునకుఁ జిచ్చువెట్టెను! పొంగుపొంగు దుఃఖపూరముచే నిండిన తన గుండియను గ్రుమ్మరించియే యతఁడు పృథ్వీహృదయము నార్తిచే నింపివైచెను! ప్రపంచమందలి నగులు, పొగులు, దిగులుల నీలకంఠునట్లు నోటఁబోసికొనియే జగతియం దాతఁడు హాహాకారములు పుట్టించెను. వడకుఁ బుట్టించు ఘోరక్రియలను బూలవానకుఁ బోల్చుటకు షేక్సిపియరు రక్తపిపాసు వైనపిశాచము కాడు! అగ్నికణము మల్లెచెండు కాఁజాలునా? కన్నులందు చిచ్చుఁగొలుపు పొగలు కమ్మతెమ్మెర లెట్లగును? కర్ణపుటములు భేదించు కఠోరాక్రందనము కర్ణరసాయనగాన మగుట కెంతతెగువ కావలెను? బూటకములను మాటలు గట్టుట యన్యకవులకు మాటలలోనిపనియైనను షేక్సిపియరునకుఁ జేతులలోని పనిగాదు! భీషణముగ నగ్నిశిఖ లెగయుతఱి ముచ్చటకు వీణవాయించుటకు నీరో తెగించెను గాని షేక్సిపియరు తెగింపలేదు! మయూఖమును మించిన తనుకాంతియందు కుసుమముకంటె కోమలమైన యౌవ్వనమందు మంచుకంటెఁ బరిశుభ్రమైన మనసునందుఁ గల్వతేకులకైన యగు వాలుఁగన్నులందుఁ గ్రూరమగు శాతాసి గ్రుచ్చుకొనుచుండ బిలిబిలిపలుకులును, జిలుఁగగవులును, బుడిబుడి నుడువులును, జోజోయూఁపులును, లాలిపాటలును, చిట్టిబొట్టిముచ్చటలును జెవఁటికిఁ గాని షేక్సిపియరునకు సరిపడు నెట్లు? ఎందో మనుజులు తలక్రిందులై వ్రేలుచు ఆమవడ పులిహోరలు మెక్కుచున్నా రనియు, రెండున్నరతలలమానిసి యొకఁడాకస్మికముగఁ జెట్టుతొఱ్ఱలోఁ బుట్టి 'అమాంతముగ' నాకసమునకు సముద్రమును దాపట మొనరించి పుట్టెఁడుటంకమును గండిగుండతో దిగమ్రింగెననియు, మహాపర్వతములు మామిడిపిందెలై గొంతుకలో నదృశ్యమాయె ననియు చంద్రుఁ డంటిన వెన్న సూర్యరశ్మిచేఁ గ్రాఁగి క్రాఁగి కుంభవృష్టిగఁ గురియ రాజసూయయాగమందలి పెసరట్లమోపులు తడిసి తట్టెఁడై రుచిదేరననియు నేమేమో యింత చెత్తవ్రాసి కుంచములతో డబ్బుఁ గొలపోయుచుఁ బండ్ల

కిలించి 'కస్తూరీరంగరంగా !' యనుకవికూటమునకును సత్యనిష్ఠాగరిష్ఠుఁ డగు షేక్సిపియరునకును బంక్తిభోజనములుమా టటుండఁ గనుచూపు లైన లేవు ! అబద్ధపు తోఁక్కనుకొంత మూఢజనులపైఁ బాఱవైచి, తంత్రపుఁగొట్టు బ్రదుకీడ్చుటకు షేక్సిపియరుకర్మ మంత కాలలేదు ! మహత్తర మైన దయ్యు, సత్యమశ్రాంతము నవనీతమై యుండ దని యామహాకవి నిరూపించెను. అన్యులకు దురూహ్యమగు మానవ ప్రకృతి నాతఁడు మన కన్నులయెదుటఁ బెట్టి పున్నెము గట్టుకొనెను! షేక్సిపియరు షేక్సిపియరెట్లు కాఁజాలెను? ఈమైహిమ, యాతని కేలయుండురా? కన్నీరు జాలువార్చుచుఁ గఠోరములై భయదములైన సత్యముల నాతఁడు పేర్కొని మానవసంఘమందు, పైశాచికనృత్య మొనరించు కలుగాకులను ముంగలఁబెట్టి కలమాన్నమును భుజించి కండలు పెంచి నిర్లక్ష్య నిర్లజ్జ జీవనములు గడపువారి కనుఁబొరల నాయుహానీయుఁడు చీల్చివైచెను ! దౌష్ట్యమం దాఱితేఱిన నరాధములు ముక్తులు కాఁజాల రని యాతఁడు నిరూపించెను. (Work of Nemesis) సంహారమునందలి ఘోరారిష్టములకు లోకులు నిరుత్సాహులు కాకుండుటకై మహత్తర మగుతత్త్వము నాతఁడు తనకడపటిరచనాజీవనమున (The fourth period of his dramatic career) జూపెను ! సర్వస్వమును గోలుపడి, దుహితను గూడి నిర్మానుష్యద్వీపమునఁ బడియుండి భయంకరఝంఝానిలమం దల్లాడిన ప్రాస్పెరో, (Vid : The Tempest) తుదకు జగదీశునికరుణపెంపున హృదయశాంతి నంది జీవనరహస్యమును గుర్తించి నిజముక్తిని బడసెను. ఈముదుసలిజీవనమున నొక యద్భుతసత్యమును జూపి ప్రపంచమునందలి ప్రజలనందఱిని మంత్రముగ్ధులఁ గావించిన తనకలమునకు (Shakespeare's Pen and Prospero's magic wand are one, critics say) విశ్రాంతి యొసఁగి షేక్సిపియరు నిజపల్లెకుఁ దరలెను. షేక్సిపియరునాటకములు నేఁటికిని గ్రొత్తవై గోచరించుటకు హేతుక మవి సత్యసంఘటనాభూయిష్ఠములై ప్రకృతిహృదయమును బ్రతిఫలించునవియై, యుండుటే- (The myriad minded Shakespeare held up the mirror to nature) మానవులెన్నఁడును గని, విని, యెఱుఁగని మహాద్భుత ప్రజ్ఞను జూపి కవిసార్వభౌములకు సార్వభౌముఁడై మనుష్యులం దనిమిషుఁడై వఱలిన యీమహాత్ముఁడు చేసిన యనన్యసామాన్య భాషాసేవ, సంఘసేవలే యీతనికిని మానవులందుఁ బల్వురకును ముక్తి నొసఁగినవి.

ప్రజాకంటకుఁ డగు ఛార్లెసు కెదురుగ ఏపుల చమూ సమూహమును నిలువం బెట్టినది మిల్టను కవికలము ! క్రాంవెల్ ఖడ్గము క్రాంవెల్ తోనే శిథిలమై

నది! మిల్టన్‌కలము పంచభూతములను మించిన ప్రజ్ఞకలిఁగి, చిరమైయున్నది! దేశారిష్టము నెఱిఁగి, యిటలీనుండి, పర్వెత్తి సంఘసేవకును దేశసేవకును నాతఁడు తొడరెను! తనకంటె నొరులకల్యాణము మహత్తరమైనదని యోజించి కనులను సేవాతత్పరత కర్పణ మొనరించెను. తనక్రియ భగవత్ప్రేరితమైనదనియు జగదీశుని కింకరుఁడై తాను జగతి కంపఁబడెననియు కనులులేమి కాళ్సేతులను బరిచర్యకై ప్రయోగింపకున్నను నొకచో నిలిచి సారస్వతప్రజ్ఞను జూపుచు దాఁజేయుసేవయే భగవంతునకు ముదావహమై యుండుననియు స్పష్టవాక్కుల నాకవిసింహుఁడు (Vide: "On His Blindness"; "Milton's sonnet to Syrack Skinner" and "On his arriving at the age of twenty-three.)" పల్కెను. పతితుఁడైన మానవుఁడు జగదీశునికరుణపెంపునఁ బునరుద్ధారణ మందు నని (Vide: Paradise Regained) తెలిపి, సారస్వతసేవయందే మహోన్నతస్థితినంది (Vide: Wordsworth's "London 1802") మిల్టన్ నిజముక్తిని బడసెను. ఫ్రాన్సుసీమస్థులకు స్వాతంత్ర్యకటుత్వమును బోధించి ఆత్మగౌరవమందిరము దెస వారిని బురికొల్పినవి వాల్టేర్, రూసోలమేటికలములు. రష్యాయం దాధ్యాత్మికభావప్రవంతిని దొలుకాడించినది టాల్‌స్టాయ్‌కలము. మనుజుని సర్వతోముఖజీవనమున నద్భుత మగు నాధ్యాత్మికశక్తి తేజరిల్లెనని తెలిపి ఆంగ్లసంఘమునకును, మానవసంఘమునకును, సాహిత్యపథమున నెంతేని సేవసలిపి, రస్కిన్ మహాశయుఁడు తరించెను.

భావశక్తి యద్భుతమైనది. అగ్నికంటెఁ దేజవంతమై, యదియగ్నివలె బుగ్గికాఁజాలదు. భావము లేకున్న భౌతికప్రపంచము గాని, ఆధ్యాత్మికప్రపంచము గాని లేదు. మానసమున నొకమాఱు తళ్కొత్తిన తలఁపు నేఁడుగాకున్న ఱేపైనను మహాద్భుత మగుప్రపంచమును బుట్టించును. భావములేనిక్రియ, ఉద్దేశములేనియుద్యమము, మతిమాలినమాట, నగుఁబాటును నుపద్రవమును నాపాదించును. కవి, భావమయుము. ఆతనిసూక్ష్మదృష్టినుండి సృష్టియం దెట్టి దృశ్యముఁ గాని, సంఘజీవనమం దెట్టి సంఘటనముఁ గాని తప్పఁజాలదు! ఆతనిగమనమునకుఁ గాలస్థలపరిమితులు లేవు! తుషారబిందువునందును, పుష్పకేసరమందును, ఉడుగర్భమందును, మరీచికాంతియందును, గలజగదీశుని సౌందర్యమును మోచుకొని, తనరచనలందు కవి గుమ్మరించును! కవి చేయఁజాలుసేవ మఱియేమానవమాత్రునకు సాధ్యముకాదు! సృష్టికర్త కాతఁ డెందును దీసిపోఁడు.

ఆంధ్రవాఙ్మయమున నవలంబింపఁదగిన నూతనగద్యరీతులు.

(పాగి వేంకటనగసింహముగారు, ఎం. ఏ, రాజమహేంద్రవరము.)

రసాత్మకమైనవాక్యము గాని మహావాక్యము గాని కావ్య మనఁబడును. అట్టికావ్యము ఛందోబద్ధమైనచో, అనఁగా గణయతిప్రాసలతోఁగూడిన పాదములు గలదగుచోఁ బద్యకవిత్వ మనియు, సామాన్యవాక్యధోరణిని రచింపఁబడినచో గద్యకవిత్వ మనియు ననఁబడును. కావ్యములు పూర్వమునుండి తఱచుగఁ బద్యాత్మకము లగుటవలన గద్యగ్రంథములు కావ్యములు కా వని కొందఱు సంశయింతురు కాని సహృదయులకు బ్రహ్మానందసబ్రహ్మచారియగు రసమును గూర్చుట మాత్రమే కావ్యధర్మము గాన, పైసంశయము నిలువఁజాలదు. రసోద్బోధకములగుగద్యగ్రంథములు పెక్కులు సంస్కృతభాషయందును దదితరభాషలయందును గానవచ్చుచున్నవి.

దురదృష్టవశమునఁ బూర్వరచితము లగుగద్యగ్రంథము లాంధ్రమున గోచరించుటలేదు. మధురనాయకులపరిపాలనము, అనఁగా, సుమారు 17 వ శతాబ్దము మొదలుకొని వ్రాయఁబడిన గద్యగ్రంథములలోఁ గొన్ని యిప్పుడు కాన్పించుచున్నవి. కలువే వీరరాజకృత వచనభారతము కృష్ణప్పనాయకవిరచితజైమినిభారతము మొదలగుగ్రంథములు ముద్రణసౌభాగ్యమును గూడఁ బొందినవి. ఇట్టివచనగ్రంథములు నన్నయాదులకాలమునందు లే వని చెప్పుట సాహసము. ఉండియుఁ బద్యగ్రంథములయంత రసవత్తరములైనవి కాకపోవుట చేతనో వాఙ్మయవిలేఖకులకు వానియం దహూయ యుంకుటచేతనో యవి యంతరించినవి. ఇఁక నప్పటిగద్యము భారతాదులయందును శాసనములయందును గానవచ్చుచున్నది. భారతమునందు రాజులపేళ్లును దీర్థములపేళ్లును వివరించుటకును దదితరసందర్భములయందు నావశ్యకత ననుసరించి యు గద్యములు గలవు. ఇవి సామాన్యముగ రసములేనిపట్టులు. మఱియు శాసనములు పామరులుగూడ గ్రహించుట కనువగు భాషలో వ్రాయఁబడియుండుటచేతను వానిలో మనుష్యులనామములు సరిహద్దులనామములు ప్రధానమగుటచేతను వానికిఁ గావ్యావస్థితి లే దనవచ్చును. వానిలో నచ్చటచ్చట దాతలనుగూర్చి

కవులు పద్యములలోఁ బ్రశంసలు చేసిరి. మొత్తముమీఁదఁ గావ్యమని చెప్పఁ గొనఁదగిన గద్యమేదియుఁ బ్రాచీనకాలమునుండి మనకు లభించియుండలేదు.

ప్రబంధయుగమునందు గద్యప్రయోజనము విస్మరింపఁబడినది. స్వతంత్రగద్యకావ్యములు కవులు వ్రాయకపోవుటయేగాక తమకావ్యములలో వ్రాసినగద్యములను గూడ జటిలముఁజేసి దురవగాహ మొనర్చిరి. భారతములో గద్యమువలన లభించిన ప్రయోజనముగూడ నిచ్చట నంతరించినది. అదృష్టవశమున మనకు లభించిన లేఖలు మొదలగునవి యప్పటిరాజకీయవిషయములను వీరచరిత్రములను జాటుచున్నవి. ఇటీవలిశతాబ్దములలో వ్రాయఁబడిన గద్యములు గూడ భాషాంతరీకరణములే గాని స్వతంత్రకావ్యములు గావు. పూర్వకాలమునుండియు గద్యరచనయందభిమానము లేకపోవుటచేతఁ గాఁబోలును మనకు లభించుగద్యము లన్నియు రాయవాచకమువలె నక్షరాస్యులు కానివారిచేత గ్రామ్యభాషయందుఁ బ్రతిపాదింపఁబడినవిగా నున్నవి.

ఇటీవల, ఆంగ్లవాఙ్మయము మన కుపకారము చేయుటచేత నైననేమి కాలపరిణామముచేత నైననేమి గద్యవాఙ్మయమునందు నూతనయుగము బయలుదేఱినది. నూతనగద్యవాఙ్మయములోఁ, జిన్నయసూరి వ్రాసిననీతిచంద్రిక మొదటిది. తదితరము లైనవివిధకావ్యముల కది మార్గదర్శక మైనది. రెంటాల వేంకటసుబ్బారావుగారు నవలలు, లేఖలు వ్రాయనారంభించిరి. ఆకాలముననే కవిజీవితములు సుమనోమనోజ్ఞము మొదలగు గ్రంథములు బయలుదేఱినవి. శ్రీ కొక్కొండ వేంకటరత్నముపంతులు మొదలగువారు తెలుఁగునఁ బత్త్రికలను గూడ స్థాపించిరి. శ్రీ వీరేశలింగముపంతులుగారు బహుళముఁగ గద్యశక్తి నవలంబించిరి. కవిజీవితములు రాజశేఖరచరిత్రమువంటి కొలఁది గ్రంథములు తప్ప మిగిలిన వన్నియు సంఘసంస్కరణమునకై వినియోగింపఁబడి కావ్యనామమున కనర్హము లయినవి. ఇట్లే మఱికొందఱుకవులును దమ గద్యములను లౌకికనీతిబోధనమునకు వినియోగించుటచే వారి గ్రంథములు గద్యవాఙ్మయమున శాశ్వతముగ నిలువవని తోఁచుచున్నది. ఇఁక భాషాంతరీకృత మైననవలలు కొన్నియు, స్వతంత్రమైన నవలలు కొన్నియు గద్యకావ్యములుగ నిలిచియున్నవి. కాని కాలప్రవాహమున వానిస్థిరత్వము కూడ నిర్ణయించుటకు వీలులేదు.

ప్రస్తుతకాలమునఁ బత్రికలమూలముననను, గ్రంథములలమూలముననను గద్యవాఙ్మయముచెల్లివిరియుచున్నది. కథలు, వ్యాసములు, గద్యరూపకములు, అనువాదములు, అనుకరణములు, నవలలు మొదలగునవి విక్కుటముగ బయలుదేఱినవి. ఆంధ్రాదిపత్రికలయందు గద్యగ్రంథరచనమున కనువగు శైలియుఁ బరిణామము చెందుచున్నది. ఈశైలితోపాటు గ్రామ్యవాదుల స్వేచ్ఛావిహారము తలచూపినది. ఇందువలన గ్రామ్యగ్రాంథికవాద మంకురించినది. ఎందఱు కవులు గలరో యన్నిరకముల భావములు పుట్టినవి. మహాకవి యిం దెవ్వరైన నున్నచో నాతనిమహోన్నతభావములను గ్రహించుటకు లోక మాతనిభాష నభ్యసించియైనను గ్రహింపవలెను కాని యీపిదపకాలములో నట్టిమహానుభావుఁ డుదయించునా యని సంశయము కలుగుచున్నది.

శైలిననుసరించి విచారించినచో నిప్పటిగద్యకావ్యములు గ్రాంథికములు గ్రామ్యములు నని రెండువిధములుగ నున్నవి.

ఇఁక గద్యగ్రంథము లేయేవిషయములను గూర్చి యెట్లువ్రాయవలెనో విచారింతము. ఈకాలమున వాడుకలోనున్న విషయములను సంస్కరించుటను గూర్చియు నూతనవిషయములను గ్రహించుటనుగూర్చియు ముచ్చటింపవలసియున్నది. గద్యరచనమునందు ముఖ్యముగ ననుసరింపవలసినది ప్రకృతి. కావ్యజీవమునకు ముఖ్యాధారము గోల్డుస్మిత్తుమహాకవి చెప్పినట్లు "ప్రకృతి ననుసరింపుము" (Follow nature) అను సిద్ధాంతమే వ్యక్తులనుగాని సంఘములనుగాని సంఘాచారములనుగాని నిందించుటయు స్తుతించుటయు గొప్పలక్షణముగాదు. ఆవ్యక్తులకును ఆసంఘములకును నంతర్గతమైనస్వభావమును నున్నదున్నట్లుగాఁ జిత్రించుట కళోపాసకునిధర్మము. అట్లు చిత్రించినప్పు డావర్ణనలు మానవసత్త్వము నుద్రేకింపఁజేసి రసానందమునకుఁ గారణములు కాఁగలవు. గద్యగ్రంథము వ్రాయునప్పుడు, ఆంధ్రకవు లీవిషయమును విస్మరించి తమప్రతిభను వ్యర్థము చేసికొనిరి. నవయుగమున శాశ్వతవాఙ్మయమును గల్పించుటలోఁ బ్రకృత్యనుసరణము విపులముగ నుండుట మొట్టమొదట గమనింపఁదగినది. ఈసూత్రము హృదయఫలకమున నాటినప్పుడే నిజమగు వాఙ్మయము వెలువడును.

కావ్యభేదములు:—పద్యమునందు వలెనే గద్యమునందును- కావ్యములు ఖండకావ్యములు నని రెండు తెగ లుండును. నేఁడుమనకు దేశకాలపరిస్థితుల ననుసరించి ఖండకావ్యము లెక్కుడుగ రుచించుచున్నవి. ఆంగ్లవాఙ్మయ

మున, అడిసన్, గోల్డుస్మిత్, లాంబు, థేకరీ ప్రభృతులు సహృదయరంజకముగ వ్యాసములను వ్రాసిరి. హృదయకవాటమును దెఱచి మృదుమధురముగ భావములను దెలుపఁజేయుట యీకవుల ప్రధానోద్దేశము. ఆంధ్రమున వ్యక్తిగతభావముల నుత్తమపురుషలో మోమోటము లేక చెప్పుకావ్యము లరుదుగ నున్నవి. ఇట్టి కావ్యరచన మవలంబించుటవలన మనము కృత్రిమత్వమునకు దూరుల మగుదుము. కావ్యమునందుఁ గవి నిమగ్నుఁడగుటకు వ్యక్తిగతకావ్యములు (Pers^nal elem^nt) సహాయము చేయును. నాటకములను, నవలలను, అనుకరించు కథలను నిర్మించుటయం దాంధ్రు లెక్కువయాసక్తిని జూపుచున్నారు. ఇది యెక్కువ ఫలవంత మగుమార్గము కాదని నాయుద్దేశము. ఈఖండకావ్యములలో వాఙ్మయమును గూర్చిన విమర్శనములు చేయుదుగాని విమర్శకుఁడు మొదటిరకపు వాఙ్మయనిర్మాత కాఁడు. కావ్యానందమును సహృదయులకుఁ బంచిపెట్టుటయందు విమర్శకుని సేవ యపారము. ఇట్లయ్యు విమర్శకావ్యము లుత్తమకావ్యములు కావనుటకు సందేహము లేదు. కావున స్వతంత్రకావ్యరచనముమిక్కిలిగ నవలంబింపఁదగినది.

ఇఁకఁ గావ్యములలో నెట్టివి వ్రాయవలెనో విచారింతము. చరిత్రాత్మకము లైనవిషయములను గద్యకావ్యములుగ నిర్మించుట యొకవిశేషము. దీనికి ఆంగ్లవాఙ్మయములో కార్లయిల్ మహాశయుఁ డాదర్శప్రాయుఁడు. ఈకావ్యలక్షణమును గొంతవఱకుఁ జెప్పెదను. మనుష్యులపేర్లు దేశనామములు తేదులతో నిండినచరిత్ర మంతమనోహరముగ నుండదు. అయినను మనపూర్వుల చరిత్రలఁ దెలిసికొనఁదలఁచి మనము వాని నెట్లో పఠింతుము. అట్లుగాక చరిత్రకావ్యమును వ్రాసినప్పు డందలి మానవులు మనకుఁ బ్రత్యక్ష మగుదురు. వారిభావములను మనము గ్రహించి వారిసుఖముల కానందించి వారికష్టములకు వగచి వీలైన సహాయము చేయఁదలఁచి యిట్లా కాలపువారమై తన్మయత్వము చెందుదుము. ఇట్టి చరిత్రములు వ్రాయునప్పుడు మనయిష్టానిష్టములను వానిలోఁ బ్రవేశపెట్టక నిష్పాక్షికముగఁ బ్రవర్తింపవలెను.

తరువాత నవలలను రచించుటయందు సంపూర్ణ మగుమార్పవసరము. హైందవాశయములకు భిన్నముగఁ బ్రవర్తించి లోకుల మనస్సులను జీకాకుపఱుచు నపరాధపరిశోధకనవలలు తదితరము లగు కష్టాంతము లైన కథలు విసర్జింపవలసియున్నది. నవలలలో నాంధ్రత్వమును వ్యక్తీకరించునవియు, ఆంధ్ర

సంఘమును జిత్రించునవియు మిక్కిలి తక్కువగ నున్నవి. కవి యాంధ్రలౌకికజీవనమునందు నిమగ్నుఁడై ఆంధ్రసంఘమును సంపూర్ణముగ సహజవర్ణములతోఁ జిత్రింపవలెను. ఇట్లు చిత్రించువాఁ డొక్కఁడు బయలుదేఱినను, ఆంధ్రావని తరించు ననుట కనుమానము లేదు.

లోకమునందు కవులజీవితము లత్యంతాకర్షకములుగ నుండును. ఒక్కొక కవి నిరుపేదయై అతి వికారముగ నుండి ప్రజలచేఁ బరిహసింపఁబడి యట్టి మలినావరణమునుండి తన తేజోరూపము నెట్లువ్యక్తీకరించునో విచిత్రముగ నుండును. ఒక్కొకకవి పలుకుబడి కలవాఁడై తిన నన్నమును గట్ట బట్టయు ననుభవింప ద్రవ్యమును గలిగి తన జీవితమునందు, ప్రతిభ వహించును. అతని వలన లోకమున నెట్టిమార్పు గలిగినదో, లోకమువలన నతనియం దెట్టిమార్పు గలిగినదో విచారించుట మిక్కిలి యానందముగ నుండును. శ్రీనాథుఁడును పోతనయు నీసందర్భమునకుఁ దగిన యుదాహరణములు కాఁగలరు. వారి దేశకాలపరిస్థితులను గ్రహించి వారిని గథానాయకులను జేసికొని వారి జీవనములందు నిమగ్నులమై యట్టి కవుల జీవితములను వ్రాయుట మహాభాగ్యము. మనవాఙ్మయమున నిట్టి గ్రంథములు మిక్కిలి కొంచెముగ నున్నవి.

కావ్యమందునీతి:—విశ్వశ్రేయమును బ్రతిపాదించుట కావ్యలక్షణము. కావ్యము వాచ్యముగ నీతిని బోధించుట దోష మగును. నీతి సూచిత మగుట దోషము కాదు. ఎటులైనను, అవినీతిని బోధించుట గర్హ్యము. ప్రేమను బ్రతిపాదించుకావ్యములు సకలవిధములైన ప్రేమలను బ్రతిపాదించినను గావ్యసారము నీతికి దూరాలమై యుండవలెను. నేఁటికాలమునఁ గొందఱుకవు లభినవకీచకుల నభినవరావణులను గథానాయకులనుజేసి కులటలను గావ్యనాయికలను జేసి రసాభాసము ప్రధానలక్షణముగఁ గల కావ్యములను నిర్మించుచున్నారు. ఇట్టికావ్యములను జేర్కొనక వానిని గర్హించుపని సహృదయులకు వదలివేయుచున్నాను. నవనాగరకతకు ఫలితముగ హైందవపరమాశయము లడుగంటుచున్నవి. వానిని పునరుద్ధరించుట యుగధర్మము గావున గద్యకవులు దోషపూరిత మగు నగరజీవనమును హైందవప్రకృతివర్ణనలతోఁ బునరుజ్జీవింపఁ జేయవలసి యున్నది. ఈసందర్భమునఁ గావ్యమునకు నిష్కల్మష హృదయు లగు గ్రామవాసులు పాత్రములును నిర్మలవనసీమలు స్థానములు నగుట మంచిది. ఇంకను పుతకావ్యములు డైరీలు లేఖలు సంభాషణములు

మొదలగునవి గూడ గద్యమునందు వ్రాయఁదగియున్నవి. ముఖ్యముగ హాస్య కావ్యములసంగతి యాలోచింపవలెను.

హాస్యలక్షణము:—అసమతుకాని పరిస్థితులను సమముగాని గుణములను నొక్కచోఁ బ్రదర్శించినప్పుడు హాస్య ముత్పత్తిల్లును.

హాస్యము వ్యక్తిదూషణపరమైనచో నది ద్వేషమునకుఁ గారణమగును. సామాన్య ధర్మములను బ్రదర్శించి నప్పుడే హాస్యమునకు శాశ్వతత్వము చేకూరును. శ్రీవీరేశలింగముగారు ప్రభృతులహాస్యములు దూషణప్రాయము లైనవి. కన్యాశుల్కములో నున్న కావ్యలక్షణము వానిలో లేదు. పాత్రోచిత భాష నాటకములయందు వాడుట యుచితము. జగ్గకవిరచిత మైన చంద్ర రేఖావిలాపమును దిలకించినచో గ్రాంథిక భాషయందుఁ గూడ హాస్యమును జక్కగఁ బ్రదర్శింపవచ్చు ననుట స్పష్ట మగుచున్నది.

పైఁజెప్పినట్లు గద్యమునందు నూతనరీతుల నవలంబింపనిచోఁ, బ్రపంచ వాఙ్మయమునం దాంధ్రభాషకుండఁదగిన మహోన్నతస్థానము లభించుటకష్టము.

గ్రంథస్వీకారము.

(1) మన్వంతరములు—కాకినాడ నాట్యకళావిజ్ఞానమండలి చతుర్థకుసుమము. విజ్ఞానచంద్రికాపరిషత్తువారిచే రెండుబంగారుపతకములు నూఱురూపాయలును బహుమానము పొందిన శ్రీమతి డాల్తాబాదు హనుమాయమ్మగారిచే రచియింపఁబడినది. భాగవతము, విష్ణుపురాణము, మార్కండేయపురాణము, బ్రహ్మాండపురాణము మొదలైనవి పరిశీలించి యీయమ్మగారు మనుష్యకాలము, దేవకాలము, యుగప్రమాణము, మనువులు, వారుచేయుపనులు, ప్రళయములు, లోకవిమర్శనము, లోకములోకమునకుఁ గలదూరము, లోకవాసులవివరము, మొదలగునవి పటములతోఁ గూడఁ జూపియున్నారు. పదునాల్గుమన్వంతరములు నందలివిశేషములు సంగ్రహముగాఁ జర్చించినారు. పైపురాణములన్నియుఁ జదువకుండ సాధారణముగా స్త్రీలు నల్పజ్ఞానముగలపురుషులు మనువులు కాలము తత్తద్విశేషములు తెలిసికొనుటకు సులువుగా నున్న యీగ్రంథము 71 పుటలు క్రౌనుసైజుది, వెల రు 0-12-0 విషయము, శైలి కొంత మచ్చుచూడుఁడు.

"మను వనఁగా నొకపదవి. ఆపదవికి వచ్చువాఁడు మనువు, మనుపదవికి వచ్చువారు మహాతపస్సంపన్నులు క్రమవృద్ధిం జెందినవారు. అట్టివారలే యాపదవికి నర్హులు. మనస్సుకలవారు మానవులు, మానవుల కాదిపురుషుఁడు మనువు. మానవులందఱు వానిసంతతివారే. మానవజాతిని సృజించి చెడకుండ వృద్ధిచేయువాఁడు మనువే, మానసాభివృద్ధికి శరీరసౌందర్యాభివృద్ధికిఁ దగినచట్టముల ధర్మముల నియమించి ప్రజలఁ బరిపాలించుట మనువుపని—"

(2) భారతనీతులు—కొల్లాపురము స్నేహలతాకవితాసంఘములోని సభ్యురాలగు వాజపేయయాజుల మహాలక్ష్మిగారు సంగ్రహించినవి. ఇందు భారతమహిమ, జ్ఞానము, పాడి, ఓర్పు, సుతుఁడు, సత్యము- ఇట్లని కొన్నివిషయములకు నూఱుపద్యము లేఱి ప్రకటింపఁబడినవి. చివరఁ గఠినపదములకుఁ డిప్పణి చేర్పఁబడినది—

"సారము లేని సంసరణసంగతిఁ గాలముఁ బుచ్చఁ లోక వి
స్తారకథాసుధామధుర సారముఁ జిల్కెడు భారతంబులో
నేరితిఁ గొన్ని నీతులను నేర్పడునట్లు జగద్ధితంబుగా
నేరుపుచాలకున్న జననీ నిరసింపకుమమ్మ శాంకరీ".

అని ప్రార్థించి ప్రారంభించిన యీమహాలక్ష్మిగారియత్నము కొనియాడఁదగినది. ఈదినములలో భారతముం జదువఁగోరువారు పురుషులే యరుదు, అట్టిచో నీయమ్మగారు శ్రద్ధతోఁ జదివి నీతుల నేర్చి కూర్చుట పొగడఁదగినది.

స్నేహలతాకవితాసంఘములో నిట్టివా రుండఁబట్టి దానికివన్నె రాఁగలదు. ఈమె కవనముగూడఁ బ్రార్థనపద్యముంబట్టి చూడఁ జక్కనగా నగపడుచున్నది. స్వతంత్రముగాఁ గొన్ని నీతిపద్యములను రచింపఁ జూడఁ గోరుచున్నారము. వెల ౪ అ.

(3) శ్రీకేశవశతకము — బ్ర॥ పెద్దాడ రామలింగశర్మగారు రచియించినది. కాకినాడ జగన్నాథపురనివాసులు పరమశ్రీరామభక్తులు మ॥ శ్రీబల్లమంగపతిదాసునాయఁడుగారి ద్రవ్యసహాయమున నిది ముద్రింపఁబడినది. పద్యములు భక్తిరసపూరితములుగను, నిర్దుష్టముగ నున్నవి. పదములు మృదుమధురముగా నున్నవి, శైలికి—

చ. "ఒకమరుజుండు కొంతవఱ కున్నతశైలముపైఁకిఁ బ్రాఁకి క్రిం
దికిఁ జనుదారిఁ గానమికి దీనత నందెడిరీతి నక్కటా
చకచక నిన్నుఁ బొందఁదగు సాధనమౌ నరజన్మమెత్తి ముం
దుకుఁ జనలేక యుంటినిఁకఁ ద్రోవను జూపఁగదయ్య కేశవా"
"నరకమునందుఁ ద్రోసినను నాకమునందు వసింపఁ జేసినన్
సురుచిరభోగమిచ్చినను శుష్కదరిద్రునిగా నొనర్చినన్
వెఱపును బొంద దేనికిని విశ్వమయాత్మక నీదుపాదత
త్పరత నశించునేని కడు దైన్యమునొందెద నమ్ము కేశవా"

"తావకపీఠము దివ్యఛత్రమై" 46 పద్యము "కైకొనిభూతప్రపంచమంతటన్" ౯౫ పద్యము, ఇట్టి స్వల్పాభిప్రాయభేదములతోడి పదములు ప్రయోగింపఁబడినవి. దీని వెల రు 0—0—6.

(4) మహాభారతచరిత్రము- బ్ర॥ పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే రచియింపఁబడినది. ఇది రెండవకూర్పు. మొదటికూర్పు పొత్తము 237 పుటలు. ఈరెండవకూర్పు 346 పుటలు. గ్రంథము విస్తరింపఁబడినది. దుశ్శాసనాది దుష్టచతుష్టయము, పరిక్షిత్తు, తక్షకుఁడు, జనమేజయుఁడు, శతానీకుఁడు, యాజ్ఞవల్క్యుఁడు, అశ్వమేధజుఁడు ననువీరలచరిత్రము నూత్నముగఁ జేర్పఁబడినది. ఇందుఁ బదునాల్గుపుటలయుపోద్ఘాతము 18 పుటల యింగ్లీషు మహాభారతచరిత్రమును గలదు. మొదటికూర్పులోకంటె నిందు విశేషాంశములు చేర్పఁబడినవి. చారిత్రకదృష్టిం జూచువారి కిందనేక భారతకాల విశేషములు తెలియఁగలవు. భారతకాల భరతఖండపు పటముగలదు. దీనిపై కట్టమంచి రామలింగారెడ్డిగారు, ఎం. ఏ. 2 హిందూపత్రిక. 3 సర్. రాధాకృష్ణగారు, 4 పండిత సీతానాథతత్త్వభూషణులు మున్నగువారు మంచియభిప్రాయముల నిచ్చియున్నారు. దీనివెల రు 1-12-0 పిఠాపురములోని కౌండిన్యనిలయమున నీగ్రంథము దొరకును.

శ్రీరస్తు.

సీతారామచరిత్రము.

ప్రథమాశ్వాసము.

—కృత్యాది.—

శా. శ్రీలక్ష్మీరమణాదిదేవగణసంసేవ్యుండు శ్రీకృష్ణభూ
పాలాధీశ్వరమానసాబ్జనలినీబంధుండు శైలేంద్రపు
త్రీలోలాత్ముఁడు మాత్స్యపట్టణపద శ్రీభీమలింగేశుఁ డే
వేళ న్నమ్ముఁ గృపాకటాక్షములచే వీక్షించి రక్షించుతన్. ౧

సీ. ఏమానినీమణి హిమవన్నగాధిరాడ్గర్భదుగ్ధాంభోధికౌస్తుభంబు
ఏవధూతిలకంబు హేమాద్రికోదండకలితదేహార్ధసంగ్రహణచతుర
మేతరుణ్యవతంస మింద్రాదిదేవతాపూజితమృదుపదాంభోజయుగళ
మేసతీజనమౌళి యిందిరాభారతీసుందరీసన్నుతశుభచరిత్ర
యట్టిజగదంబ భక్తలోకావలంబ, యధరజితబింబ నిజయశోహాసితకంబ
సద్గుణకదంబ శైలచంచన్నితంబ, కరుణచేఁ గోర్కులొనఁగూర్చుఁగాతమాకు.

ఉ. పాయనికూర్మిఁ దస్గదియుపద్మను గన్గొని నిన్నుఁ దల్లిత
ల్లీయని పిల్వ నన్న నగరే బుధు లంచును బల్కి మామమా
మా యని నిన్నుఁ బిల్వ నను మాన్యులు నవ్వరె యంచు వెండియున్
జాయ వచింప వించు నగుశౌరి యొసంగుత మా కభీష్టముల్. ౩

ఉ. ఇందిర కేశపాశవిజితేంద్రశిలాతిమిరౌఘవారిదేం
దిందిర సుందరాస్యసముదీర్ణవిభావరిభూతపూర్ణిమా
చందిర సన్మరందఘనసారసమందిర వేడ్కమీఱ మ
న్మందిరమందు నెల్లపుడు మానుగ నాట్యము సేయుఁగావుతన్. ౪

ఉ. తామరసాసనంబున సదా వనితాయుతుఁడై వసించి సు
త్రామముఖామరు ల్మునివితానముఁ దన్గొలువంగ ధర్మము
ల్నామముతోడఁ జెప్పుచు స్వశక్తి జగంబులఁ బ్రోచుచున్నయ
త్తామరచూలి సత్కృప నుదారతరాయువు మాకు నీవుతన్. ౫

మ. పతిసామేన భవానియు న్వరునుకో భాగంబున న్లక్ష్మి యే
కత నున్నా రటు లుండ నాకుఁ దగ దేకత్వం బ దెం తం చొగిం
జతురాకారత నల్వమోములను పంచాస్యంబుగావించువా
క్సతి మాకెప్పుడు మంజులోక్తిరచనాచాతుర్య మిచ్చుం గృపన్. ౬

క. అగజాత్మజుండ నా కే,నుఁగు మొగ మెటు లబ్బెనో యనుచుఁ దనమదిలో
నగువిస్మయంబుకతన, న్నగుగణపతి యిచ్చు మా కనంతశుభంబుల్. ౭

క. అవిరళభక్తిన్ మ్రొక్కెద, భువనత్రయరక్షణైకపుణ్యాత్ములకున్
రవిశశికుజబుధగురుకవి,రవిజులకు న్రాహుకేతులకు సుమతులకున్. ౮

ఉ. సంతస మొప్ప రామపదసారసము ల్మదిలోననిల్పి దు
ర్దాంతభుజాబలప్రథిమ దానవకోటులఁ ద్రుంచి జానకీ
కాంతునిచేత సన్నుతులు గైకొని కీర్తుల మించినట్టి ధీ
మంతు ననంతు శాంతు హనుమంతు భజింతు నుతింతు నెంతయున్. ౯

క. సంతుష్టచిత్తుఁడై యు,శ్రాంతము శ్రీకాంతుఁ గొల్చి సదసద్విజ్ఞా
నాంతర్యుఁ డైన కృతనా,గాంతు గరుత్మంతు దాంతు నాత్మ నుతింతున్.

శా. సారోదారగభీరవాగ్జితసురాచార్యు న్సుధాహారనీ
హారక్షీరశశితారపారదసురాశాంచద్యశోరాజితు
న్గౌరీనాథపదాబ్జదీతను లసత్తందర్పవంశాంబుధీ
ట్తారాపాలుని మద్గురుం దలఁతు సీతారామవిద్వన్మణిన్. ౧౧

ఉ. పావనవంశజాతనరపాలసభాంతరపూజ్యపూర్ణవి
ద్యావినయాదిసద్గుణవితానవిరాజితభూరికీర్తిఁ బ
ద్మావరపాదభక్తిరతు మద్గురుశేఖరు నీశ్వరోపమున్
దేవులపల్లి తమ్మయసుధీమణిఁ గొల్తు నభీష్టసిద్ధికిన్. ౧౨

ఉ. మానుగ సన్నుతింతు బుధమాన్యచరిత్రుని మద్గురూత్తము
న్మానితవేదశాస్త్రబహుమార్గవిదు న్సుగుణాభిరాము నై
ఘానపవర్యు విష్ణుపదకంజరతాత్ము వికుంఠమందిరా
సీనుని వాడపల్లికులసింధుసుధాంశు ననంతదీక్షితున్. ౧3

సీ. అనవద్యహారితగోత్రా బుధిద్విజరాజు శరభరాజాఖ్యుఁ డేచతురుతాత
సకలవిద్యామృతాస్వాదనాభిజ్ఞుండు వేంకయామాత్యుఁ డేవిభునితండ్రి
సద్గుణమణిగణాంచద్యశోధనుఁడు రామయ్య యేధీరుని యవరజుండు
ఘనతరసూర్యప్రకాశాహ్వయంబుచే నమరు నేనేధన్యునాత్మజుండ

ననఘమతి జోగమాంబ యేఘనునితల్లి, యమలచారిత్రసీత యేయధిపుకత్ని
యట్టి మంత్రిప్రెగడవంశజాగ్రగణ్యు, శరభరాజాభిధాను మజ్జనకుఁదలఁతు.

క. ప్రవిమలభక్తి నుతింతు, న్రవిసన్నిభతేజు శరభరాజసమాఖ్యుం
గవితామహత్త్వజితభా,రవికవి మజ్జనకు శరభరాజసమాఖ్యున్. ౧౭

సీ. విపులతపశ్శ్రీజితపినాకి వాల్మీకి వరకవిస్వాంతనివాసు వ్యాసుఁ
గోవిదస్తుతపవిత్రావతారు మయూరు హరకృపాలబ్ధకళ్యాణు బాణు
నిఖిలకళావాదనిర్నిద్రు శివభద్రు ఘటికశబ్దోల్లాసుఁ గాళిదాసుఁ
బ్రతివాదిజయసముద్ధతభావు జయదేవు హరిభక్తిదూరీకృతాఘు మాఘు
సరససాహిత్యగాథాప్రచారుఁ జోరు, మానితఖ్యాతవిద్వత్సమాజు భోజు
మఱియు భారవిభవభూతి [illegible]ది,కవివరుల నెంతు నత్యంతకౌతుకమున.

సీ. భారతీపతిసన్నిభప్రజ్ఞు నన్నయభట్టు ధీరసన్నుతచర్యుఁ దిక్కనార్యు
సన్మతివిజితభాషానాథు శ్రీనాథు హితవచనోద్దాము నెఱ్ఱనాముఁ
బటుయశోజితచంద్రు భాస్కరవిబుధేంద్రుఁ బృథుభక్తితోషితభీము భీముఁ
బూజితహరిభృత్యుఁ బోతనాఖ్యామాత్యు రంజితామితసాధు రంగనాథు
రాజదఖిలాగమాత్మజ్ఞు రామభద్రు, రమ్యసద్గుణరత్నాభిరాము సోము
మఱియునాంధ్రకవిత్వసన్మాన్యులైన, ఘనులవినుతింతు సత్కావ్యఘటనకొఱకు.

క. అడిదమువంశాంబుధిచం,ద్రుఁడు బహువిధసత్కళావిదుఁడు శివపదభ
క్తుఁడు ఘనుఁడితఁడనఁబుకమిం, గడుమన్ననఁగన్న సూరకవివరుఁదలఁతున్

గీ. కూచిమంచికులాంభోధికుముదబంధుఁ
డగుచుఁ గృతులెల్లశివకేశవార్పితములు
చేసి వెలసిన పరసుఖాక్షీణకాముఁ
దిమ్మకవిసార్వభౌము నుతింతు వేడ్క. ౧౯

క. లంకావిజయం బనుకృతిఁ, బంకజనేత్రుఁ డగు గోపబాలున కిడి స
ర్వాంకమయశుఁ డగుసుగుణా,లంకారుం బిండిప్రోలిలక్ష్మణుఁ గొల్తున్. ౨౦

సీ. ఏమహాత్మునితాత యీశ్వరారాధనప్రముదితస్వాంతుండు బసవరాజు
ఏగుణాధికుతండ్రి హిమశైలకైలాససురుచిరస్థిరకీర్తి జోగిరాజు
ఏసుధీమణియన్న భాసురాత్మజ్ఞానపటుమనీషాశాలి బసవరాజు
ఏధన్యుమాముం డనేకబాంధవజనస్తుత్యసద్గుణవార్ధి జోగిరాజు
అట్టి విస్సాప్రెగడసత్కులాంబురాశి
సోము సుకవిత్వధారాభిరాము నాకు

మేనమామయు మామయునై మెఱయు వాని
నధిపకృతసఖ్యుఁ గామరాజాఖ్యుఁ దలఁతు. ౧౦

క. విన్నాప్రెగడకులీను య,శస్సాగరు వివిధశబ్దశాస్త్రజ్ఞానాం
తస్సారుఁ గుకవినికరత,మస్సూర్యుం గామరాజమంత్రి నుతింతున్. ౧౨

క కాకవినామము తమకుం, గాకములకుఁ గలుగుకతనఁ గాకులగతి న
స్తోకధ్వను లొనరించుచుఁ, గైకొనుకుకవులకు సుకవి భయపడవలదే. ౧౩

వ. అని సకలదేవతాప్రార్థనంబును గురుపరంపరాభిభజనంబును పితృస్తోత్రం
బును సుకవిజనవందనంబును గుకవినిందనంబునుం గావించి యే నొక్క పురా
తన పుణ్యశ్లోక చరిత్రంబు బుధాదరణపాత్రంబుగా రచియింప నుద్యోగించి
కుతూహలాయత్తచిత్తుండనై యున్న సమయంబున— ౧౪

సీ. ఏరాజమణితాత హారనీహారభాస్వరకీర్తి కృష్ణభూవల్లభుండు
ఏమహీశ్వరుతండ్రి యిష్టభోగసురప్రభుండు జగన్నాథభూవరుండు
ఏధీరవరుతల్లి సాధుతాజితసతీరమణీలలామ జోగమణిదేవి
యేమహాత్మునియన్న లిందూపములు లింగభూపాలహరిహరభూపవర్యు
లతఁడు పరమేశ్వరలసత్పదాంబుజాళి, పరివృతాహీనవిద్వన్నృపాలపాళి
యరినరేడ్గిరిదంభోళి యాప్తవదన,పద్మవనహేళి కృష్ణభూపాలమౌళి. ౧౫

వ. మఱియు సకలదిగ్దేశ మాన్యరాజన్యవినుతచరిత్రుండును, హారకర్పూరనీహా
రతారారామరాశహీరపాటీరపారద శారదాశరన్నీర దేందూపలచంద్రచంద్రి
కామృగేంద్రపుండరీకపాండు వేదండడిండీర కుండలీశ్వరాఖండలకాండకల్ప
వల్లీ మల్లికాశరసురసరిత్స్ఫురజ్జలరాశి విరాజమానహరిదంతవిశ్రాంత నిరం
తరయశోధురంధరుండును, నిజకరాంబుజాకృష్టకరవాలధారావిదారితాఖ
ర్వగర్వారాతిమండలుండును, మహనీయదానవైభవపరాభూతసురభిసంతా
నచింతామణీవారివాహరాధాతనూజుండును, మహోదారధీరతావిజితహిమ
శైలకైలాసమేరుభూధరుండును, ఘనతరగాంభీర్యవంచితచంచత్తరంగనిన
దసంచలితస్వాంతమత్స్యకచ్ఛపవ్యాళకుళీరనక్రాది జంతుసమాకీర్ణమహార్ణ
వుండును, కరుణాలవాలకటాక్షవీక్షణసంరక్షితశరణాగతదీనమానవేశ్వరుం
డును, సపరిమితభోగభాగ్యమహిమావహసితసహస్రలోచనుండును, దరణి
కిరణసంకాశప్రతాపదీపితభూనభోంతరుండును, నలనలకూబరపురందరనంద
నేందుకందర్ప సుందరాకారుండును కనకాంబరహారకేయూరకిరీటకటక కంక

ణోర్మికాద్యలంకారభూషితుండును, సంగ్రామరంగసముత్తుంగ జయభేరికారవశ్రవణ బధిరీకృతాష్టదిగ్దంతావళుండును, కరితురగస్యందనపదాతి జనాక్రాంత విశాలశాలాసమూహుండును, నఖండ లక్ష్మీవిరాజిత మత్స్యదేశాధీశ్వరుండును, మత్స్యసింహాసనాసీనుండును, శ్రీమన్మహామండలేశ్వర రాజాధిరాజ మహారాజ వీరాధివీరాది బిరుదాంకితుండును సరససంగీతసాహిత్య విద్యారహస్య విజ్ఞానసంతుష్టహృదయుండును, గాశ్యపగోత్ర పవిత్రుండును, నసాధారణ మేధావిశేషాధరిత సురగురుండును, పాడేటిపట్టాభిషిక్తుండును, వడ్డాది వంశపారావార రాకాసుధాకరుండును, మాకుగునామధేయ రాజధానీనివాసుండును, సత్యవాణీహరిశ్చంద్రుండు నునగు శ్రీకృష్ణభూపాలచంద్రుండొక్కనాఁడు ఘనసారగంధసారకస్తూరికాది వస్తుప్రశస్త గంధబంధురంబును మణిమయద్వారబంధవిలసితంబును హాటకకవాటాభిరామంబును నవనవరత్నకుట్టిమశోభితంబును గాలాగురుధూపధూమధారేయ శీతలమలయమారుతాగమనహేతువాతాయనవ్రాతాంచితంబును గవాక్షాంతరాగత నక్షత్రశంకాకర ముక్తాఫలమాలికాధార నానావర్ణవిచిత్ర పట్టాంబరవితాన విద్యోతమానంబును, శాతకుంభస్తంభోపరి విరచిత పద్మరాగమణిమయ పాంచాలికాప్రతిబింబావలంబ శుంభదాగంతుక ఖచరకామినీభ్రాంతికృద్ధగద్ధగాయమాన రుచినిచయ ముకురనికురుంబ సంస్థాపితవజ్రోపలభిత్తిరుచిరంబును వియద్ధునీగర్భసంజాతకంజాతకుట్మలశేముషీజనకకనకకలశదేదీప్యమాన శిఖరనికరంబును రజతాచలోన్నతంబును రాజ్యలక్ష్మీనివాసంబును నగు నాస్థానసౌధరాజంబునందుఁ గాణాద పాణినీయాది సకలశాస్త్రసిద్ధాంతవాదప్రావీణ్యపరాజితధర్గం బగు పండితవర్గంబును మృదుపదవిన్యాస రమణీయకవితావిశేషతోషిత బుధగురు లగుకవివరులును, నానావిధ భాషావిజ్ఞానపారగు లగుమాగధులును వినయగుణాధన్యు లగురాజన్యులును సముచితకృత్యు లగు నమాత్యులును సంగీతవిద్యావిలాసపదృశీకృత తుంబురునారదాంజనేయం బగుగాయకనికాయంబును మహామతు లగు పురోహితులును సమస్తపురాణేతిహాసాది తాత్పర్యనిర్ధారణ సమర్థవ్యవసాయం బగు పౌరాణికసముదాయంబును వ్యవహారానుగుణ గణనాలేఖనామందోహం బగు గణకసందోహంబును నాదిగాఁ గల నిఖిలనియోగంబులుఁ బరివేష్టింప మహోన్నతాసనంబున కొండపదేవేంద్రుండునుంబోలెఁ గొలువుండి సత్కావ్యప్రశంసావసరంబున.

మ. నను శ్రీశైవకృపాబ్ధిలబ్ధకవితానందామృతభ్రాజదా
నను బిల్పించి దయామరందభరదృక్నాలీకయుగ్మంబుచేఁ
గనుఁగొంచుం గడువేడ్కచే నుచితసత్కారంబు గావించి యి
ట్లనియె న్మార్దవమాధురీయుతహితార్థాంచద్వచోనైపుణిన్. ౨౭

చ. ప్రవిమలభక్తి శంభుపదపంకజపూజన మాచరింపఁగా
నవిరళశబ్దశాస్త్రముల యర్థము లొప్పఁగఁ జెప్ప నుల్లస
న్నవరసభావకావ్యరచనాపటిమ న్నృపకోటికి న్మహా
కవులకు మెచ్చు గూర్పఁగఁ బ్రకాశకవీ చతురుండ వెన్నఁగన్. ౨౮

క. కావున నిపు డొకసత్కృతి, గావింపు మటంచుఁ జెప్పఁగా వేడుక ని
న్నీవేళం బిలిపించితిఁ, గోవిదనుతసద్గుణాలి గురుమతిశాలీ. ౨౯

వ. అది యెట్లంటేని. ౩౦

గీ. ఇహపరసుఖంబు నెలమి మాకిచ్చునట్టి,భీమలింగేశ్వరునకు నర్పితముగాఁగ
జానకీనాథసుకథానిధానభవ్య,కావ్య మొనరింపు మిదిమాకుఁగడుహితంబు.

క. ఆరయ సీతారాముల, చారుచరిత్రములు దెల్పఁ జాలుట సుగుణో
దార భవత్కావ్యము సీ,తారామచరిత్ర మనఁగఁ దగు మహిలోనన్. ౩౨

క. వరకవితాధుర్య ధరా,మరవర్యా వినుము మాకు మాపూర్వులకు
న్వరదుఁ డగుభీమలింగే,శ్వరుఁ డభిమతదైవతంబు సత్యము సుమ్మీ. ౩౩

క. తతకరుణాచిత్తుఁడు పా,లితభక్తుం డైన భీమలింగేశుఁడు నీ
కృతికిఁ బతి యైన వెస నీ,మతిఁ గోరినకోర్కు లతఁడు మానుగనొసఁగున్.

చ. అనుచు హితోపదేశము మహాదర మొప్పఁగఁ జేయ వించు న
జ్జనవరమాళిఁ జూచి కడు సంతస మందుచు నిట్లు లంటి నో
మనుజవరేణ్య నీమహిమ మాదృశు లెన్నఁగ నేర్తురే భవ
ద్వినయులసద్వచోగరిమ వీనులపండువ చేసె నిత్తఱిన్. ౩౫

క. కృతి గొనుట కంటె నెక్కువ, హిత మగు నచ్యుతున కైన నీశున కైనం
గృతి యిప్పించుట యనుచు, న్మతిమంతులు వల్కుచుంద్రు మహిలో నెపుడున్.

వ. అది గావున. ౩౭

క. క్షితిప కృతి భీమలింగాం, కితముగఁ జేయింపఁ బూని కేవలకుతుకా
న్వితమతి వగునీకు మహో,న్నతసుకృతము సన్నుతింప నలువకు వశమే

ఉ. ఓమహనీయతేజ భవదుక్తి యలంఘ్యము గానఁ బండిత
స్తోమము నాత్మలోఁ గొలిచి సొంపు వహింపఁగ భీమలింగస
న్నామనగేంద్రజాపతి కనంతకృపామతి కంకితంబుగా
రామకథానిధాన మగు రమ్యకృతి న్రచియింతు నర్మిలిన్. ౩౯
క. ఆయతకృప ననుఁ గని శుభ, దాయకుఁ డగుశివుని కంకితంబుగ సుకృతిం
జేయు మని మీరు పలుకుట, భాయనునాజనక నాదుభాగ్యము గాదే.
క. అని యేను విన్నవించిన, విని యానందించుచున్న వితరణరాధే
యునిఁ గృష్ణభూపతీంద్రుని, గని సభ్యులు పల్కిరిట్లు కౌతుకమెసఁగన్. ౪౧
గీ. కృష్ణభూపాల భీమలింగేశ్వరునకు, నంకితముగాఁగఁ గృతిసేయుమనుచు నత్త
హీశ్వరునితోడ మీరానతిచ్చుటవలన, నుభయతారకమయ్యె మీయుక్తి నేఁడు.
క. ఒప్పుగ ధరలో సత్కృతు, లప్పరమేశ్వరునకే సమర్పితములుగాఁ
జెప్పించినవారలకుం, జెప్పినవారలకుఁ గల్గు శ్రేయస్సుఖముల్. ౪౩
గీ. వినినఁ జదివిన వ్రాసిన జనులయఘము
లడఁచు కావ్యంబుఁ జేయింపఁ గడఁగినాఁడ
వహహ సౌభాగ్య మెన్నంగ నలవి యగునె
కృష్ణభూపాల సమధికకీర్తిలోల. ౪౪
క. కోవిదసన్నుత విలస, త్పావనచరితుఁడవు వినయపరుఁడవు ఘనవి
ద్యావిదుఁడ వఖిలదాతవు, దైవసమానుండ వరయ ధరణీనాథా. ౪౫
క. అని సభ్యులు వినుతింప, న్మనమున ముదమొందుచున్న మహనీయచరి
త్రునిఁ గృష్ణభూపతీశ్వరుఁ, గని యిట్లాశీర్వదింపఁ గడఁగితి నెలమిన్. ౪౬
శా. శ్రీరాజాగజ నాథమస్తకలసచ్ఛీతాంశుబింబాంతరా
గారోదారమృగంబుఁ జూచి కడువేడ్క న్భర్తృహస్తోజ్జ్వల
త్సారంగప్రతిబింబ మంచుఁ దలఁపం దద్భావవిజ్ఞానమో
దారూఢి న్నగుభీమలింగఁ డిడు మీ కానందసందోహముల్. ౪౭
గీ. సద్గణార్చితుండు సారంగదైత్యారి, రాజరాజసఖుఁడు రాజమౌళి
సదయమతి ధరాత్మజాసతీనాయకుఁ, డెలమి సిరులు మీకు నిచ్చుఁగాత. ౪౮
గీ, సామజతురంగరథభటసముద యోస్తు, కాంచనాదికసద్వస్తుసంచ యోస్తు
పుత్రపౌత్రాదివైభవస్ఫూర్తి రస్తు, తే యశోస్తు మహీశ దీర్ఘాయురస్తు. ౪౯
వ. అని యిట్లనేకాశీర్వచనంబు లొనరించుచుండిన నమ్మహీనాయకశేఖరుం
డానందపులకితశరీరుండై నన్నత్యాదరంబున నవలోకించి సబహుమానం

బుగాఁ గర్పూరతాంబూల జాంబూనదాంబరాభరణ ధరణీప్రదానంబుల బహూకరించుటయు నేను సమందానందకందళితరంగితాంతరంగుండ నై కొంతతడ వుండి తదనుమతంబు వడసి యచ్చటు వెడలి నిజమందిరంబున కరుదెంచి సుఖాసీనుండ నై మదీయసంభావణశ్రవణాదరణంబునం జనుదెంచి పరివేష్టించి యున్న హితజనంబులకు నేతద్వృత్తాంతం బంతయు నెఱింగించి తాదృశప్రబంధనిర్మాణంబు గావింప సమర్థుండ నౌదునే యనిన మందహాసభాసురవదనారవిందు లై వార లి ట్లనిరి. ౧౦

క. క్షితిధరతనయేశ్వరశా,శ్వతకారుణ్యాగతాంధ్రసంస్కృతభాషా
లతమృదుపదయుతకవితా,చతురుండవు గాక నీవు సామాన్యుఁడవే. ౧౧

ఉ. నీలగళుండు సంతతము నీకు సహాయుఁడు నిక్కమారయ
న్నీలపనంబు వాక్పదము నీవు ఘనుండవు గాకయున్న వి
ద్యాలలితుండు సంభృతబుధప్రకరుం డధికుండు కృష్ణభూ
పాలవరుండు ని న్నిటు ప్రబంధము సేయుమటంచుఁ బల్కునే. ౧౨

క. అని పల్కిన నుప్పొంగుచు, వినయముతో వారి నెల్ల వీడ్కొల్పి మనో
వనజమున గిరిశు నిడికొని, ఘనభక్తి హితార్చనములు గావించి వెసన్.

గీ. కృష్ణభూపాలమణికి నభీష్టసిద్ధు, లెలమి సమకూర్చు భీమలింగేశ్వరునిఁ గృ
తీశ్వరునిఁ జేయఁగా నిశ్చయించి తత,కుతుకసంయోజితాంతరంగుండ నగుచు.

—। షష్ఠ్యంతములు ।—

క. కులశైలరాజతనయా,కలశోపమకుచవిలిప్తఘనకస్తూరీ
కలితోరుగంధబంధుర,లలితాయతవక్షునకు లలాటాక్షునకున్. ౧౩

క. తారాశరతారాచల,హారామరగోతురంగమైరావతనీ
హారశరన్నీరదనిభ,చారుశరీరునకు దురితసంహారునకున్. ౧౪

క. రాజీవగర్భనిర్జర,రాజాదిసురావళీశిరస్స్థకిరీట
భ్రాజన్మణిగణఘృణినీ,రాజితపాదునకు విపులరణమోదునకున్. ౧౫

క. వనజేక్షణరోపునకుం, గనదమృతాలాపునకు విఖండితవినమ
జ్జనసముదయతాపునకుం, గనకాచలచాపునకును ఘనరూపునకున్. ౧౬

క. కరగతసారంగునకు, న్వరవనితాకారచారువామాంగునకున్
ధరణీశతాంగునకు సు,స్థిరకరుణోత్తుంగునకును ధృతగంగునకున్. ౧౭

క. సితరుచివృషవాహునకు, న్నతమఖవేదండతుండసమబాహునకు
న్నతయోగిసమూహునకున్, ఖతలకచవ్యూహునకును గతమోహునకున్.

క. ఆకలకలమున నిలువక, యాకులులై వసిఁడిపేర యధికం బరుచుర్
లోకేశ్వరికై గుడియా,వాకిటఁ బాలుమను లోనవైచిరి మ్రుచ్చుల్.
క. ఆవసిఁడిపేరు గుడిలోఁ, దావసుఁడై నిష్ఠ నున్న ధగణీపతికం
ఠోపాంతంబునఁ దగిలెం, బాపంగారానికర్మబంధముభంగిన్. ౧౨౮
చ. తలవరు లంతలోఁ బ్రతిపదంబులు జాడలు వట్టి వచ్చుచున్
బలబలఁ దెల్లవార గుడిప్రాంతము డగ్గఱి యాతలోన ని
*శ్చలనిజగాత్రుఁడై నియమసంస్థితుఁ డౌ మతిమంతుఁ జేరి త
ద్గళమున వ్రేలుచున్న నవకాంచనమాలికఁ గాంచి యుగ్రులై. ౧౨౯
ఉ. మ్రుచ్చిలి రాచసొమ్ము లిది ముచ్చుగ నన్నియుఁ దెచ్చి మానివై
యిచ్చట నున్నఁ బోవిడుతుమే నినుఁ జెప్పుము తోడిదొంగ లిం
కిచ్చట నున్నవార లని యీడిచి చేతులు గట్టి మోఁదుచుం
దెచ్చి కడంకతో వసుమతీపతిముందటఁ బెట్టి రాతనిన్. ౧౩౦
సీ. జీవరక్షకుఁ డను నీవు జీవంబు వోనాడక చెప్పరా తోడివారి
నెక్కడనుంచితి తక్కినసొమ్ములు తెమ్మని కొట్టించి ధృతి యడంచి
యొకయుత్తరంబు నీయక యున్నఁ జంపింపఁ గడఁగియుఁ దనపేరికడిమిదలఁచి
†కోపించి కాల్సేయి గోయించి వెడలించె నాలోననొకవైశ్యుఁ డతని బ్రోవఁ
గరుణ నుడుకునూనె గాపించి వగయార్చి, కూడునీళ్లు నొసఁగి వాడుఁదేర్చి
పాటిగుడిసెయొక్కచోటఁ గట్టించి యుం, కునిచి దినమునరయుచున్నతఁడు.
క. ‡తనజన్మఫలము దప్పునె, తను వెడలినయీఁదనైనఁ దప్పదు నేఁ డీ
యనుభవమునఁ దీర్చెదనని, మనమునఁ దలపోసి యాత్మమరణంబుడిగెన్.
శా. ఆవైశ్యోత్తము ప్రోపునన్ బ్రదికి పుష్టాకారుఁడై రాత్రి నా
నావైచిత్రి ననేకరాగముల గానం బింపుగాఁ జేయఁగా
దేవస్త్రీక్రియ మేడనున్న నృపపుత్రీరత్న మాలించి కా
మావేశంబు భజించి దాది నటకుం §బ్రార్థింపఁ బుత్తెంచినన్. ౧౩౧
సీ. అది వచ్చి యాతని యాకార మీక్షించి మది రోసి క్రమ్మఱ సుదతిఁ జేరి
యిలఁగల రాజపుత్రుల నెల్ల మెచ్చక యుండి నీ విప్పు డా మొండివానిఁ

---

* శ్చలమునిచేష్టయోగమున సంస్థితు † గొంచుచు నతనికాలుంజేయు గోయించ—
కోజుచునతనికాలుంజేయి. ‡ జననఫలముదప్పునె యిూ- §బ్రార్థించి—వ్యర్థించి.

దెమ్మని పుచ్చితి కొమ్మ నీ వెఱుఁగవు నగుఁబాటు గాకున్న జగములోన
ననవుడు నమ్మక యాబాల తానభిసారికాకృతి గూఢచారి యగుచు
వచ్చి చూచి దుఃఖవహ్నిచేఁ గ్రాఁగుచుఁ, దెలివి సెడక దేహదీప్తి మెఱయు
నఱకఁబడిన పసిఁడికెఱఁగున నున్నయా, ధీరచిత్తుని జయదేవసుతుని.

క. చూచి తను మఱది పైఁబడఁ, జూచిన నాదాడి నిలిపి క్షోణీపతికి
నీచందము చెప్పి తదా,ళ్లోచితగతి నితనిఁ గూడు టొప్పుఁ గృశాంగీ.

వ. అదియునుం గాక. ౧౩౪

క. మును నీవు స్వయంవరమున, కని దాఁచిన కనకమాలికాభరణం బీ
తని మ్రుట్టి వచ్చెఁ గావున, నానరిన పతి యితఁడె కాఁగ నొప్పుం బదమా.

చ. అని మగిడించినం దిరిగి యంతిపురంబున కేగి మానకే
తనుఁ డభిమానముం దగవుఁ దాల్మియు సిగ్గు నడంచఁ దెంపునన్
జనకుని వేఁడి నీవు ననుఁ జంపినపాపము నొందువాఁడ వీ
వని శపచేసితే ననుచుఁ *బ్రార్థన యేర్పడఁ జేసి మ్రొక్కినన్. ౧౩౬

మ. అకటా పేరుచు దెంపు సొంపు నతిరమ్యాకారముం గల్గువా
నికి నే నిచ్చెద నంచు గారవముతో నిన్నుంచ నీ విల్లు వం
శకళంకం బానరించి తీవ్ర మొక నెంచం గోర వీమొండివా
నికి మోహించితి మాకుఁ జిచ్చిడితి కో నీవేల నేమేటికిన్. ౧౩౭

క. అని పదరు టిట్లు కొలుగఁ,జని సఖులును దాను వెఱపు నమయించి ప్రకా
శిని మతిమంతుని దోడ్తొని, తనమేడకుఁ †దెచ్చెఁ బ్రజలు దను నవ్వంగన్.

గీ. తెచ్చి జలకమార్చి దివ్యాంబరంబులు, గట్టనిచ్చి మంచిగంధ మలఁది
యిష్టభోజనమునఁ దుష్టి గావించి యా, కొమ్మ తన్ను నతనిసొమ్ముఁ జేసె.

వ. అంత. ౧౪౦

క. వెఱ పుడిగి యతఁడురతికళ, లెఱుకపడం బొదలుతివుట హృదయముగరఁగన్
నఱకంబడియును జవిగల, చెఱకున్ క్రియం దీపులుట్టఁ జెలువం గలసెన్.

వ. ఇట్లు కలసి సతిపతు లుండునంత. ౧౪౨

క. ఒకనాఁటిరాత్రి తేజః,ప్రకటాకృతు లిద్ద ఱనిలపథమున డిగి మే
డకు వచ్చి నిలిచి రాబా,లికపతి పానుపునుండి లేచి తలంగన్. ౧౪౩

* బ్రార్థన చేర్పడఁ జెప్పిమ్రొక్కినన్. † చేగె.

సీ. నిలిచిన వారి యుజ్జ్వల దివ్య తేజంబు చూచి దిగ్గనఁ దాను లేచి యచట
నిడ్డఱఁ గూర్చుండ నిడి యర్చనము లిచ్చి యేల విచ్చేసితి *రెవ్వ రనుచుఁ
గార్యంబు నాచేతఘటియించు విఘటించు నీ వెంతతా నెంతనిలువుమనుచుఁ
గలహంబు బుద్ధికిఁ గర్మంబునకు నైన నింద్రుండు మాన్పించియిటకుఁబుచ్చె
నీవు నిర్ణయింపు దేవేంద్రునానతిం, ద్రోవరాదు శిక్షితుండ వీవు
బుద్ధిఘనమొ కర్మము ఘనంబొ చెప్వుమా, యేను బుద్ధి గర్మమిూతఁ డనిన.

వ. అతఁడు విని బుద్ధికర్మంబుల కిట్లనియె. ౧౪౫

ఉ. ఎంతటివాఁడ నేను దివిజేంద్రునియానతి నన్నుఁగూర్చి మీ
యంతటివారువచ్చినఁ గృతార్థుఁడ నైతి ఫలానువృత్తి మీ
వంతము మీరెఱుంగరె శుభం బశుభంబును గూడి చేయుచోఁ
గొంతయుఁ గీడు లే దుభయకూటము గాదె ఫలంబు పట్టునన్. ౧౪౬

గీ. బుద్ధిదేవి నీవు పొందుగా ‡నిలువక, కర్మఫలము లెట్లు గదియు నైనఁ
దండ్రి కర్మ మీవు తనయవు మీతండ్రి, మెచ్చు డైన నీకు నేమికొఱఁత.

క. దుర్మార్గునకును బుద్ధి స,ధర్మునకును విధికృతంబు తప్పదు "బుద్ధిః
కర్మానుసారిణీ" యను, మర్మము చెప్వుదురు నీకు మఱిియొక తెరువా!

క. మును బుద్ధి ద్రోవఁజాలని, నను దృష్టాంతముగ నమర నాయకుఁ డిటకుం
బనిచె ననుఁ జూడ జగడము, పని లే దని యొడఁబడంగఁ బలికి వినతుఁ డై.

ఉ. చే టటుదప్ప లక్ష్మి నిరసించి వనంబున మానినైనచో
నాటునఁ గాలుఁ జేయిఁ జనునాపదఁ బ్రాణము తీపినుంట నీ
జోటియు వెంట వచ్చుటయుఁ జూడ నయుక్తము లైన వింక నే
పాటులఁ బెట్టఁ జూచెదవొ బాపు, విధీ! నిను మీఱ వచ్చునే. ౧౫౦

చ. అని వినమ్రోక్తిగాఁ బలికినంతనె కర్మము బుద్ధియుం గడం
కను దెరువేది మాకనుచుఁ గైకొని యొక్కటి యాచు నిర్ణయం
బునకుఁ బణంబుగాఁ గడుఁ బ్రమోదముతోఁ నమృతంబు దెచ్చి పో
సిన నతికాంతిగా నతని చేయును గాలును వచ్చెఁ జెచ్చెరన్. ౧౫౧

ఉ. ఈగతిఁ బ్రోచి వారు సన నీవల బాలిక యేగి మానపా
దాగమన ప్రకారము ప్రియంబుగఁ దండ్రికిఁ జెప్పె నాతఁడు

---

*రెవ్వరేమి, కార్యంబు నాచేత ఘటియింపఁగా మఱిఁ దలఁచి వచ్చితిరది తెలుపు మనిన.

‡నిద్వడ, నిద్వక.

న్వేగమ వచ్చి యల్లుని నవీనరతిప్రియుఁ జూచి యాత్మపు
త్రీగుణభాగ్యసంపద నుతించుచుఁ గౌఁగిటఁ *జేర్చె నాతనిన్. ౧౫౨
చ. అతనిచరిత్రముం దెలిసి యత్యనురాగముతో నతండు దా
సుతరహితుండు గానఁ దనక్షోణికి నాతని రాజుఁ జేసిన
న్నతి నతిహృష్టుఁ డౌచు మతిమంతుఁడు తత్పురి యేలుచు న్నిజ
క్షితి కరుదెంచి మంత్రికుల సేవితుఁడై సిరు లొందెఁ గావునన్. ౧౫౩
క. నీవెరవును నావెరవును, దైవగతిం గాని కొనకు దయ గలిగిన నా
త్రోవల నాడుచు నుండఁగ, నీ వర్థముప్రాపు గమ్ము హితభావమునన్. ౧౫౪
సీ. నావుడు నట్లకాఁ గావింతు నూఱడు మని వాని ననిపిన యవసరమునఁ
బరదేశు లిద్దఱు భాషించుచో నొకఁ డిల యెల్లఁ గ్రుమ్మరి యింద్రకీల
నగముపై నున్న మనస్సిద్ధి యనుదేవిఁ జూడ మైతిమి విశేషములు మనము
అష్టదిక్కుల నున్న యష్టభైరవులకు నష్టాంగరుధిరంబు లర్చనముగఁ
జేసి కంఠరక్తసిక్తంబు బలియిచ్చు, జనులకోర్కు లెల్ల శక్తి యిచ్చు
నమ్మఁడనుచు శాసనము వ్రాసియున్నది, † యచటియాత్ర సేయ నరుగ మకట.
క. అని పలుకఁగ వృత్తాంతము, విని విక్రమభూపణుండు విస్మితుఁడై వా
లును మగతనముం దోడుగఁ, జనిమె న్మనుచనిన నవ్యసాధికి నెనమై.
చ. అట చని కాంచె భూమివరుఁ డర్జునసిద్ధితపోనుకూలముం
గుటిలకిటిద్విపారిమదకుంజర సేవితసానుమూలముం
జటులగుణచ్ఛటారటితసంయమిరక్షణపుణ్యశీలముం
గటకమణిద్యుతిప్రకటకందరకూలము నింద్రకీలమున్. ౧౫౭
చ. కని గిరిమీఁద నున్న గుడికందువకుం జని యందుఁ దీర్థమ
జ్జన మొనరించి వచ్చి కొనసాగఁగ దేవికి భైరవాదికం
బునకుఁ బ్రియంబు సేయఁ దనమూర్తి వధింపను వేడ్క ఖడ్గమె
త్తినఁ గరుణాప్రసన్నయయి దేవత యాతని నడ్డపెట్టుచున్. ౧౫౮
ఉ. ఇచ్చకువచ్చినట్టివర మేమట వేఁడుము కా దనాక నీ
కిచ్చెద నన్న ‡భూమివరుఁ డీవు ననుం గరుణించితేని యే
రొయిచ్చెముఁ జూడ కాడుచును నోడుచు నిర్ధనుఁ డౌచునున్న యా
దిచ్చున కెల్లకాలము నతిద్రవిణం బొసఁగం దలంపుమా. ౧౫౯

*జేర్చెఁ జెచ్చెఁ న్. †యఁ ఁ టఁజూ డఁ బోదమ నుచు నట్లు. ‡నా కవలరేశ్వరుఁడుం గరుణించితేని.

క. అని వేఁడి యతని కర్థము, తనియఁగ నిప్పించి ప్రమదంబునఁ బురికిం
జనుదెంచె విక్రమార్కుఁడు, తనతిరుగుడు సర్వజనహితంబై నెగడన్.

ఉ. కొంచెలఁ జెర్వులన్ బయుల వెన్నెల రేగటఁ జోట నైన వం
చించక యొక్క చందమునఁ జిన్కులు మున్నడఁ బంచినట్లు వ
ర్షించు నవాంబుదంబు క్రియ జీవనకారణ మాచు లక్ష్మి ప్రా
పించిన నెల్లవారలకుఁ బెట్టినయాతఁడె దాత గావునన్. ౧౬౧

క. నీ కింత దానచతురత, లేకునికిని దీని నెక్కలే వనవుడు న
ట్లాకర్ణించి యతఁడు హిత,లోకము గొల్వంగ మగిడి లోనికిఁ జనియెన్.

శా. దుర్గానాయక మానసాంబురుహసంతోషక్రియాహంసు సం
తర్గాఢస్థితవైరిదానవవిభేదక్రీడనాప్రౌఢు స
న్మార్గారూఢమునీంద్రచింత్యనిజనామస్తోముని న్రక్షిత
స్వర్గౌకఃపతి నిందిరారమణుఁ గంసధ్వంసిఁ దార్క్ష్యధ్వజున్. ౧౬౩

శా. హస్తన్యస్తసువర్ణభూధరధనుర్జ్యావన్నగాకర్షణో
దస్తాంభోనిధికన్యకారమణబాణాగ్రానలాప్లుష్టదై
త్యస్తోమాశ్రయదుర్గనిర్గతకురంగాక్షీగణాగణ్యచ
క్షుస్తీర్ణోదకశాంతకోపదహనున్ సోమార్కవహ్నీక్షణున్. ౧౬౪

మాలిని. దురితహరచరిత్రా తోషితాత్మీయమిత్రా
పరుషజనవిదూరా భక్తరక్షావిహారా
స్థిరతరనిజకీర్తీ దేవతాచక్రవర్తీ
పురహరహరిరూపా బుద్ధసిద్ధస్వరూపా.

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలికభేకఫణీంద్ర వీరఘోట్టవి
భాళ కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాట ద్రవిళాంధ్ర
మహారాష్ట్రభూపాల రూపనూపురసుందరచరణారవింద ననదప్రోలిపుర
వరాధీశ్వర వెలనాటి పృథ్వీశ్వర రాజ్యసముద్ధరణ కొలని వెన్నయా
మాత్యపౌత్ర హారీతసగోత్ర పవిత్ర సకలసుకవిమిత్ర కసువరాజతనూజ
గోపరాజప్రణీతం బైన సింహాసనద్వాత్రింశిక యనుకావ్యంబునందు
విక్రమార్కునిదివ్యసామర్థ్యంబును సర్వదాతృత్వంబును మతిమంతోపాఖ్యా
నంబును సాహసాంకు సర్వోపకారత్వంబు నన్నది దశమాశ్వాసము.

శ్రీరస్తు.

సింహాసనద్వాత్రింశిక.

—। ఏకాదశాశ్వాసము ।—

క. శ్రీసహితకంఠభూషణ, వాసుకిఫణరత్నరుచిరవపురర్ధకృతా
*వాసనిజతోషమయు గౌ,రీసఖ్యవిహారి నిందురేఖాధారిన్. ౧

—। ఇరువదియొనిమిదవబొమ్మకథ ।—

మ. కడుభక్తి న్మదిలోన నిల్పుకొని లగ్నం బొప్పఁగాఁ గూర్చి పెం
పడర న్విప్రులు తన్నుఁ జేరి కొలువన్ హర్షానుకర్షంబు లే
ర్పడ నాభోజమహీవరుండు మఱియు న్భద్రాసనం బెక్కున
య్యెడఁ బాంచాలిక యడ్డపెట్టి మఱి సభ్యేష్టంబుగా నిట్లనున్. ౨

చ. ప్రియమున నిల్వరింపక గభీరగుణం బిటు లుజ్జగించి సం
శయ మగునుద్యమంబునకుఁ జాగిన నేల ఫలించు నీకు ను
జ్జయినినృపాలుభంగి నతిసాహసము న్సకలోపకారమున్
దయయును లేక యిచ్చటఁ బదం బిడవచ్చునె భోజభూవరా. 3

చ. అతనిగుణంబు లెట్టివని యానతి యిచ్చెదవేని నిల్చి నీ
మతి నిఁక నాదరించి వినుమా వినిపించెదఁ గొంతకొంత యు
ద్ధతపరిపంథికుంజరవిదారణసింహపరాక్రము న్నత
‡క్రతుసుఖసఖ్యు నార్తహితకారణు నెట్లు నుతింప నేరతున్. ౪

ఉ. యాచకపారిజాత మని యర్థులు దన్ను నుతింపఁ ద్యాగభో
గాచరణంబునం బరఁగి యబ్ధులు మేరగ నుర్వియెల్ల సం
కోచము లేక యేలుచు నకుంఠితవిక్రముఁ డై విదేశముల్
చూచుమనంబుతో నతఁడు జోగివిధంబున నేగి యొక్కఁడున్. ౫

గీ. గురిజపేరు లఱుతఁ గొమరారఁ ధరియించి, యడవిమొల్లలఁ గురులందుఁ జెరివి
పాఱుటాకులు మొలబాగుగాఁ గట్టి యే, తెంచు చెంచుసతులఁ గాంచి కాంచి.

క. మాకందములును రక్తా,శోకములును జంపకములు సురపొన్నలు నా
లోకించుచుఁ బ్రియపడి నరఁ,లోకేశుం డొక్క వనములోఁ దిరుగంగన్. ౬

---

* వాసవయతోషనిఁగా. † క్రతుసఖునార్తలోక.—నార్తమర్త్యహిత.

సీ. అతని ప్రతాపాగ్ని నవమానితం బైన పగిది బింబమునఁ దాపంబు వొదల
సంభోజహితుఁడు మధ్యాహ్నకాలంబున నిప్పులు వర్షించుచొప్ప దోఁప
సర్వజంతువుల కసహ్యంబుగా మహీనగము లెడఁగ నెండ నిగుడఁజేయఁ
బలుచనయ్యెను జౌటిపట్టులు వేఁడిమిఁ గసవులు మొదలారఁగమరఁజొచ్చె
విహగకులము తాము విహరించుతరువుల, శీగ కీరములను నీఁగఁదొడఁగె
వడ ఘనంబు గాఁగ వాయువు వీతేర, జగము శూన్యమైన చంద మొందె.

క. ఆవేళఁ బేదచెంచుల, కావాసం బైనపల్లె ప్రాంతంబున ఛా
యావితతము లగు *పురుగుల, క్రేవఁ బరిశ్రమము దీర్ప క్షితిపతి నిలిచెన్.

చ. అట పరదేశికు ల్నలువు రధ్వపరిశ్రమఖేదఖిన్ను లై
నిటలములందుఁ బెంజెమట †నిల్వక చెక్కులు జాఱ నొసవేఁ
గటముల రక్తకాంతి నధికంబుగ జొత్తిల దప్పి నోష్ఠసం
పుటములు వాడఁగా వగరుపుట్టఁగ వచ్చిరి వెచ్చనూర్పుచున్. ౧౦

క. వారిం గైకొని శీతల,వారిం దృష దీర్చి గారవముతోడ ఫలా
హారంబు లొసఁగి తుష్ట్యరి,హారం బొనరించి యుల్లఁల యాతముఁ దీర్చెన్.

క. సమనంతరంబ యీ కీ, క్రమమున బెట్టులయునేల ఘర్మాంతపరి
భ్రమణమున నింత పుట్టెనొ, యిమతులు వధియింపఁగడఁగి వెదుదగిలిరొకో.

క. నావుఁడు నొక్కఁడు డాతని, భావజ్ఞం డతుచు నిగులఁ బ్రబోధించి నిజం
బీవ రొకింగిరి వల్లా, నావిధ మేర్పడఁగ విను భయంకర మరయన్. ౧౩

క. ఈతల మూఁడామడలం, దాతతముగ మాల్యవంత మనుగిరి మెఱయున్
వేతాళనగర మనఁగఁ గి,రాతేశ్వరుఁ డేలుకొకపురం బున్న దటన్. ౧౪

చ. దయ యొకయింత లే దచట ధర్మము పేర్కొనరాదు ప్రాణసం
శయము విదేశి కయ్యెడ రసాలవనాంతమునందు శోణిత
ప్రియ యను నొక్కదేవత యభీష్టవిధాయిని భీషణోన్నతా
లయమున నుండుఁ గొండరికులంబున కప్పుడు నింటివేలుపై. ౧౫

ఉ. ఏము విదూరయానమున నెంతయుఁ జిక్కి యనంతరంబ వి
శ్రామపదంబు గోరుచు రసాలసుశీతలమైన దేవతా
ధామము చొచ్చి చండికకు దండనమస్కృతు లాచరించి యా
సీమనె యుంటి మొక్కవలచేరినపత్తులభంగి నజ్ఞతన్. ౧౬

---

*వృక్షవిశేషము. † నీళులు చెమటలజాఱి.

క. ఆమొక నగరము దెస న,న్యాయుకుఁ బోనీక పట్టుఁ డరికట్టుఁడు వే
డాయుఁడు మొనగట్టుం డని, కూయుచుఁ జెదుఱుతు పుట్టె గుండియ లదరన్.

చ. చందనకుంకుమార్ద్రఘనసారనవాక్షతపాత్రహస్తలై
సుందరు లొప్ప భూషణరుచుల్మెఱయ న్నవలక్ష్మి పోలిక
న్మందలు నేగుదెంచి గుడిమ్రోనలఁ దూఱుచు మమ్ముఁ గాంచి చూ
డ్కిం దయ దొంగలింపఁ బలికెం బలుకు ల్మది కింపు పుట్టఁగన్. ౧౭

చ. వెలువక యున్నవార లిట వెఱ్ఱితనం బిది గాదె కొండరుల్
చులు కొకయింత లేక *మనుజుం దమదేవత కిందు నిత్యముం
జెలు వొనరింతు రివ్వు డది †సీగి విదేశులఁ బట్టుచున్న వా
రెలుఁగఁగ జెప్పితి న్వడలి యేగుఁడు ప్రాణము వడ్డ గల్గినన్. ౧౮

చ. అనవుడు నేము నాత్మహృదయంబులు వ్రక్కిలి తల్లడింపఁ జ
య్యన వెలి కేగి వాకిట భయంకర మైనఁ దదీయపశ్చిమం
బునఁ గలకోట యెక్కి సురపొన్నలు నేవెలు నున్నతోఁటలోఁ
గనుకనిఁ దాటి వచ్చితిమి క్రమ్మఱి చూచుచు బస్మరించుచున్. ౨౦

మ. నడుమ న్నిల్వఁగనోడి యారములలోన న్మండ్ల గండ్లం బడం
బడుచు న్లేచుచు రెండుయోజనములుం బ్రాణాపదం దాఁటి కా
అడవి న్నీరము పట్టు గానక నిరాహారవ్యథం జిక్కి యి
క్కడఁ బుణ్యాత్ముని నిన్నుఁ గాంచితిమి సౌఖ్యం బయ్యె భాగ్యంబునన్. ౨౧

క. కోమొక మిఁక నీవా, కోయిల నగరంబు పొంతకుం జనవల ద
న్యాయులు వాండ్రని చెప్పుచుఁ, బోయిరి కుతుకమున జనవిభుం డిటకదలెన్

ఉ. అంతటఁ గాంచె నాతఁడు నిరంతరవర్ణఫలప్రసూనని
శ్చింతము రామపాదసరసీరుహచిహ్నవితాంతరమ్యప
ర్యంతము భూర్జపత్రలిఖితోపగతోత్సుకకిన్నరీప్రియో
దంతము పుండరీకహరిదంతదురంతము మాల్యవంతమున్. ౨౩

క. ఆపర్వతంబు చేరుచఁ, బాపాత్ములకెల్ల నునికిపట్టగుపుర మా
భూపాలుఁడు గాంచి తదీ, యోపాంతవనంబులోని కొయ్యన నేగెన్. ౨౪

సీ. అచ్చట నొకసరోజాకరంబునఁ గృతస్నానుఁడై దేవతార్చనకు నేగి
నిచ్చలుఁ గ్రొత్తయౌ నెత్తుట జొత్తిల్లు రంగంబు గల గుడి రాజుచొచ్చి

* మనుమం † జోగివిదేశులఁ-

వేల సృజింపఁ జేసితివి యేటికి నీభవమోహవార్ధిక
ల్లోలపరంపరాభ్రమణలుబ్ధునిఁ జేసి యమాలయంబునం
దోలెద వే మటంచు నిను దూఱుదు నన్గన జాలిగాదె యం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౧౮
ఫాలమున న్భవచ్చరణపద్మములం బ్రణుతించురీతులుం
గేలఁ ద్వదీయమూర్తికిని గేవల మర్చన చేయుజాడ వా
గ్జాలముల న్భవత్కథ ప్రసంగము చేసెడి నేర్పు లీవె యం, బాల. ౧౯
వేలుపుతేఁడు వేల్పు లిల వేఁడినఁ బాలనసేయవే తప
శ్శీలురు వేఁడఁ బ్రోవవె, కుచేలుఁడు వేఁడిన నేలుకోవె, పాం
చాలిని గావవే, తగ నిజాంశజు న న్నటు గావరాదె యం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా. ౨౦
శూలినిఁ బోలి నీపరమశోభననామజపంబు, నేటిరా
చూలినిఁబోలి నీదుపరిశుద్ధపదాంబుజసేవ, పావనిం
బోలి భవత్ప్రివర్తనముఁ బూనెద నన్ను ననుగ్రహింపుమం, బాల. ౨౧
ఏలెద సర్వలోకముల నేనని సత్త్వముఁబూని చక్రి వై
ప్రేలెద వేది నీబిరుదుఁ బేర్కొని చెప్పకొనంగ ధాత్రిలోఁ
జేలవమై వెలుంగు నది పెంపుకుఁదెచ్చెద నన్నుఁబ్రోవు మం, బాల. ౨౨
ఏలెడివాఁడ వీవ యని యే నిను వేఁడెద వేఁడ నెవ్వరిఁ
నేలిన నేలు నన్ను నిపు డేలితివేనియు నీదుకీర్తి యీ
నాలుగుభూములం బడియునాల్గుజగంబులఁ జెప్పకొందునం, బాల. ౨౩
ఏలఁగ నెంతవేఁడ నొక యించుక పల్కవ దెంత నిర్దయా
శీలివి యెంతకేను మొఱఁజెప్పదుఁ జెప్పని జాలిమాలి నేఁ
డాళఁగఁజాల రాఁగదవె దండనలేటికి నేలుకోవె యం, బాల. ౨౪
నీలగళుండు తామసుఁడు నీరజగర్భుఁడు రాజసుండు ది
క్పాలకు లాత్మరక్షకులుఁ బంకజనాభుఁడు వేషధారి ని
న్బోలెడి దీనరక్షకుఁడు భూమిని లేఁడని నమ్మినాఁడ నం, బాల. ౨౫
వేలుపుతేఁడు కామి, శిఖి విశ్వకృతాశి, యముండు నిర్దయా
శాలి, నరాశనుండు నికషాత్మజుఁ, డప్పతి పాశి, లొల్యుఁడా
గాలి, కుబేరుఁడర్థి, లయకర్త శివ్రుం డని నిన్భజింతు నం, బాల. ౨౬

శైలమువలెఁ ధరాసుతకుఁ జల్పిన తప్పు తృణాస్త్రభీతిచే
 సోలుచువచ్చి నీశరణుఁ జొచ్చినఁ గావవె కాకదైత్యు నా
 పోలికఁ గొంచు నీశరణు పూర్వముఁ జెందని తప్పుగావుమం, బాల. ౨౭
వలిక నొక్కశూద్రుని గ్రహించి కులాధముఁడైన విప్రుఁడే
 నీ లలితాభిధానమును నిచ్చ భజించి జితాఘుఁ డయ్యె నా
 నీలలితాభిధానమును నేను భజింతు నపాపుఁ జేయు మం, బాల. ౨౮
మాళి శిరంబున న్నెడను మాలిక యంఘ్రుల నందెలొప్ప స్త్రీ
 కేళులఁ దేలుచు న్మధురఁ గృష్ణుఁడవై విలసిల్లు నిన్ను నే
 వేళ భజింతు నేలుకొనవే కనవే యిటు వేగ రావె యం, బాల. ౨౯
నీలమువంటి వానిఁ గృపనింపెడు కన్నుల వానిఁ జందురుం
 బోలిన మోమువాని మణిభూషణము ల్విలసిల్లువాని నా
 పాలిటివాని భక్తజనపాలుని రాముని నిర్భజింతు నం
 బాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా. ౩౦
పాలికి నీవు నేను సమబాధ్యుల మంశము లొక్క బాట నీ
 పాలఁ గలుంగు మోక్షమది పాలిడు నేఁ దమపాలివాఁడ నా
 పాలిడ కుండినం దగవు పాలయి ప్రాజ్ఞులబోధఁ దీర్తు నం, బాల. ౩౧
చాలుపుగాను నీకొలకు సత్కృతు లఁ దిత్తిఁగాని యిఁతియే
 చాలును నీకుఁ సద్గతియొసంగితిఁ బ్రోచితినంచుఁ బల్లఁగాఁ
 జాల వదెంత కట్టిడివి సైఁపకయుండుట పాడిగాద యం, బాల. ౩౨
పోలిక నేను మున్ను నినుఁబోలి జనించిననాఁడు నేను ని
 న్నేలెడివాఁడ నా భటుఁడ వీవని సంజ్ఞయొనర్చి యిప్పుడీ
 మాలరికంపు కాఁపురము మాటు త్యజించితి వేలనన్ను నం, బాల. ౩౩
ఈ లవణాబ్ధిలోపలి మహిం గలవారలలోఁ దలంప నీ
 వేళకు నేనొకండ నిను వేఁడెడివాఁడను నన్నుఁ గావఁగాఁ
 జాలవు నీకు శక్తియును జాలదొ నేఁదగనో యెఱుంగ నం, బాల. ౩౪
స్త్రీలనుఁ బఁడ్లొసంగ శబరిం, బరమాన్నముఁ బెట్టుభూసుర
 స్త్రీలను, బ్రసన్నఁబయి భజింప నహల్యను నార్తిదీఱఁ బాం
 చాలినిఁ బ్రోచినావు నుతిసల్పెడి నన్నటు ప్రోవరాదె యం
 బాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా. ౩౫

సీలగు పుంగణంబులఁ గుచేలుఁడు, వారిభిభుఁడు, మర్త్యభు
గ్నాలకుఁడు, విభీషణుఁడుఁ, బావని, కుంజరనాథుఁడున్, రమా
పాలుఁడు మున్నుగాఁగలుగు భక్తులఁ బ్రోచితి వట్లు ప్రోవుమం, బాల. ౩౬
వేలు వచింపనేల పదివేల భవంబుల కొక్కమాటు నీ
శ్రీలసదంఘ్రిపద్మముల సేవయొనర్చిన ముక్తినొందఁగాఁ
జాలు నటంచుఁ గొంటి నిఁక జన్మలయంబులనొందఁజాల నం, బాల. ౩౭
సీలలితాభిధానగత నిర్మలవర్ణములెన్ని యున్ని నా
నాలుకపై లిఖించు మని నాటినఁ దజ్జపమంది సూర్యుని
బోలి వెలుంగు నిన్నుఁగని పొందెద ముక్తిసుఖంబు నిక్కమం, బాల. ౩౮
శీలము గల్గి నిన్నది భజించెద ముక్తిమూలి యన్యులం
బాలన సేయుమంచిరఁడు పారముమాలిన భక్తి చాల గీ
మాలెఁ బరానుకూలి కొలుమాలినవాఁడని చూడకేలు మం, బాల. ౩౯
ఆలనసేయు మేను శరణందెదఁ గైకొనుమన్న మాటలున్
ఆలన సేయునీకు భవమంటకు ధన్యుఁడవన్న గోష్ఠులం
బాలనసేయు నీ వధిక భాగ్యయుతుండవు గమ్మటంచునం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా. ౪౦
చాలుపుగా దరిద్రమున సంకటపాటుల నొంది భక్తి నీ
పాలికి వచ్చినం బరమభాగ్యుఁజేయు కుచేలురీతి న
న్నేలుము నీకు మ్రొక్కెదను నిమ్ము శుభం బశుభంబు బాపుమం, బాల. ౪౧
వ్రేలెడి హారముల్ రుచులనెల్లు కిరీటముఁ బూర్ణచంద్రుని
బోలు ముఖంబు తీరయిన బొమ్మలు తమ్ములఁగేరు కన్నులున్
సేలగు పట్టుచీర విలసిల్లెకు నీచెలువంబుఁజూపు మం, బాల. ౪౨
కాలసమీరము న్విసరఁ గానలనున్న సమస్తపాలము
ల్గాలినపోల్కి నీదుకృప కొంచెము నాపయినుంచితేని యుం
గూలును నాదు పూర్వకృత ఘోరమహాఘములంచు నెంతునం, బాల. ౪౩
చాలినభక్తి నోసుగుణశాలి సుమాక్షతగంధమల్లికా
మాలలు నీకొసంగి బతిమాలితి రమ్మని ప్రోవుమంచు గీ
మాలితి నింతయేల దయమాలి తలంపవు రావు ప్రోవ నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౪౪

మూలము నీవె ముక్తికని మున్గొని యీభవభూతమోహమే
మూలమునం గలింగినది మోహము నొందఁగఁ జేసె నిప్పు డా
మూలము నీయనుగ్రహముమూలమునన్విడ నిన్నుఁగంటి నం
బాలపురీశ రాఘవనృపాల మహీశనయామనోహరా. ౮౫

ఆలయముల్ జగంబు త్రిగుణాత్మకమైన ప్రధానశక్తి యి
ల్లాలు ప్రజాపతిప్రముఖు లాత్మజులై విలసిల్లుచుండ నే
వేళ గృహస్థుడై వెలుఁగు విష్ణుని నిన్మదిలో భజింతు నం, బాల. ౮౬

నేల పదంబు మిన్ను తల నింగియె గా నినచంద్రులక్షులు౯
ఫాలము నభ్రము న్ముఖము వహ్ని దిశల్ శ్రుతులబ్ధికుక్షియుం
గాలము లంబరంబులుగఁ గల్గు జగన్మయు నిన్భజింతు నం, బాల. ౮౭

నీలవిభాంగ మత్తరజనీచరరాజతమఃపతంగ నీ
లాలకజాలభృంగ సకలాఘపహారభుజంగ నిత్యజా
బాలిమతప్రసంగ నిను భక్తి భజింపుదు నన్నుఁ గావు మం, బాల. ౮౮

బాలముకుంద దీనజనభావసరోజమిళింద సత్కృపా
పాలితదేవబృంద మునిభావితదివ్యపదారవింద ని
త్యాలఘుతత్వకంద నినుఁ దల్చి భజించెద నన్నుఁగావు మం, బాల. ౮౯

బాలిశభావదూర ఘనపాతకసర్పమయూర గుప్తవా
తూలకుమార ఘోరభవతూలనగానలపూర దుష్టభూ
పాలనివార నీ కృపకుఁ బాత్రుని నన్ను ననుగ్రహింపు మం
బాలపురీశ రాఘవనృపాల మహీశనయామనోహరా. ౯౦

కాలఘనాభదేహ పరిఖండితసత్కృతిజన్యమోహ దు
ష్టాలభుజగకల్పవిశిఖప్రహతారిసమూహ నన్ను నా
కాలభటుల్ రచించు భయకర్త్రము లొందక యుండఁ బ్రోవు మం, బాల. ౯౧

శైలసమానధీర వరసాగరతుల్యగభీర దేవతా
జాలమనోవిహార శ్రుతిపారతరార్థవిచార నందగో
పాలకుమార నాహృదయపద్మములో నిను నిల్పికొల్తు నం, బాల. ౯౨

లాలితదివ్యహార యువలాలితదీపకలాప నాహసం
తూలితఘోరపాప రణకంపితరాక్షసతాప హస్తసం
కీలితశస్త్రచాప నినుగేవలభక్తి భజింతుఁ బ్రోవుమం, బాల. ౯౩

కాళియగర్వశోషణ జగత్ప్రియపోషణ సింధుకన్యకా
కేళివిశేషణా కనకకీలితభూషణ మంజుభాషణా
వ్యాళవరేణ్యతల్పశయనాగతశోషణ నన్నుఁగావుమం, బాల. ౫౪
బాల మురారి కృష్ణహరి భక్తజనప్రియవాసుదేవ గో
పాల నృసింహ కేశవ కృపానిధి దీనశరణ్య రామ మాం
పాలయ పాహిపాహి యని ప్రస్తుతిచేసి భజింతునిన్ను నం, బాల. ౫౫
వాలివినాశమూలకరవాల హతాసురజాల భార్గవీ
లోల గుణానుకూల నతలోకవిశాల కృపాలవాల నీ
పాలఁదొలంగఁ జాల ననుఁ బాలనసేయవె తాళఁజాల నం, బాల ౫౬
గాలవనామదేవశుకగౌతమకౌశికశౌనకాత్రిజా
బాలిమరీచిగాధిరుచిపర్వతభార్గవముఖ్యమౌనిచి
త్తాలయవాసమామకహృదంతరభాసుఁడవై వసింపుమం, బాల. ౫౭
నేలవెలంది రావణునినిర్మితబాధలకోర్వలేక శే
షేలను గూడిపోయి విధిపీట మొఱంగిడ నూఱడించి వా
ర్వాలుఁడు పాలవెల్లికడ ప్రార్థనచేసిన నిన్భజింతు నం, బాల. ౫౮
ఓ లలితాత్మ రావణుని యుగ్రకృతంబుల కింద్రభూసురుల్
ప్రేలుచు రామరాత్ముని హరింపుమన న్విధికిన్నరుండనే
నైలయవెట్టు దంచు నభయంబిడు విష్ణుని నిన్భజింతు నం, బాల. ౫౯
హాళి నొకండవయ్యుఁ జతురాత్ముఁడవై శివనాఁగ నీకళల్
నాలుగు రామలక్ష్మణు లనన్ భరతుం డరిహుం డనా నయో
ధ్యాలయమందు దాశరథులైన తదాత్ముని నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౬౦
బాలుఁడవయ్యు లక్ష్మణునిఁ బాయక తమ్ములఁగూడి యాత్మగే
హాళుల మజ్జనాద్యముల నాటలఁ బాటల రాకపోకలన్
హేలలఁ దల్లిదండ్రుల కనేకముదంబిడు నిన్భజింతు నం, బాల. ౬౧
ఓలి ధరిత్రి నీవుదయమొందు టెఱింగియుఁ గాశికుండు నీ
ప్రోలికి వచ్చి నీ జనకు పూజలనొంది మఖావనార్థమై
తోలుమటంచు నిన్నడిగి తోడ్కొనిపోయిన నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా. ౬౨

కేల ధనుశ్శరంబులను గీల్కొని లక్ష్మణుఁగూడి మౌనిశా
ర్దూలుని వెంటఁబోవుచును త్రోవ నరణ్యములోన వాఁడి యా
కోలను ఘోరతాటకను గూల్చిన రాముని నిన్భజింతు నం, బాల. ౭౩
శీలితవృత్తిఁ గౌశికుఁడు చేసెడి యజ్ఞము గాక యుండఁగాఁ
జాలుపుగాను విఘ్నములు సల్పు సుబాహుముఖాసురేంద్రులం
గోలలు వైచి కూల్చిన రఘుప్రభు రాముని నిన్భజింతు నం, బాల. ౭౪
శైలవిరోధి మోహమున స్వప్రభుమూర్తిని వచ్చి కేళులం
జాల వరించి పోవ పతిశాపమున న్వనితో శిలాకృతిం
బోలి వసించు గౌతమునిబోటిని బ్రోచిన నిన్భజింతు నం, బాల. ౭౫
లాలితమూర్తితోడ మిథిలాపురిఁ జేరఁగఁబోయి యందు నా
శూలికరాసనుం దునుమఁ జూచి విదేహుఁ డొసంగఁ ధాత్రిక
న్యాలలనామణిం బరిణయంబయి వెల్గెడి నిన్భజింతు నం, బాల. ౭౬
ఆలఘుభావవర్జితమహావిభవంబులఁ బెండ్లియాడి భూ
పాలుఁడు పెట్టి పంప నిజభామినితోఁ జని మధ్య మ్రోలికిం
త్రేలుచు వచ్చు భార్గవుని బింక మణంచిన నిన్భజింతు నం, బాల. ౭౭
భూలలనాశిరోమణికి భూషణమైన యయోధ్యఁ జేరి యా
త్మాలయవీథులం దివమునందు శచీయుతుఁడైన యింద్రునిం
బోలి ధరాసుతారతులఁ బొందిసుఖించెడి నిన్భజింతు నం, బాల. ౭౮
ప్రోలికి రాఘవాగ్రణిని భూపతిఁ జేయుమటంచు నాగరుల్
చాలఁ బ్రశంస చేతు రని సర్వము యత్నమొనర్పఁ జేసి భూ
పాలుఁడు పంపు నగ్గురుని పల్కుల కుబ్బెడి నిన్భజింతు నం, బాల. ౭౯
ప్రోలి కధీశ్వరుండు తన పుత్రుఁడు నిన్ను నరణ్యభూమికిం
దోలఁగఁ గైక యా దశరథుం గరలించి వరంబులంద నాం
దోళన మంద కందు కతితోషమునొందిన నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౮౦
తాలిమిశస్త్రచాపములు దాల్చి ధరాసుతతోడఁగూడి యా
ప్రోలు త్యజించి మాతృపితృపూర్వవరోక్తులు దీర్ప జాహ్నవీ
కూలమునందుఁ జేరి గుహుగోష్ఠి వసించిన నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౮౧

పాలమృగద్విజాకులవనద్వని కేగుచు మధ్య గుల్మినీ
శాలలయం దగస్త్యముఖ సన్మని గోష్ఠుల నిల్చి యువ్వర్లఁ
సేలుగఁ బోయి పంచవటి చేరి వసించిన నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా. ౨౨
కాలుని బోలి వచ్చు బలగర్వవిరాధు వధించి మోహినిం
బోలి వరించు శూర్పణఖ ముక్కు సెవు ల్దెగఁగోసి మించి యా
భీలఖరాధిరాక్షసుల పించ మణంచిన నిన్భజింతు నం, బాల. ౨౩
మేలని రావణుం డనుప మేటి ఖలుం డొకఁ డామృగాకృతిం
మ్రోలఁ జరింప సీత మృగముం గొని తెమ్మన నేగి యాశరుం
బోలి మృగంబుగా కునికి పోఁడిమడంచిన నిన్భజింతు నం, బాల. ౨౪
నాలవయాశ్రమాశ్రయుఁడనాఁగ దశాస్యుఁడు వచ్చి ముచ్చటల్
చాల వచించి తోడ నిజాకృతి దృష్టముఁజేసి బల్మి సీ
తాలలనం గ్రహించి చన దానికిఁ జింతిలు నిన్భజింతు నం, బాల. ౨౫
ఓ లతలార యో వటముఖోర్విజపుంజములార యో మహా
కోలతరక్షుముఖ్యమృగకూటములార ఖగంబులార సీ
తాలలనన్నెఱుంగరు గదా యని వేఁడెడి నిన్భజింతు నం, బాల. ౨౬
యేల మహీజ నెత్తుకొని యేగెద వంచు జటాయు వడ్డమై
యాలముఁ జేసి రావణహతాంగకుఁడై పడియున్న యమ్మహా
శాలికి నాకబంధునకు సద్గతు లిచ్చిన నిన్భజింతు నం, బాల. ౨౭
మేలయి పక్వమై రుచుల మించు ఫలంబులు దెచ్చి శ్రద్ధతోఁ
జాలిన యట్లు మీ కొసఁగి సత్కృతిఁ జేసిన మెచ్చి ముక్తి నం
శ్రీలలితాత్మ గాను శబరిం గరుణించిన నిన్భజింతు నం, బాల. ౨౮
గాలికి బిడ్డఁడైన ప్లవగప్రభుఁ డర్కసుతుండు పంప మీ
పాలికి వచ్చి మీ మతియు భానుజవృత్తి యెఱింగి యిర్వురం
దాలిమి సేయ మేలనిన దానికి మోదిలు నిన్భజింతు నం, బాల. ౨౯
వాలినిఁ జంపి తత్పురము వైభవమిత్తును నీకు నీవు నా
గోలను గొన్న దుర్మదుని గూల్ప బలంబిడుమంచు సాక్షిగా
గీలిని జేసి భానుజసఖిత్వ మొనర్చిన నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౩౦

వాలిని బిల్చి యర్కజుఁ డవార్యరణం బొనరింప వల్లికా
శాలల నుండి వాలి నొక సాయకమేసి వధించి తత్పురిన్
నేలుఁగ నర్కపుత్త్రు నభిషిక్తునిఁ జేసిన నిన్నుభజింతు నం, బాల. ౮౧

నీలనలాదివానరు లనేకుల రాఁగొని యందుఁ గొందఱి
న్నాలుగుదిక్కులం జనకనందిని జాడ లెఱింగి రా వెసం
దోలిన భానుపుత్త్రునకుఁ దోడ్పడఁ బల్కెడి నిన్నుభజింతు నం, బాల. ౮౨

వాలిజవాయుజప్రముఖవానరవీరుల దక్షిణాశకుం
దోలఁగ నందు మారుతసుతుం గని యుంగరమూనవాలు నా
యాలి కొసంగి తత్కుశల మారసిరమ్మను నిన్నుభజింతు నం, బాల. ౮౩

ఆలఘుమూది యుక్తుఁ డనిలాత్మజుఁ డంబుధి దాఁటి లంకలో
శాలలఁ దోఁపుల న్వెదకి జానకిఁజూచి హతద్రుమాక్షుఁడై
శాలలుగాల్చి రా న్వసతి జాడలెఱింగిన నిన్నుభజింతు నం, బాల. ౮౪

శ్రీలలనావిభుండు రఘుశేఖరుఁ డాతని పత్ని యేటిరా
చూలి ఫణీంద్రుఁ డాఘనుని సోదరుఁ డంచును దస్యుఁడన్న కే
నీలలితాదివృత్తము గణించెను యానినునేభజింతు నం, బాల. ౮౫

కూలిరి నీ సుతుల్ సఖులు కూడదు వైరము మ్రొక్కి యాదయా
శాలికి సీత నిమ్మన దశాననుఁ డంఘ్రులఁ దన్న వచ్చిన
న్నేలుమన న్విభీషణుని నేలినరాముని నిన్నుభజింతు నం, బాల. ౮౬

పాలికి వచ్చెరాముఁడని భావమునం బ్రియమంది పొంగి నీ
పాలికిరామి వింటికొక బాణముఁగూల్చిన భీతి నబ్ధి నీ
పాలికివచ్చి త్రోవ దెలుపం గని ప్రోచిన నిన్నుభజింతు నం, బాల. ౮౭

వాలిసుతాంజనేయ ముఖవానరసంయుతుఁడై నలుండు దా
శైలశిలాద్రుమంబులను నల్పిన సేతువుమీఁద సేనతో
నాలవణాబ్ధిదాఁటి చని యవ్వలఁజేరిన నిన్నుభజింతు నం, బాల. ౮౮

ఈ లవణాబ్ధిదాఁటి ప్లవగేంద్రులు రాముఁడు వచ్చె నిందు నం
దాలముసేయు వారిఁగనెదంచు దశాస్యుఁడు మేడ లెక్క నీ
కోలను వానివేయు గొడుగుల్ దెగవైచిన నిన్నుభజింతు నం, బాల. ౮౯

చేలవ ముందుచోఁ బిదప బీర మొకించుక గల్గి రావణుం
డాలము సేయఁ బంచిన మహాసురకోట్లను లంకచుట్టుఁ గా

సీలసలాదులం బనిచి సీల్గఁగఁ జేసిన నిన్భజింతు నం, బాల. ౯౧

నేలకు నింగికిం జనుచు నిక్కుచు మాయలచేఁ గపీంద్రులం
కూలఁగఁ జేయు రావణునకుం దనయుం డగు నింద్రజిత్తు దు
శ్శీలునిఁ బోర లక్ష్మణునిచేఁ దునిమించిన నిన్భజింతు నం, బాల. ౯౨

ఆలయవేళ సర్వము లయం బొనరించెడి ఫాలనేత్రునిం
బోలి కపీంద్రసైన్యములఁ బోరుచు వచ్చెడి కుంభకర్ణు నీ
కోల ధనుస్సున న్విడిచి కూలఁగ నేసిన నిన్భజింతు నం, బాల. ౯౩

కాలయముండె పోలె బలగర్వమున న్రథమెక్కి వచ్చి యా
భీలరణం బొనర్చు రణభీము దశాస్య శిరంబు లుర్విపై
రాలఁగ బ్రహ్మనామక శరంబునఁ ద్రుంచిన నిన్భజింతు నం, బాల. ౯౪

నీలవితానము ల్మణివినిర్మిత కేతువులు న్సువర్ణర
త్నాలయము ల్వెలుంగఁగ మహావిభవంబుల నొప్పులంకలో
దీలలితు న్విభీషణుఁ బ్రతిష్ఠితుఁ జేసిన నిన్భజింతు నం, బాల. ౯౫

వాలిసుతానిలాత్మజదివాకరపుత్రవిభీషణాది ధీ
శాలుల లక్ష్మణు న్ధరణిజాతను గూడుక పుష్పకంబునం
దోలివసించి వెల్గుచు నయోధ్యను జేరిననిన్భజింతు నం, బాల. ౯౬

తాలిమి మ్రోల వాయుజుఁడు తమ్ముఁడు వెన్క నిజాంకమందు ని
ల్లాలిరుఁ గ్రేవలందు భరతారిహు లొప్ప వసిష్ఠముఖ్య స
చ్ఛీలులచే నయోధ్య నభిషేకము నొందిన నిన్భజింతు నం, బాల. ౯౭

ఆలయవేళఁ గేవలమహాసురశేఖరుఁ డైన సోమకుం
గాలునకిచ్చి వేదములు గైకొని ప్రోచుచు లోకవంక్తికి
న్మేలును గల్గఁజేయు బలుమీనమవైననిన్భజింతు నం, బాలపు. ౯౮

వేలుపు లాసుర ల్సరసవృత్తిని మందర మెత్తి తెచ్చి యా
పాలకడిందిలో నునిచి పట్టి మథింపఁగఁ గూర్మమూర్తివై
శైలము వీఁపునఁ న్నిలుపఁజాలిన నిన్భజియింతు నెప్పుడుం, బాలపు. ౯౯

నేల గ్రహించి చంక నిడి నీటఁ దొలంగక పాఱు నమ్మహా
భీలబలాఢ్యు ఘోరరణ భీషణుఁ గాంచన నేత్రుఁ ద్రుంపఁగాఁ
గోలమవై పురాకృతిని గుంభిని నిల్పిన నిన్భజింతు నం, బాల. ౧౦౦

వేలుపుఁబెద్ద నేకమతిఁ వేఁడి వరంబులఁ జెంది మృత్యువుం
బోలిచరించు హేమకశిపుం బరిమార్పఁగఁ దత్సుతు న్సదా
శీలుని బాలు నేల నరసింహమవైన నిను న్భజింతు నం, బాలపురీ. ౧౦౧

నీలలితైకభక్తి జితనిర్జరనాథబలిప్రదానముల్
కేల వహించి దేవతతికిం గరుణింపఁగ మూఁడులోకముల్
కాలనె కొల్చి పుచ్చుకొనఁగాఁ గనువామను నిన్భజింతు నం, బాల. ౧౦౨
లోలితవృత్తి నెమ్మదిని లోభమదంబులు గల్గుదుష్టభూ
పాలుర మస్తకంబులును బంధురతాళఫలంబు లుర్విపై
రాలినయట్లు రాల్చుభృగురాముఁడ వైన నినున్భజింతు నం, బాల. ౧౦౩
శ్రీలకు నాకవాసులకు శిష్టమునిద్విజకోటి కష్టది
క్పాలురకుం జగంబులకు బాధ లొనర్చెడి రావణాదిదై
త్యాలినడంచ దాశరథివైన మహాత్ముని నిన్భజింతు నం, బాల. ౧౦౪
కాలఫణీంద్రతుల్య లతిగర్వులు ధేనుకముష్టికాదులుం
గాలముసేయ కంసనరకప్రముఖు ల్లయమొంద గోపికా
కేళులఁ దేలఁ బూను బలకృష్ణుఁడయు న్నినునే భజింతు నం, బాల. ౧౦౫
శీలము సాధువృత్తి పతిసేవ శమంబునుగల్గి యాపుర
స్త్రీ లొనరించు సద్వ్రతవిశేషమహత్త్వము భంగపెట్టఁగాఁ
జాలిన బుద్ధరూపుని ప్రసన్నుని విష్ణుని నిన్భజింతు నం, బాల. ౧౦౬
చాలనిబుద్ధి చాలనివిచారము చాలనివర్తనంబులుం
జాలఁగఁ గల్గి పాపములు సల్పెడి తత్కలిదోషయుక్తులం
గూలఁగఁ గల్కిమూర్తివయి కీర్తివహించిన నిన్భజింతు నం, బాల. ౧౦౭
మేలులు గల్గుఁ గీడులు శమించును దుష్కృతకర్మరాసులుం
దూలును బెక్కుసంపదలు దోఁచును ముక్తి గలుంగు భక్తినే
కాలము నీదుపద్యశతకంబు లిఖించి పఠించువారి కం, బాల. ౧౦౮
నాలుకచేత నామనమునందు వసించి వచింపఁజేయు నీ
కాలమునందుఁ బద్యశతకంబు రచించితి దీనిఁ దత్కళా
శాలితదంతమాలి గలకాల మిల న్వెలయంగఁ జేయు మం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౧౦౯
నిపుణత గల్గి యాసగుణనిర్గుణతత్త్వవివేకకల్పుఁడ
య్యు కరికుమారమంతుల కులోదధిసోముఁడ రామమూర్తి ప్రా
జ్ఞ్యుకకృతిగా వహించి యొక యుత్పలపద్యశతంబుఁ జేసె నీ
విపుల వెలుంగఁ జేయు రఘువీర మహీతనయామనోహరా. ౧౧౦

శ్రీ

౯. మనశ్శతకము.

పరశురామపంతుల లింగమూర్తికవి ?

—। కందములు ।—

శ్రీనారాయణగురు సీ,తానాయకుఁగాఁ దలంచి తత్పాదాబ్జ
ధ్యానానందముచే ని,త్యానందముఁ బొందు మెపుడుఁ దలఁగక మనసా. ౧
అఱగడియలోన రాముని, సిరిఁబొందఁగ నొక్కయుక్తిచేఁ దెలిపిన శ్రీ
గురునారాయణయోగుల, మఱవకు నీ రాముఁ డతఁడు మహిలో మనసా.
సకలము దృశ్యము నాత్మని, యకలంకంబైన దృష్టి యాత్మని తగ నీ
కొకయుక్తిముక్తిఁ జేసిన, సుకరు న్నారాయణేంద్రుఁ జూడుము మనసా. 3
తనుకరణంబులు తాఁ గాని, తనుకరణవిలక్షణంబు తానై భువినే
ననుజీవభావ ముడిపిన, ఘనునారాయణుని రాముఁగాఁ గనుమనసా. ౪
మాఱుకగనిభోజన మిది,గోరా యిది తినకతిని యగోచరతృప్తిఁ
శ్రీరామునిఁ గనుమనుగురు, నారాయణుచరణయుగము నమ్మవె మనసా.
ఎఱిఁగిన తెలుకలు మఱపుము, మఱవని తెలు కెఱిఁగి తెలుకమఱపుల నన్నం
దెఱుఁగని నెలవున నిలుమని, గుఱిదెలిపినగురుని గుఱిని గూడుము మనసా.
యోగంబు లన్ని యిహపర, భోగోద్యోగములు లోకపూజ్యములగు న
య్యాగమములఁ జెడిపోవక, వేగము రాగనిధిఁ జంపు వెలయఁగ మనసా.
మతములు నిర్వాణపద, ప్రతిబంధకములు ప్రపంచ పదములు మాయా
కృతములు గావున వాని, స్మతిఁ దలఁపక రాముఁ బొందు మఱవక మనసా.
మంత్రంబులన్నియును నకు,మంత్రంబులు లేనిపోనిమాటలు సుమి యీ
తంత్రములఁ జెడక యాపర,తంత్రుని రాముని దలంపు తలఁపున మనసా.
జపములు తపములు వ్రతములు, విపరీతపుడాంబికములు వేషము లగుటం
జపలత నొందక సద్గురు, కృపరాముని శరణుఁబొంది కేరుము మనసా. ౧౦
గారడపుయోగములచే, నాఱడిఁబొందక ప్రపంచమంతయు మాయా
కారం బని చూచుచు సీ,తారాముని సాక్షిగాఁగఁ దలఁపుము మనసా. ౧౧
అంబరగమనాదులు గడు, డంబమ్ములు మానవులనొడంబఱిచెడి యో
గంబు లవిగోరక నిరా,లంబుని భద్రాద్రివిభుఁ దలంపుము మనసా. ౧౨

చదువు లిలఁ బలుతెఱఁగుల, నదరగ దత్తురపువాని వగిది నవిమెఱగ
దుదముట్టనియవి గావునఁ, జదువులలోఁ జదువు రాముఁ జదువుము మనసా.
వేదంబు లగాధంబులు, వాదంబులు బహువిధావవాద విరచితో
న్మాదంబులు గావునఁ ద, ద్భేదంబులఁ బడక రాము ధృతిఁ గనుమనసా. ౧౮
స్నానజపహోమమంత్ర, ధ్యానాదికకర్మములు మహాడంబకముల్
గానఁ దలపోయ కవి సీ, తానాథుని సర్వసాక్షిఁ దలఁపుము మనసా. ౧౯
భువి దూరదృష్టి దూర, శ్రవణాదులు మాయ లని విచారింపుము స
ద్భవిజనవినుతుని సీతా, ధవుని యథార్థముగ నరసి తలఁపుము మనసా.
వాయువిరోధనముల నిజ, కాయంబులు సిద్ధి సేయఁ గడఁగినవారల్
మాయాకాయికు లని లోఁ, బాయని రాముని దలంపు వస్తుగ మనసా.
మాయలిల లక్షలక్షలు, కాయికములు కోటికోట్లు గాన సకలముల్
మాయాకార్యము లని సీ, తాయుతు భద్రాద్రివాసుఁ దలఁపుము మనసా.
తమతమయుక్తులచే నను, త్తమయుక్తులు గడచి యోగధారణలకు వి
భ్రమఁ జెందుజనులఁ బురుషా, ధములని భద్రాచలేశుఁ దలఁపుము మనసా.
నిత్యానిత్యవివేక మ, సత్యం బని కాయికంబె సత్యం బని యా
చిత్యోక్తు లాడు జనుల న, నిత్యులఁ గాఁ జూచి రామునిం గనుమనసా. ౨౦
దేహం బెల్లాత్మని నం, దేహంపక దృఢము సేయు ధీరులు ప్రకృతి
గ్రాహగ్రస్తులనుచు నై, దేహిప్రభు నాత్మగాఁగఁ దెలియుము మనసా.
మును ప్రాణ మాత్మగాఁ గను, జను లవివేకు లని తెలిసి సంతతము ధరా
తనయాధిపునిఁ దలంపుము, గనుఁగొని ప్రాణాతిరిక్తుఁ గా నొగి మనసా. ౨౧
నిను నాత్మగాఁ దలంచుచు, ననిశము వాదించువారి నతిమూర్ఖులఁ గాఁ
గని సర్వనియామకు రా, ముని నంతటఁ జూడు భక్తి మును కొన మనసా.
అలబుద్ధి యాత్మయనుచుం, బలుమఱు వాదించువారు పామరులు సుధీ
తలఁపఁగఁ బ్రజ్ఞాతీతుం, డల భద్రాచలనివాసుఁ డమలుఁడు మనసా. ౨౮
అజ్ఞానమాత్మ యని రొడి, ప్రజ్ఞాహీనులకు యుక్తి పాటింపరయా
విజ్ఞానపూర్ణు రాము, సుజ్ఞానముతో ముదమునఁ జూడుము మనసా. ౨౯
అంతయు మాయామయ మని, చింతించుచు నిత్యసుఖముఁ జెందుము సుఖివై
యంతయు సచ్చిన్మయ మని, చింతించుచు రామచంద్రుఁ జేరుము మనసా.

ద్విదళకమలమునఁ జూపులు, వదలముగా నిలిపి కోటిభానునిభుం డో
యదదేహుఁ బీతచేలు, న్నదమలభక్తిని భజింపు సతతము మనసా. ౪౧
చంద్రార్కకోటితేజు, న్సాంద్రామలమందహాసు సర్వేశ్వరు దే
హేంద్రియములకు విలక్షణు, నింద్రాదినుతు న్భజింపు మింపుగ మనసా. ౪౨
కలితాక్షరశబ్దస్వర, ముల నంటక వ్యంజనములఁ బొరయక బిందూ
జ్జ్వలనాదకళల మీఱిన, యంభద్రాచలనివాసు నరయుము మనసా. ౪౩
అక్షయమైన యకారా, ద్యక్షరముల మీఱి యక్షరాక్షరములతో
నక్షరమై లక్షణమై, సాక్షియగు రాముఁ దలఁపు సతతము మనసా. ౪౪
హృదయగుహాకాశాంతా, స్సదబిందూకర్ణమునఁ బ్రబలెడు కళలోఁ
బొదలెడి శ్రీభద్రాచల, సదనుని రాఘవునిఁ జూడు సతతము మనసా. ౪౫
హృదయకమలకర్ణికలోఁ, జదురని యోంకారనాదసంగతసీతా
హృదయారవిందభానుని, సదమలమతిఁ బొందు తుర్యసంగతి మనసా. ౪౬
జాగ్రత్స్వప్నసుషుప్తుల, విగ్రహములఁ బొంది యొకఁడు వెలిఁగించు మహా
దిగ్రహుఁడెవఁడా సత్ప్రణ, వాగ్రుని రాముని దలంపు మనిశము మనసా.
నాశనముఁగనరహితా, కాశపరాకాశములు తగం గని తత్త్వా
కాశమహాకాశార్ధా, కాశంబులలోన రాముఁ గనవే మనసా. ౪౮
మండితచంద్రార్కానల, మండలములలో నఖండమండలమై పిం
డాండాజాండంబులలో, నిండిన రాముని భజింపు నెరయఁగ మనసా. ౪౯
ఘోరాంజనకూటములో, శ్రీరామునిఁ జూచి యతని జెందుము విమలోం
కారస్వరూపుఁ డని యా, త్మారామస్వామి యని ముదంబున మనసా. ౫౦
అక్షరము లన్నియును రెం, డక్షరములు గాఁగఁ జూచి యవి మీఁదటి యే
కాక్షరమునఁ గూరిచి త, త్సాక్షిగ రాముని భజింపు సతతము మనసా. ౫౧
రూపములు మాయగాఁ గని, చూపుల లోఁ జూపుఁజూచు చూపులు మఱియా
రూపులలో రూపుడ సీ, తాపతి నిజరూపుఁజూడఁ దలఁచవె మనసా. ౫౨
తలఁపులు తలఁచెడివానిం, దలఁపులలో నుండువానిఁ దలఁపుఁ దగులకం
దలఁగినవానిని నీలోఁ, దలపోయుము రాముఁ డని ముదంబున మనసా.
శబ్దోత్పత్తిస్థానము, శబ్దలయస్థలము వెదకి సమరసముగ నా
శబ్దములో శబ్దము ని, శ్శబ్దమదుచుఁ దలఁపు రామచంద్రుని మనసా. ౫౪

శబ్దము నంటక తగు ని,శ్శబ్దంబును గాక వానిసరస మరయుచు౯
శబ్దాతీతుం డై ని,శ్శబ్దుండగు రాముఁ దలఁపు సతతము మనసా. ౫౫
బ్రహ్మాండములు మహేశ, బ్రహ్మాదులుఁ జనిన వెనుకఁ బరఁగెడు శబల
బ్రహ్మము నంటని రామ,బ్రహ్మము నెల్లపుడుఁ దలఁపు భక్తి న్మనసా. ౫౬
పిండాండ బ్రహ్మాండము, లుండినఁ బోయిన జనించుచున్నఁ జెడక తా
నిండారి సకలమునకు న,ఖండుం డగురామభద్రుఁ గనవే మనసా. ౫౭
కలచంద్రసూర్య తారా,నల విద్యుల్లోచనాది నవ తేజముల
న్వెలిఁగించుచు వెలుఁగుచులో, వెలిలోఁగలరాముఁ బొంది వెలయుము మనసా.
ఆనంద మొందినపు డా, యానందముఁ బొందువాని నానందములో
నానందమైనవానిం, బూనిక రాముఁ డని యతనిఁ బొందుము మనసా.
ఏకఘటాకాశమును మ,హాకాశముఁ జేర్చి యది మహాకాశములో
లేకుండఁ జేసి యదియె చి,దాకాశముగాఁగ రాము నరయుము మనసా.
పూనిక విషయానందం, బానందము గాదు సుషుప్తి యానందం బ
ట్లానందముగా దరసి త,దానందానందు రాము నరయుము మనసా. ౬౧
అరయంగాఁ దనువులకును, గరణములకు నీవు మిగులఁ గారణమగుట౯
మఱి నీవ కారణంబే, దొర తెలియవు రాముఁగాఁగ దొరకొని మనసా. ౬౨
తొల్లిటి తనువులు విడిచియు, నల్లన నీతనువునంటె యుంటక మీఁదం
జెల్లంగలపురుషుని ని, య్యుల్లములో రామునిఁగాఁగ నొగిఁగను మనసా. ౬౩
నిర్మలవృత్తిని సంచిత,కర్మము లటు ద్రోసి సమతకలిమి భవిష్య
త్కర్మముసేయక యిప్పటి, కర్మముఁ బెడఁబాసి రాముఁ గనవే మనసా.
జ్ఞానజ్ఞేయవిలక్షణు, నానావిధరూపకల్పనాతీతుం బ్ర
జ్ఞానస్వరూపు ఘను సి,తానాయకుఁ బాయకెపుడుఁ దలఁపవె మనసా.
పలుకుల నంటక చూపులఁ, దలఁపుల నెడఁబాసి ప్రకృతి దాఁటి మనోబు
ద్ధులఁగడచి యంతయును దా, వెలిఁగించెడిరాముఁ బొంది వెలయుము మనసా.
మఱపు లెఱుక చేయుచుఁ దా, నెఱిఁగిన వెఱుఁగంగఁ గొనుచు నెఱుకమఱపుల౯
గఱుతెఱుఁగుచు నెమిటఁ దాఁ, బొరయని శ్రీరామచంద్రుఁ బొందుము మనసా.
తెలివికి వెత్తె సకలముఁ, దెలియుచుఁ దనుఁ దెలిసినట్టిధీరులఁ దనలోఁ
గలుపుకొనుచు నేమిటఁ దాఁ, గలియని భద్రాద్రి వాసుఁ గనవే మనసా.

పొగడిన మఱియొక తిట్టిన, వగఁజెందక పాపపుణ్యవర్తనలను దాఁ
దగులక యేమియు నంటక, నెగడెడు శ్రీరామచంద్రునిం గనుమనసా.
సాకారనిరాకారము, లేకాకారముగఁ జేసి యేకాలంబుల్
సాకారుండై తనర ని,రాకారుం డైనరాము నరయుము మనసా. ౭౦
చనరానిచోటునకుఁ జని, కనరానిపదార్థములను గనుఁగొని మైనం
గొనరానిసుఖముఁ గైకొని, మనరాదా రామచంద్రు మఱవక మనసా.
అఱుఁగనియన్నముఁ జవిగొని, యఱుకంటను గన్నుమూసి యానందముతోఁ
దఱుఁగనిసుఖమున నెన్నం, డెఱుఁగని భద్రాద్రివాసు నెఱుఁగుముమనసా.
నెట్టన నెక్కడ వెదకినఁ, బుట్టని వస్తువును జూచి భోగింపు మిఁకం
బుట్టని చావని గతి యీ,పట్టున రాఘవుఁ డొసంగు బళి యని మనసా.
లేనిది లేనే లే దని, లేనిది యుండఁ గని కలది లే దని యేమిం
గానిది సర్వం బౌనని, యానని భద్రాద్రి రాము నరయుము మనసా. ౭౪
కలిమియు లేమియు లేకం, గలకాలము లేక కలిగి కలిగియు లేకం
గలకలిమి లేమిగాఁ గని, కలియుము శ్రీరామభద్రుఁ గనుఁగొని మనసా.
ఆఁకలిదప్పులఁ బొరయక, శోకము మోహంబులేక సూడిద మై యే
లోకమున లేక వెలిఁగెడి, యాకాశాతీతు రాము నరయుము మనసా.
స్త్రీపురుషనపుంసకఘన, రూపంబులు గాక విశ్వరూపము తానై
లోపల వెలుపలఁ గలచి,ద్రూపుని రాఘవునిఁ గనుము రూఢిగ మనసా.
పల్లెలఁ బట్టణముల రం, జిల్లెడి కాఱడవులను విశేషగృహములం
దెల్లమిగ నొక్కగతి నిల,సిల్లెడి రాఘవునిఁ గనుము చెలువుగ మనసా. ౭౮
అలరు మనోవాక్కాయం,బుల నంటక జడములైన భూతేంద్రియముల్
వెలిఁగించుచు వానం దా, వెలుఁగని రాఘవునిఁగలసి వెలయుముమనసా.
సకలంబు జడముగాఁ గని, సకలేంద్రియసాక్షి యై ప్రసన్నుం డై నా
యకుఁడైన భద్రగిరినా,యకు నెఱిఁగి భజింపు మఱవ కనిశముమనసా.
వటపిప్పలబీజంబుల, కుటజములుం.........
పుటములుగాను భద్రాచల,తటమందిరుఁ డైనపరమధన్యుఁడు మనసా. ౮౧

ఆంధ్రసాహిత్యపరిషత్తు—ప్రతిష్ఠాపకులు.

శ్రీరాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు, పిఠాపురము మహారాజా వారు. పరిషద్వ్యవస్థాపాధ్యక్షులు.

కీ. శే. శ్రీ వేంకటగిరి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీరాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు- ఉయ్యూరు జమీందారువారు.

కీ॥ శే॥ రాణీ వత్సవాయ వేంకట సుభద్రయ్యమ్మ జగపతిబహద్దరుగారు.

కీ. శే. శ్రీబొబ్బిలి మహారాజావారు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకవర్గము.

అధ్యక్షులు.

జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ., బి. ఎల్.

కార్యదర్శులు.

కిళాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకన్నపంతులుగారు ఎం. ఏ.

కార్యనిర్వాహకసభాసభ్యులు.

దివాన్ బహదర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారు.

పెద్దాడ రామస్వామిగారు, ఎం ఏ. (కోశాధ్యక్షులు.)

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.

శ్రీమాన్ గొడవర్తి జగన్నాథస్వామిగారు, ఎం. ఏ., యల్. టి.

దర్భా వేంకటశివరామరాజుగారు, బి. ఏ., బి. ఎల్.

అక్కి వేంకటాద్రియయ్యగారు.

కేశవరపు రామరాజుగారు.

కోటా వేంకటసుబ్బారావు నాయుడుగారు.

ఓలేటి వేంకటరామశాస్త్రిగారు, శతావధాని.

పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు.

పిళ్లారిసెట్టి రంగబ్రహ్మారావునాయుడుగారు.

PYDA VENKATACHELAPATI TELUGU MANUSCRIPT

PRINT FUND SERIES No. 1

సాంబోపాఖ్యానము.

శ్రీకృష్ణదేవరాయల యల్లుఁడగు

అళియరామరాజునకుఁ బెద్దతండ్రి మనుమఁడగు

రంగప్పరాజకవి రచించినది

వసుచరిత్ర కళాపూర్ణోదయములకంటెఁ బూర్వప్రబంధము.

చిత్రశ్లేషలకు నిలయము. అత్యద్భుతవర్ణనలగని. స్వభావోక్తులకు నిధి.

నిర్దుష్టమైనది.

కథ- శ్రీకృష్ణజాంబవతుల తనయుఁడగు సాంబునకును

దుర్యోధనునిపుత్త్రియగు లక్షణకును వివాహము.

రాజకవిత్వము, ప్రబంధరాజము.

భాషాభిమానులెల్లరుఁ జదువఁదగినది.

రాయల్ 186 పుటలు- అయిదాశ్వాసములు.

పోస్టువ్యయము గాక- వెల రు 1—0—0 మాత్రమే.

దొరకుచోటు

ఆంధ్రసాహిత్యపరిషత్తు- కాకినాడ.

Printed by N. Achutaramiah at the Cocanada Printing works, Cocanada

ఆంధ్రసాహిత్యపరిషత్తు—ప్రతిష్ఠాపకులు.

శ్రీరాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు, పిఠాపురము మహారాజా
వారు. పరిషద్వ్యవస్థాపాధ్యక్షులు.
కీ. శే. శ్రీ వేంకటగిరి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీరాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు– ఉయ్యూరు జమీందారువారు.
కీ॥ శే॥ రాణీ వత్సవాయ వేంకట సుభద్రయ్యమ్మజగపతిబహద్దరుగారు.
కీ. శే. శ్రీబొబ్బిలి మహారాజావారు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకవర్గము.

అధ్యక్షులు.

జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ., బి. ఎల్.

కార్యదర్శులు.

కిడాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఏ., బి. ఎల్.
వింజమూరి వెంకన్న పంతులుగారు ఎం. ఏ.

కార్యనిర్వాహకసభాసభ్యులు.

దివాన్ బహదర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారు.
పెద్దాడ రామస్వామిగారు, ఎం ఏ. (కోశాధ్యక్షులు.)
చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.
కాశీభట్ల సుబ్బయ్యశాస్త్రిగారు.
శ్రీమాన్ గొడవర్తి జగన్నాథస్వామిగారు, ఎం. ఏ., యల్. టి.
దర్భా వేంకటశివరామరాజుగారు, బి. ఏ., బి. ఎల్.
అళక్కి వేంకటార్యమయ్యగారు.
కేశవరపు రామరాజుగారు.
కోకా వేంకటసుబ్బారావు నాయుడుగారు.
ఓలేటి వేంకటరామశాస్త్రిగారు, శతావధాని.
పామగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు.
పిళ్ళారిశెట్టి రంగబ్రహ్మరావు నాయుడుగారు.

PYDA VENKATACHELAPATI TELUGU MANUSCRIPT
PRINT FUND SERIES No. 1.

సాంబోపాఖ్యానము.

శ్రీకృష్ణదేవరాయల యల్లుఁడగు
అళియరామరాజునకుఁ బెద్దతండ్రి మనుమఁడగు

రంగప్పరాజకవి రచించినది.

వసుచరిత్ర కళాపూర్ణోదయములకంటెఁ బూర్వప్రబంధము.
చిత్రశ్లేషలకు నిలయము. అత్యద్భుతవర్ణనలగని. స్వభావోక్తులకు నిధి.
నిర్దుష్టమైనది.
కథ- శ్రీకృష్ణజాంబవతుల తనయుఁడగు సాంబునకును
దుర్యోధనునిపుత్రియగు లక్షణకును వివాహము.

రాజకవిత్వము, ప్రబంధరాజము.

భాషాభిమానులెల్లరుఁ జదువఁదగినది.
రాయల్ 186 పుటలు- అయిదాశ్వాసములు.
పోస్టువ్యయము గాక- వెల రు 1—0—0 మాత్రమే.

దొరకుచోటు
ఆంధ్రసాహిత్యపరిషత్తు- కాకినాడ.

Printed by N. Achutaramiah at the Cocanada Printing works, Cocanade